VOICE OF TELUGU PEOPLE

FOR THE STATE # OF THE STATE # BY THE STATE

# నమస్తే ఆంధ్ర.కామ్

NAMASTEANDHRA.COM

VOL 18 ✯ ISSUE 6 ✯ JAN 2025





WORLD ECONOMIC FORUM

16 & 17



# నవ్యాంధ్రకు రారండి

రాష్ట్రానికి భారీగా పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా

దావోస్‌లో చంద్రబాబు, లోకేశ్ బృందం పర్యటన

ప్రముఖ సంస్థల సీఈవోలు, అధిపతులతో భేటీలు

ఏపీలో పెట్టుబడులకుగల అవకాశాలపై వివరణ

సానుకూలంగా స్పందించిన పలు కంపెనీలు

## అమరావతి రయ్ రయ్!

6

## బ్రాండ్ ఏపీ!

ఇన్వెస్టర్లలో పెరుగుతున్న విశ్వాసం

తరలివస్తున్న పెట్టుబడులు, కంపెనీలు



10



3

## కొత్త సీఎస్.. విజయానంద్



3

## కొత్త పోలీస్ బాస్.. హరీశ్ గుప్తా



20

## తుఫానులో చిక్కిన 'తానా'

సురక్షితంగా తీరానికి చేరేనా?




ASBL
LANDMARK
THE GREAT
UPGRADE
6.6 Sprawling Acres
G+19 & 20 Floors
3, 3.5, 4 BHKs
CLUBHOUSE
to House is your NEW and improved LIFESTYLE
Designed to give you more amenities per flat, with 35+ Amenities to cater to your every want. Including - Temple and Cultural Workshop, Party Halls and a Panchatantra Kids play area and many more...
0 ZERO BURDEN OFFER!
Where we reimburse your monthly Home Loan interest!
Scan this QR to enjoy the great upgrade!
asbl.in/landmark
080 452 48944

# కొత్త సీఎస్.. విజయానంద్

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) నీరబ్‌కుమార్ ప్రసాద్ పదవీకాలం డిసెంబరు 31తో ముగిసిన నేపథ్యంలో.. కొత్త సీఎస్‌గా కె.విజయానంద్‌ను నియమిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ (పొలిటికల్) ఉత్తర్వులు జారీ చేసింది. తనకు ఈ అవకాశాన్ని కల్పించిన సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు విజయానంద్ ధన్యవాదాలు తెలిపారు. నిజానికి ఈ పోస్టుకు సీనియర్ ఐఏఎస్ జి.సాయిప్రసాద్ పేరు ప్రముఖంగా వినిపించింది. ఈ నేపథ్యంలో.. సీఎం చంద్రబాబు సాయిప్రసాద్, విజయానంద్‌తో ఉండవల్లిలోని తన నివాసంలో ప్రత్యేకంగా భేటీ అయి తాను తీసుకున్న నిర్ణయం గురించి వివరించారు. ఇద్దరూ సీనియర్లే అయినప్పటికీ ప్రత్యేక పరిస్థితుల్లో విజయానంద్‌కు సీఎస్‌గా అవకాశం కల్పిస్తున్నామని.. ఇద్దరూ కలిసి రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఉమ్మడి కడప జిల్లాకు చెందిన విజయానంద్.. 1992 ఐఏఎస్ బ్యాచ్ అధికారి. ఉమ్మడి రాష్ట్రంలో, విభజిత ఏపీలో ఆయన పలు కీలక శాఖల్లో, కీలక పదవుల్లో పనిచేశారు. విద్యుత సహా పలు రంగాలపై ఆయనకు అపారమైన పరిజ్ఞానం ఉంది. దక్షిణభారతదేశ రాష్ట్రాల్లో విద్యుత్తు రంగానికి సంబంధించి ఏ సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించడానికి సలహాలు సూచనలు ఇచ్చేవారు.




**విజయానంద్ కెరీర్ సాగిందిలా..**

- ఆదిలాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా 1993లో తొలి నియామకం.
- 1996: రంపచోడవరం సబ్ కలెక్టర్, గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టు డైరెక్టర్‌గా విధులు
- 1997–2007 నడుమ రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా వ్యవహరించారు. ఆ తర్వాత.. శ్రీకాకుళం, నల్గొండ జిల్లాల కలెక్టర్‌గా సేవలందించారు.
- 2016–2019 మధ్య.. నవ్యాంధ్రలో ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు.
- 2019–2021 మధ్య రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో)గా విధులు నిర్వహించారు.
- 2022లో ఏపీ జెనకో చైర్మన్‌గా, 2023లో ఏపీ ట్రాన్స్‌కో సీఎండీగా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్న ఆయనను సీఎం చంద్రబాబు.. సీఎస్‌గా ఎంపిక చేశారు. 2025 నవంబరులో ఆయన పదవీ విరమణ చేయనున్నారు.

---

# కొత్త పోలీస్ బాస్.. హరీశ్ గుప్తా

**రెండోసారి వరించిన డీజీపీ పదవి**

**గత ఎన్నికల సమయంలో ఆయన్ను డీజీగా నియమించిన ఎన్నికల కమిషన్**

**ఇప్పుడు డీజీపీగా పూర్తి అదనపు బాధ్యతలు**

నవ్యాంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా.. హరీశ్ కుమార్ గుప్తా నియమితులయ్యారు. ప్రస్తుత డీజీపీ సిహెచ్ ద్వారకా తిరుమల రావు జనవరి 31న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త డీజీపీగా హరీశ్ గుప్తాను నియమిస్తూ జనవరి 29న ఉత్తర్వు జారీ చేసింది. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా ఉన్న ఆయనకు ప్రభుత్వం డీజీపీగా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. నిజానికి ద్వారకా తిరుమలరావు కూడా ఒకవైపు ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు నిర్వర్తిస్తూ.. మరోవైపు డీజీపీగా పూర్తిస్థాయిలో అదనపు బాధ్యతలే చేపట్టారు. హరీశ్ గుప్తా కూడా ఇప్పుడు అలాగే చేయనున్నారు. ఆయన 1992 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. జమ్మూకశ్మీరుకు చెందిన హరీశ్.. న్యాయ శాస్త్రంలో డిగ్రీ పూర్తిచేశారు. 1993 డిసెంబరులో ఖమ్మం ఏఎస్పీగా కెరీర్‌ను ప్రారంభించి.. తర్వాత మెదక్, పెద్దపల్లి ఏఎస్పీగా పనిచేశారు. కరీంనగర్, నల్లగొండ జిల్లాల అదపు ఎస్పీగా.. ఆ తర్వాత కృష్ణా, నల్లగొండ జిల్లాల ఎస్పీగా విధులు నిర్వహించారు. సమర్థ అధికారిగా పేరుతెచ్చుకున్న ఆయన.. గుంటూరు రేంజ్ ఐజీ, శాంతిభద్రతల ఐజీగానూ బాధ్యతలు నిర్వర్తించారు. అయితే గత ప్రభుత్వం ఆయన్ను అప్రధాన పోస్టులకు పరిమితం చేసింది. అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పదోన్నతి అందుకొని 2017 నుండి 2022 వరకు లా అండ్ ఆర్డర్, ప్రొవిజనింగ్ & లాజిస్టిక్స్, హోమ్ గార్డ్స్ హెడ్‌గా విధులు నిర్వర్తించారు. 2020 రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు






ఛైర్‌పర్సన్‌గా.. 19 మే 2022 నుండి జైళ్లు & కరెక్షనల్ సర్వీసెస్ పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించారు. అయితే.. నిరుడు సార్వత్రిక ఎన్నికల సమయంలో నాటి డీజీపీ కేవీ రాజేంద్రనాథరెడ్డిపై ఫిర్యాదులు వెల్లువెత్తిన నేపథ్యంలో.. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆయన్ను ఆ పదవి నుంచి తొలగించి.. ఆయన స్థానంలో హరీశ్ గుప్తాను డీజీపీగా నియమించింది. ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్ పర్యవేక్షణ అంతా ఈయన నేతృత్వంలోనే జరిగింది. 2024 మే 6 నుంచి 2024 జూన్ 19 వరకు ఆయన డీజీపీగా ఉన్నారు. ఎన్నికల్లో టీడీపీ నేతృత్వంలోని కూటమి గెలిచి అధికారంలోకి వచ్చాక.. ఆయన్నే డీజీపీగా కొనసాగిస్తుందని కొంతమంది భావించారు. కానీ, సర్కారు ఆయన్ను విజిలెన్స్ డీజీగా బదిలీచేసింది. ఇప్పుడు మళ్లీ రాష్ట్ర పోలీసు బాసుగా నియమించింది. గుప్తా ఆగస్టు 31న పదవీ విరమణ చేయనున్నారు. నిజానికి రాష్ట్రానికి కొత్త డీజీపీగా మాదిరెడ్డి ప్రతాప్ పేరును కూడా కూటమి సర్కారు పరిశీలించినట్లు సమాచారం. ఎట్టకేలకు ఇద్దరిలో హరీష్ కుమార్ గుప్తాను డీజీపీ పదవి.. అదీ రెండోసారి వరించడం విశేషం.

# ప్రాథమిక విద్య సమూల ప్రక్షాళన





**జగన్ నిర్వాకంతో విద్యార్థులు లేక స్కూళ్లు మూతపడే దుస్థితి**

**సింగిల్ టీచర్ బడులు 12వేలకు పైనే**

**తాజాగా 'మోడల్ ప్రైమరీ స్కూల్' విధానానికి చంద్రబాబు శ్రీకారం**

**ఇంటర్ విద్యలోనూ సంస్కరణలు**

**ఇక ఫస్టియర్ పరీక్షలు బోర్డు పెట్టదు**

**కాలేజీలే నిర్వహిస్తాయి**

**వాటిలో ఉత్తీర్ణత సాధిస్తేనే సెకండియర్‌కు ప్రమోషన్**

నవ్యాంధ్రలో రెండు దశాబ్దాలకు ముందు గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలు కళకళలాడుతూ ఉండేవి. బడి గంట మోగితే పరుగెత్తుకుని వెళ్లే పిల్లలు వీధుల్లో కనిపిస్తుండేవారు. జగన్ ఏ ముహూర్తంలో గద్దెనెక్కారో.. ఊరుబడి కళ కోల్పోయింది. ప్రజల్లో ప్రైవేటు విద్యపై మోజు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను తీవ్రంగా దెబ్బతీశాయి. ఊర్లో ప్రభుత్వ బడి ఉందా అని అనుమానం కలిగే స్థాయిలో కునారిల్లుతున్నాయి. మండలానికి ఒకట్రెండు పాఠశాలలు, పట్టణాల్లో ప్రాథమిక బడులను మినహాయిస్తే మిగిలిన బడులు ఉనికిని కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. రాష్ట్రంలో 5వేలకు పైగా బడుల్లో 10 మంది విద్యార్థులు కూడా లేరు. సుమారు 12,500 పాఠశాలల్లో 20 మంది లోపే విద్యార్థులున్నారు. దీంతో అవన్నీ ఏకోపాధ్యాయ పాఠశాలలుగా నడుస్తున్నాయి. అంటే ఆ బడిలో తాళాలు వేయడం, గంట కొట్టడం, చదువు చెప్పడం, పరీక్షలు పెట్టడం వరకు అన్నిటికీ ఒక్క టీచరే ఉంటారు. ఒకవేళ ఏదైనా కారణంతో ఆ టీచర్ సెలవు పెడితే ఆ రోజుకు బడికి సెలవే. దీంతో అలాంటి బడుల్లో పిల్లలను చేర్పించడానికి తల్లిదండ్రులు భయపడుతున్నారు. ఉన్న ఒక్క టీచర్ పాఠాలేం చెబుతారులే అనే సందేహంతో కష్టమైనా పిల్లలను ప్రైవేటు బడుల్లో చేర్పిస్తున్నారు. జగన్ తరగతుల విలీనం పేరుతో ప్రాథమిక విద్యను మరింత దెబ్బతీశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో 32,596 ప్రాథమిక పాఠశాలలున్నాయి. వాటిలో 60 మంది కంటే ఎక్కువ విద్యార్థులున్న పాఠశాలలు కేవలం 17 శాతమే. అవి కూడా ఎక్కువగా పట్టణాల్లోనే ఉన్నాయి. మిగిలిన 83 శాతం బడులు ఉన్నాయంటే ఉన్నాయి. దీంతో ప్రాథమిక విద్య సమూల ప్రక్షాళనకు సీఎం చంద్రబాబు సంకల్పించారు. ఊరి బడికి మళ్లీ కళ తేవాలని నిర్ణయించారు. ప్రతి గ్రామ పంచాయతీలో మోడల్ ప్రైమరీ స్కూల్ పెట్టాలని నిశ్చయించారు. దీనిప్రకారం ఈ బడిలో ప్రీప్రైమరీ 1, 2 నుంచి 1-5 తరగతులు ఉంటాయి. ఆ బడుల్లో 1-5 తరగతులకు ప్రతి తరగతికి ఒక టీచర్ ఉంటారు. తరగతిలో ప్రతి విద్యార్థి ఎలా చదువుతున్నాడో వారు దృష్టి పెడతారు. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలల్లో చాలావరకు 1-5 తరగతులకు ఒకరు లేదా ఇద్దరు మాత్రమే టీచర్లు ఉన్నారు. మోడల్ ప్రైమరీ స్కూల్‌లో తరగతికి ఒక టీచర్‌ను ఇవ్వడం వల్ల బోధన మెరుగుపడుతుంది. టీచర్ల సంఖ్య పెరిగితే విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఈ పాఠశాలలు ప్రారంభం కానున్నాయి.

### 60 మంది విద్యార్థులుంటే..

కనీసం 60 మంది విద్యార్థులుంటే సదరు స్కూళ్లను మోడల్ ప్రైమరీ పాఠశాలగా మారుస్తారు. అవసరమనిపిస్తే అంతమంది లేకపోయినా కొన్ని చోట్ల మోడల్ ప్రైమరీ స్కూళ్లు పెడతారు. తరగతి గదులు సరిపోకపోతే సమీపంలోని ప్రభుత్వ బడుల్లోని భవనాలను వాడుకుంటారు. వేర్వేరు భవనాల్లో ఉన్నా దానిని ఒక్కటే మోడల్ ప్రైమరీ పాఠశాలగా పరిగణిస్తారు. విద్యార్థుల సంఖ్య 120 దాటితే ప్రధానోపాధ్యాయుడి పోస్టు మంజూరు చేస్తారు. 150 దాటిన తర్వాత ప్రతి 30 మంది విద్యార్థులకు మరో టీచర్‌ను కేటాయిస్తారు.

### ఆ తరగతులు వెనక్కి

వైసీపీ ప్రభుత్వం జీవో 117ను తీసుకొచ్చి ప్రాథమిక విద్యను చావుదెబ్బ కొట్టింది. ప్రాథమిక పాఠశాలకు ఒక కిలోమీటరు పరిధిలో ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ఉన్న చోట్ల 3-5 తరగతులను తీసుకెళ్లి వాటిలో విలీనం చేశారు. అలా 4731 ప్రాథమిక పాఠశాలల్లో 3- 5 తరగతులను తీసేసి, సమీపంలోని 3348 ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో కలిపేశారు. దీంతో 243540 మంది విద్యార్థులు ప్రభావితం అయ్యారు. ఇంటికి దగ్గర్లోని బడిని కాదని దూరంలో ఉన్న బడులకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. అలా విలీనానికి గురైన తరగతులను వెనక్కి తేవాలని ఇప్పుడు ప్రభుత్వం నిర్ణయించింది. అయితే వాటిని వెనక్కి తీసుకొచ్చి అవే బడులకు కాకుండా మోడల్ ప్రైమరీ స్కూళ్లలో పెట్టాలని చూస్తున్నారు. మోడల్ ప్రైమరీ పాఠశాల విధానం మంచిదే అయినా ఏ ప్రాథమిక పాఠశాలలను మోడల్ ప్రైమరీ స్కూళ్లుగా గుర్తించాలనేది ప్రధానమైన సవాల్‌గా మారనుంది. ఎందుకంటే రాష్ట్రంలోని చాలా పంచాయతీల్లో రెండు మూడు ప్రాథమిక పాఠశాలలున్నాయి. అందులో కొన్ని ఎస్సీ, ఎస్టీల నివాసిత ప్రాంతాల్లో ఉన్నాయి. ఇప్పుడు ప్రతి గ్రామంలో ఏదైనా ఒక పాఠశాలను మోడల్‌గా ఎంపిక చేస్తారు. సాధారణంగా ప్రజలు, తల్లిదండ్రులు తమ ఇంటి వద్ద ఉండే బడి మోడల్ స్కూల్‌గా ఉండాలని కోరుకుంటారు. దీంతో ఊరికి మధ్యస్థంగా, అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉండే బడిని మోడల్ ప్రైమరీ స్కూల్‌గా ఎంపిక చేయాలని భావిస్తున్నారు. అయితే ఈ ఎంపిక బాధ్యతను స్థానికంగా ఉండే స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలకే అప్పగిస్తున్నారు. గ్రామంలోని పరిస్థితులు, అవసరాల, వసతుల ఆధారంగా ఆ కమిటీలే దేన్ని మోడల్‌గా మార్చాలో నిర్ణయిస్తారు.

### దశలవారీగా మార్పు

ప్రతి గ్రామ పంచాయతీలో మోడల్ ప్రైమరీ స్కూల్ పెట్టాలనేది ప్రభుత్వ లక్ష్యం అయినప్పటికీ వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి పంచాయతీలో మోడల్ స్కూల్ వచ్చే అవకాశం లేదు. ఎందుకంటే విద్యార్థుల సంఖ్య మరీ తక్కువగా ఉంటే అక్కడ మోడల్ స్కూల్ ప్రారంభించలేరు. తొలుత విద్యార్థుల సంఖ్య సరిపడ ఉన్న చోట్ల మోడల్ స్కూళ్లు పెట్టి దశలవారీగా ఏటా కొన్ని మోడల్‌గా మారుస్తూ వెళ్తారు. అంతిమంగా 13వేల పంచాయతీల్లో 13వేల మోడల్ ప్రైమరీ స్కూళ్లు ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యం. మోడల్ స్కూళ్లు పెట్టినా బేసిక్ ప్రైమరీ పాఠశాలలను యథావిధిగా కొనసాగిస్తారు. కొత్త విధానంలో ఐదు రకాల పాఠశాలలను ప్రతిపాదించారు. శాటిలైట్ ఫౌండేషనల్ స్కూల్‌లో ప్రీప్రైమరీ 1, 2 తరగతులు ఉంటాయి. వీటిని మహిళా, శిశు సంక్షేమ శాఖ నడుపుతుంది. ఫౌండేషనల్ స్కూల్‌లో ప్రీప్రైమరీ 1, 2, 1- 2 తరగతులుంటాయి. బేసిక్ ప్రైమరీ స్కూల్‌లో ప్రీప్రైమరీ 1, 2, 1- 5 తరగతులు ఉంటాయి. అదేవిధంగా మోడల్ ప్రైమరీ స్కూల్‌లోనూ ప్రీప్రైమరీ 1, 2, 1- 5 తరగతులుంటాయి. వీటిలో ప్రతి తరగతికి ఒక్కో టీచర్ చొప్పున ఉంటారు. ఉన్నత పాఠశాల్లో 6-10 తరగతులుంటాయి. ఇక ప్రాథమిక పాఠశాలల్లో వేటిని మోడల్ ప్రైమరీ స్కూళ్లుగా మార్చాలో



గుర్తించేందుకు మండల స్థాయి, క్లస్టర్ స్థాయిలో కమిటీలను నియమించారు. ప్రతి గ్రామ పంచాయతీలో, మున్సిపాలిటీ వార్డుల్లో ఈ స్కూళ్లను ఏర్పాటు చేస్తారు. గత ప్రభుత్వంలో ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసిన 3, 4, 5 తరగతులను తిరిగి ప్రాథమిక పాఠశాలలకు వెనక్కి తీసుకొస్తారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో 6- 8 తరగతుల విద్యార్థుల సంఖ్య 30, అంతకంటే తక్కువగా ఉంటే అక్కడి తరగతులను సమీపంలోని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసి, దాన్ని ప్రాథమిక పాఠశాలగా మారుస్తారు. ఈ తరగతుల్లో విద్యార్థుల సంఖ్య 60, అంతకంటే ఎక్కువ ఉంటే ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేస్తారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 30 నుంచి 60 మధ్యలో ఉంటే బడిని పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు. ప్రాథమికోన్నత పాఠశాలకు 3కి.మీ. పరిధిలో ఉన్నత పాఠశాల లేకపోతే అక్కడ దాన్ని కొనసాగిస్తారు. లేదంటే విద్యార్థులకు రవాణా చార్జీలు ఇస్తారు.



### ఇంటర్ విద్యలో 4 కీలక మార్పులు

ఇంటర్మీడియట్ విద్యలోనూ చంద్రబాబు విప్లవాత్మక సంస్కరణలు తలపెట్టారు. ఒకేసారి నాలుగు కీలక మార్పులకు ఇంటర్ బోర్డు ప్రతిపాదనలు చేసింది. రాష్ట్ర బోర్డును దాదాపుగా సీబీఎస్ఈ తరహాలోకి మార్చేలా సంస్కరణలు తీసుకురావాలని నిర్ణయించింది. ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాలను వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇంటర్‌లోనూ ప్రవేశపెడుతున్నారు. సైన్స్ సబ్జెక్టులు యథావిధిగా ఉంటాయి. ప్రస్తుతం సైన్స్ గ్రూప్‌లో నాలుగు, ఆర్ట్స్‌లో మూడు చొప్పున కోర్ సబ్జెక్టులు ఉన్నాయి. భాషా సబ్జెక్టులతో కలిపి ఇకపై 5 సబ్జెక్టులు ఉండాలని ప్రతిపాదించారు. ఫస్ట్ లాంగ్వేజీగా ఇంగ్లిష్ తప్పనిసరిగా ఉంటుంది. రెండో భాషా సబ్జెక్టుకు బదులుగా ఇతరత్రా 25 సబ్జెక్టుల్లో ఏవైనా ఒకదానిని ఎంపిక చేసుకోవచ్చు. 3, 4, 5 సబ్జెక్టులుగా ఆ గ్రూప్‌కు సంబంధించిన మెయిన్ సబ్జెక్టులు ఉంటాయి. విద్యార్థులు ఆప్షనల్‌గా ఆరో సబ్జెక్టును కూడా తీసుకోవచ్చు. ఎంపీసీ, బైపీసీ గ్రూపులను కలుపుతూ ఎంబైపీసీని ప్రతిపాదించారు. దీన్ని తీసుకున్నవారు ఇంజనీరింగ్, వైద్య వృత్తి రెండువైపులా వెళ్లొచ్చు. ప్రస్తుతం గణితం 1ఏ, 1బీ, 2ఏ, 2బీలుగా ఉండగా వాటిని ఒకే సబ్జెక్టుగా మార్చుతారు. బోటనీ, జువాలజీని కలిపి బయాలజీ సబ్జెక్టుగా మారుస్తారు. వీటికి ఒక్కటే పేపర్ ఉంటుంది.

### 500 మార్కులతో పరీక్షలు

ప్రస్తుతం ఫస్టియర్‌లో 470 మార్కులకు పరీక్షలు జరుగుతున్నాయి. ప్రాక్టికల్స్ కలిపితే రెండేళ్లకు వెయ్యి మార్కులు ఇస్తున్నారు. ఇకపై ఫస్టియర్, సెకండియర్‌లో ఏటా 500 మార్కులతో పరీక్షలు ఉంటాయి. ప్రస్తుతం కొన్ని సబ్జెక్టుల్లోనే ప్రాక్టికల్స్ ఉన్నాయి. ఇకపై ప్రతి సబ్జెక్టులోనూ ప్రాక్టికల్స్/ అంతర్గత మార్కుల విధానం తీసుకొస్తారు. ఇంగ్లిష్‌లో 20 మార్కులు, ఎంపిక చేసుకునే రెండో సబ్జెక్టులో 20, గణితం/ బయాలజీలో 20, కెమిస్ట్రీలో 30, ఫిజిక్స్‌లో 30మార్కులు చొప్పున ఇంటర్నల్స్/ ప్రాక్టికల్ మార్కులు ఉంటాయి. మొత్తంగా థియరీలో 380 మార్కులు, ఇంటర్నల్స్‌కు 120 మార్కులు ఉంటాయి. ఆర్ట్స్ గ్రూపుల్లోనూ ఇంటర్నల్స్ ఉంటాయి. విద్యార్థులు ఉత్తీర్ణత కోసం థియరీ, ప్రాక్టికల్స్/ఇంటర్నల్స్‌లో కచ్చితంగా కనీస మార్కులు వేర్వేరుగా సాధించాల్సి ఉంటుంది. బోర్డు పరీక్షల్లో మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు, ఖాళీలు పూరించడం, ఏక పద సమాధానాలకు మార్కులను ప్రతిపాదించారు. వ్యాసరూప ప్రశ్నలకు 8 మార్కులకు బదులు 5 లేదా 6 మార్కులు కేటాయించాలని భావిస్తున్నారు.


### బోర్డు పరీక్షలు ఒక్కసారే

ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో 500 మార్కులు చొప్పున పరీక్షలు జరిగినా, రెండో సంవత్సరంలో పరీక్షలు మాత్రమే బోర్డు నిర్వహిస్తుంది. ఫస్టియర్ పరీక్షలను కాలేజీలే సొంతగా నిర్వహించుకుంటాయి. అయితే వాటిలో ఉత్తీర్ణత సాధిస్తేనే సెకండియర్‌కు ప్రమోట్ అవుతారు. దేశవ్యాప్తంగా తెలుగు రాష్ట్రాల్లోనే ఇంటర్ రెండేళ్లకూ బోర్డు పరీక్షలు జరుగుతున్నాయి. దీనివల్ల విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతోందన్న వాదనలు ఉన్నాయి. అందుకే సీబీఎస్ఈ తరహాలో సెకండియర్‌లోనే బోర్డు పరీక్షలు ఉండేలా ఏపీలో ప్రతిపాదన తెచ్చారు. జాతీయ విద్యాసంస్థలు, ప్రముఖ యూనివర్సిటీలు కూడా సెకండియర్ (12వ తరగతి) మార్కులనే ప్రామాణికంగా తీసుకుంటున్నాయి. దీనివల్ల విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం పెరుగుతుంది. పోటీ పరీక్షలకు ఎక్కువ సమయం దొరుకుతుంది.

### ఐదు సబ్జెక్టుల్లో పాస్ తప్పనిసరి

మెయిన్ సబ్జెక్టుల్లో ఏదైనా ఒకదానిలో ఫెయిల్ అయినా, ఆప్షనల్ సబ్జెక్టులో పాస్ అయితే ఆ విద్యార్థి ఇంటర్ ఉత్తీర్ణత సాధించినట్లుగా పరిగణిస్తారు. ఆప్షనల్ సబ్జెక్టుతో కలిపి మొత్తంగా 5 సబ్జెక్టుల్లో తప్పనిసరిగా పాస్ కావాలి. ఎన్‌ఐటీ, ఐఐటీ, ట్రిపుల్ ఐటీల్లో ఏవైనా ఐదు సబ్జెక్టులనే ప్రామాణికంగా తీసుకుంటున్నారు. ఈ సంస్కరణలు 2025-26లో ఫస్టియర్‌కు, 2026-27లో సెకండియర్‌కు అమల్లోకి వస్తాయి. ఈ సంస్కరణలు పది లక్షల మంది విద్యార్థుల జీవితాలకు సంబంధించిన విషయం కావడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు భాగస్వామ్య పక్షాల అభిప్రాయాలు, సూచనలను ప్రభుత్వం కోరింది. వాటి ఆధారంగానే తుది నిర్ణయం ఉంటుంది. ఇప్పటికిప్పుడే ఫస్టియర్‌కు బోర్డు పరీక్షలు రద్దుకావని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. అధిక పరీక్షలతో పిల్లలపై ఒత్తిడి ఉంటోందని తల్లిదండ్రులు, విద్యావేత్తలు పదే పదే చెబుతున్న నేపథ్యంలో ఈ సంస్కరణలను ప్రభుత్వం అమల్లోకి తీసుకురావడం ఖాయంగా కనిపిస్తోంది.

# బాలయ్యా.. ఇదేం జోరయ్యా



‘నరసింహనాయుడు’తో ఇండస్ట్రీ హిట్ కొట్టాక చాలా ఏళ్ల పాటు నందమూరి బాలకృష్ణ సరైన విజయం లేక ఎంత ఇబ్బంది పడ్డాడో తెలిసిందే. ఒక దశలో ఆయనిక పుంజుకోవడం కష్టమే అని అందరూ ఒక నిర్ణయానికి వచ్చేశారు కూడా. కానీ ‘సింహా’ మూవీతో బలంగా పుంజుకున్నాడు బాలయ్య. ఆ తర్వాత అప్పుడప్పుడూ ఒక హిట్ కొట్టడం.. మళ్లీ డౌన్ అవడం.. ఇలా సాగింది ఆయన కెరీర్. 2019లో యన్.టి.ఆర్: కథానాయకుడు, యన్.టి.ఆర్: మహానాయకుడు, రూలర్ చిత్రాలు చేదు అనుభవాలను మిగల్చడంతో మళ్లీ బాలయ్య కెరీర్లో పతనం మొదలైనట్లే కనిపించింది. ఇక మళ్లీ బాలయ్య రైజ్ కావడం కష్టమే అనుకున్నారు చాలామంది. కానీ ఐదేళ్లు తిరిగేసరికి ఇప్పుడు చూస్తే బాలయ్య సక్సెస్ రేట్‌ను అందుకోవడం వేరే హీరోలకు కష్టంగా ఉంది. వరుసగా నాలుగు బ్లాక్ బస్టర్లతో తిరుగులేని స్థితికి చేరుకున్నాడీ నందమూరి హీరో.




2021లో వచ్చిన ‘అఖండ’ మూవీతో బాలయ్య దశ తిరిగింది. అంతకుముందు బాలయ్యకు సింహా, లెజెండ్ లాంటి బ్లాక్ బస్టర్ల ఇచ్చిన బోయపాటి.. ఈసారి ఇంకా పెద్ద సక్సెస్ అందించాడు. ఆ సినిమా ఎవ్వరూ ఊహించని రేంజికి వెళ్లిపోయింది. తర్వాత ఒకే ఏడాది వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి చిత్రాలతో ఘనవిజయాలు అందుకున్నాడు బాలయ్య. దీంతో హ్యాట్రిక్ పూర్తయింది. ఇప్పుడు ‘డాకు మహారాజ్’తో సంక్రాంతికి మరో ఘనవిజయాన్ని ఖాతాలో వేసుకున్నాడు. ఈ సినిమాకు విడుదల ముంగిట తక్కువ బజ్ కనిపించింది కానీ.. రిలీజ్ తర్వాత అంతా మారిపోయింది. హిట్ టాక్ తెచ్చుకున్న ‘డాకు మహారాజ్’ సంక్రాంతి అడ్వాంటేజ్‌ను పూర్తిగా వాడుకుని భారీ వసూళ్లు రాబట్టింది. బాలయ్య కెరీర్లో మరో బిగ్ హిట్‌గా నిలిచింది. కెరీర్లో ఈ దశలో బాలయ్య ఇలా వరుసగా విజయాలు సాధించడం, మళ్లీ కెరీర్ పీక్స్‌ను అందుకోవడం అనూహ్యం. ఆయన సక్సెస్ స్ట్రీక్ చూసి మిగతా హీరోలు అసూయ చెందుతుంటే ఆశ్చర్యం లేదు.



# బ్రాండ్ ఏపీ!

ఇన్వెస్టర్లలో పెరుగుతున్న విశ్వాసం
తరలివస్తున్న పెట్టుబడులు, కంపెనీలు
పరిశ్రమలు, వ్యవసాయం, పర్యాటకం వృద్ధితోనే..
రియల్ ఎస్టేట్, భవన నిర్మాణ రంగాల అభివృద్ధి

నవ్యాంధ్ర క్రమంగా జవసత్వాలు పుంజుకుంటోంది. ఐదేళ్ల జగన్ పాలనలో అన్ని రంగాలతో పాటే నిర్మాణ రంగం కూడా కుదేలైంది. నిరుడు ఎన్నికల సమయానికి రాష్ట్రంలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. అన్ని రంగాలూ పతానవస్థకు చేరుకున్నాయి. ఎటు చూసినా విధ్వంసం, అంధకారమే. ప్రజలు టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ను, ప్రధాని మోదీ సారథ్యంలోని బీజేపీని నమ్మి 93 శాతం మంది అభ్యర్థులను గెలిపించారు. ఆ నమ్మకాన్ని వారు నిలబెట్టుకుంటూ రాష్ట్ర పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇప్పుడిప్పుడే పెట్టుబడులు వస్తున్నాయి.. విశ్వాసం పెరుగుతోంది. బ్రాండ్ ఏపీ మళ్లీ ముందుకెళ్తోంది. మోదీ స్వయంగా విశాఖకు వచ్చి రూ.2.08 లక్షల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. లులూ, టీసీఎస్ అక్కడకు రానున్నాయి. పలు ఐటీ కంపెనీలు విశాఖ, అమరావతి బాట పట్టాయి. అయితే చంద్రబాబు ప్రభుత్వం వచ్చి ఏడు నెలలైనా ఇంకా స్థిరాస్తి రంగం ఊపందుకోలేదు. ఉచిత ఇసుక విధానాన్ని రద్దుచేసి.. ఎవరికీ ఇసుక అందుబాటులో లేకుండా చేసి.. జగన్ 35 లక్షల మంది నిర్మాణ కార్మికుల పొట్టగొట్టారు. ఆ ఐదేళ్లలో జనం సొంతింటి కలను నీరుగార్చారు. ఆయన అనుచరగణం అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు జరిపి హైదరాబాద్, బెంగళూరు, చెన్నైకి అక్రమంగా తరలించి సొమ్ము చేసుకున్నారు. స్థానిక వైసీపీ ఎమ్మెల్యేలు, నేతలు.. రియల్టర్లను బెదిరించి భవనాలు, అపార్ట్‌మెంట్లలో వాటాలు కొట్టేశారు. తర్వాత వారి ముఖాన చిల్లరపడేసి.. బయటకు పంపేసి సొంతం చేసుకున్నారు. కాదూ కూడదంటే హత్యలకు కూడా వెనుకాడలేదు. రూ.లక్షలు, కోట్లు పెట్టిన స్థిరాస్తి వ్యాపారులు అప్పులపాలై.. అవి వచ్చే దారి లేక కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారు.

ఇవన్నీ చంద్రబాబుకు ఎరుకే. అందుకే తొలుత భవన నిర్మాణ కార్మికుల జీవితాలను చక్కదిద్దే పనులు చేపట్టారు. ఉచిత ఇసుక విధానాన్ని మళ్లీ తెచ్చారు. స్థానికులకు అది ఉచితంగా అందే ఏర్పాట్లు చేశారు. ఎడ్లబండ్లు, ట్రాక్టర్లను రీచ్‌ల వద్దకే తీసుకెళ్లి ఉచితంగా తవ్వుకుని తెచ్చుకునే అవకాశం కల్పించారు. భవన నిర్మాణ అనుమతులను సరళతరం చేశారు. టౌన్ ప్లానింగ్ విభాగంతో సంబంధం లేకుండా మున్సిపాలిటీలు, పంచాయతీలకు అనుమతుల అధికారం కట్టబెట్టారు. ఈ దిశగా జీవోలు కూడా జారీచేసేశారు. దీంతో స్థిరాస్తి వ్యాపారులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. అయితే కేవలం ఉత్తర్వులిచ్చినంత మాత్రాన ఈ రంగం ఊపందుకోదు. రాష్ట్రంలో పరిశ్రమలు రావాలి. వ్యవసాయం లాభసాటి కావాలి. పర్యాటక రంగం వృద్ధి చెందాలి. అప్పుడే రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం అభివృద్ధి బాటపడతాయి. రాజధాని అమరావతి అభివృద్ధి చెంది ఉంటే గుంటూరు పరిసర ప్రాంతాలు ఈపాటికే నిలదొక్కుకొని ఉండేవి. కానీ జగన్ మూడుముక్కలాటతో అమరావతిని నిర్వీర్యం చేశారు. చంద్రబాబు హైదరాబాద్ కంటే మిన్నగా 183 కిలోమీటర్ల పొడవునా అమరావతి అవుటర్ రింగురోడ్డు ప్లాన చేశారు. గుంటూరు, విజయవాడ నగరాలు దీని పరిధిలోనే ఉంటాయి. 2014-19 నడుమ చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా రాజధాని నిర్మాణం సాగిఉంటే.. చుట్టుపక్కల మున్సిపాలిటీలు, పంచాయతీలు కూడా కలిసిపోయి అమరావతి ఒక మహానగరం అయి ఉండేది.

### రికార్డులు తారుమారు..

జగన్ హయాంలో భూముల రీసర్వే పేరుతో ఇతరుల భూములను వైసీపీ నేతలు స్వాహాచేశారు. రికార్డులు తారుమారు చేసి అన్నీ తమ భూములేనంటూ స్వాధీనం చేసుకున్నారు. వారికి అండగా జగన్ భూకబ్జాలను ప్రోత్సహించారు. ఏకంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తీసుకొచ్చి జనం భూములు తినేయాలని చూశారు. చంద్రబాబు అధికారంలోకి వస్తూనే ఆ చట్టాన్ని రద్దు చేశారు. భూముల సమస్యలపై రెవెన్యూ సదస్సులు పెట్టారు. అంతే.. ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. కనీవినీ ఎరుగని రీతిలో జరిగిన కబ్జాలు చూసి చంద్రబాబు ప్రభుత్వం నివ్వెరపోయింది. అయితే నాడు జగన్ అండ్ కోకు సంపూర్ణంగా సహకరించి.. పనిలోపనిగా తామూ భూములు లాగేసుకున్న అధికార గణమే ఇప్పటికీ లోకల్‌గా తిష్టవేసి ఉంది. ప్రజల భూముల సమస్యలు పరిష్కారం కాకుండా అడుగడుగునా మోకాలడ్డుతోంది. ఈ క్రమంలోనే చంద్రబాబు ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్టు తీసుకొచ్చారు. దీంతో వైసీపీ కబ్జాదారులు రాష్ట్రం నుంచే పరారయ్యారు. బెంగళూరు, హైదరాబాద్‌లలో మకాం వేసి.. అక్కడి నుంచి రాజీ ప్రయత్నాలు చేస్తున్నారు. మీ భూములు మీకు తిరిగిచ్చేస్తాం.. కేసులు ఉపసంహరించుకోవాలని బతిమాలుతున్నారు. కావాలంటే పరిహారం కింద కొంత సొమ్ము ముట్టజెప్పడానికి కూడా ముందుకొస్తున్నారు.

### స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్..

వికసిత భారత బాటలో 2047నాటికి స్వర్ణాంధ్రసాధన లక్ష్యంగా స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్‌ను చంద్రబాబు విడుదల చేశారు. ఏటా రూ. 4లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చే ప్రణాళికలకు రూపకల్పన చేశారు. తద్వారా 4 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యం. రామాయపట్నం పోర్టు, రూ.75 వేల కోట్ల పెట్టుబడితో బీపీసీఎల్ రిఫైనరీ, రూ.50వేల కోట్లతో జాతీయ రహదారులు, రూ.70వేల కోట్లతో రైలు మార్గాలు రాబోతున్నాయి. ఏపీని గ్రీన హైడ్రోజన హబ్‌గా మార్చే ప్రయత్నాలకు కేంద్రం సైతం అండగా ఉంది. ఎనటీపీసీ, జెనకో సహకారంతో గ్రీన హైడ్రోజన్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నారు. రిలయన్స్ సంస్థ బయో గ్యాస్ ప్రాజెక్టులతో ముందుకొచ్చింది. దాదాపుగా రూ.10 లక్షల కోట్ల విలువ చేసే ప్రాజెక్టులు త్వరలో రాబోతున్నాయి. భవిష్యతలో రాష్ట్రంలోని





అనేక ప్రాంతాలు ఇండస్ట్రియల్ టౌనషిప్‌లుగా మారే అవకాశాలున్నాయి.

### ఉత్తరాంధ్రలో ఏవియేషన్ హబ్

ఉత్తరాంధ్రలోని భోగాపురం విమానాశ్రయం సమీపంలో ప్రపంచస్థాయి ఏవియేషన్ హబ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సామాజిక, ఆర్థిక సమతుల్యంతో కూడిన పట్టణాభివృద్ధి జరిగేలా కార్యాచరణను సిద్ధం చేస్తోంది. 2047 విజన డాక్యుమెంట్ ప్రతిఫలించేలా.. 2,203 ఎకరాల్లో ఏవియేషన హబ్‌ను విస్తరించాలని భావిస్తోంది. ఈ కార్యాచరణ అమలులో భాగంగా రాష్ట్ర ఆర్థిక, మౌలిక సదుపాయాలు, పరిశ్రమల శాఖల మంత్రులతో చంద్రబాబు ఓ కమిటీని నియమించారు. ఉత్తరాంధ్రలో సామాజిక, ఆర్థికాభివృద్ధి సాధించేలా ప్రణాళికలు రచించడమే గాక విమానాల తయారీ, అభివృద్ధితో కూడిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కలిగిన హబ్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి సారించాలని ప్రభుత్వం సదరు కమిటీకి దిశానిర్దేశం చేసింది. భోగాపురం వద్ద జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ (జీవీఐఏఎల్) పేరిట జీఎంఆర్ సంస్థ పీపీపీ విధానంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు చేపట్టింది. దీన్ని 2,203.26 ఎకరాల్లో నిర్మిస్తున్నారు. వాస్తవానికి ఈ ఎయిర్‌పోర్టు కోసం మొదట్లో 2,703.03 ఎకరాల భూమి కేటాయించారు. ఇందులో 500 ఎకరాలు పట్టణాభివృద్ధికి అనువుగా ఉంటాయని భావించారు. కానీ జగన్ గద్దెనెక్కాక దీనిని కుదించి.. కేవలం 2,203.26 ఎకరాల్లోనే విమానాశ్రయాన్ని రూ.4,952 కోట్లతో నిర్మిస్తున్నట్లు జగన ప్రకటించారు. 500 ఎకరాల భూములను వెనక్కి తీసుకోవడాన్ని ఘనతగా చెప్పుకొన్నారు. అయితే అకస్మాత్తుగా భూములను తీసేసుకోవడంతో విమానాశ్రయ నిర్మాణంపై తీవ్ర ప్రభావం చూపింది. ఫలితంగా నిర్మాణం నాలుగేళ్లు ముందుకు కదలకుండా నిలిచిపోయింది. తాజాగా భోగాపురం ఎయిర్‌పోర్టు అభివృద్ధికి గతంలో వెనక్కు తీసుకున్న భూమిని తిరిగి కేటాయించాలని జీవీఐఏఎల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. విశాఖ నగరానికి అనుకుని ఉన్న ఈ 500 ఎకరాలను తిరిగి కేటాయించడంపైనా మంత్రుల కమిటీ అధ్యయనం చేస్తోంది.

### మళ్లీ జగన్ రాడనే గ్యారెంటీ ఏంటి?

ఐదేళ్లు సర్వనాశనం జరిగిన నవ్యాంధ్రకు పెట్టుబడులు సాధించడం అంత ఈజీ కాదు. పరిశ్రమలు పెట్టాలని అడుగుతుంటే.. మళ్లీ జగన్ అధికారంలోకి రాడనే గ్యారెంటీ ఏమిటని పారిశ్రామికవేత్తలు అడుగుతున్నారు. జగన్ హయాంలో విద్యుత కొనుగోలు ఒప్పందా(పీపీఏ)లను రద్దు చేశారు. కొత్తవి తేకపోగా.. ఉన్న అనేక పరిశ్రమలను తరిమేశారు. చంద్రబాబు ఇప్పుడు వారిని బతిమాలి రాష్ట్రానికి తిరిగి రావాలని ప్రాధేయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం నెలకు రూ.4,000 కోట్ల లోటు బడ్జెట్‌తో రాష్ట్రం నడుస్తోంది. కూటమి పాలనలో మళ్లీ మంచి రోజులు వచ్చాయి. పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. సింగిల్ పాయింట్‌లో సంప్రదింపులు జరిపేలా ఈడీబీ వ్యవహరిస్తోంది. ఇక్కడకు రావాల్సిన పెట్టుబడి ఒక్కటి కూడా ఇతర రాష్ట్రాలకు వెళ్లడానికి వీల్లేదని చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు.

### నైపుణ్య గణనకు ఇన్ఫోసిస్‌తో ఒప్పందం

నైపుణ్య గణనలో సాంకేతిక సహకారం అందించేందుకు ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఇన్ఫోసిస్ ముందుకొచ్చింది. ఇందుకోసం ఇన్ఫోసిస్‌తో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఒప్పందం చేసుకుంది. ఇందులో భాగంగా.. అంచనా వేసిన నైపుణ్యాలను భవిష్యత ఆకాంక్షలకు అనుగుణంగా ఎలా మెరుగుపరచుకుని ముందుకెళ్లాలనేదానిపై



ఇన్ఫోసిస్ సహకారం అందిస్తుంది. 3.59 కోట్ల మందిలో ఉన్న నైపుణ్యాలపై ఇన్ఫోసిస్ ప్రీవాలిడేషన్ చేస్తుంది. త్వరలోనే రాష్ట్రవ్యాప్త నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టనున్నారు. మంగళగిరిలో అమలుచేసిన పైలట్ ప్రాజెక్టు విజయవంతం కావడంతో.. ఆ అనుభవాల ఆధారంగా మరింత సులభతరంగా నైపుణ్య గణన చేయనున్నారు. వ్యవస్థీకృత రంగాలతో పాటు అసంఘటిత రంగాల్లో ఉన్నవారి నైపుణ్యాలను సేకరించనున్నారు.

### 'అదానీ డేటా'లో కదలిక

విశాఖపట్నంలో అదానీ డేటా సెంటర్‌కు భూమి కేటాయించి ఏళ్లు గడుస్తున్నా అక్కడ చిన్న గొయ్యి కూడా తవ్వలేదు. నిర్మాణానికి శంకుస్థాపన చేసి రెండేళ్లు కావస్తోంది. మధురవాడలో ఈ సంస్థకు ఏకంగా ఒక కొండనే కేటాయించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దీనిపై దృష్టి సారించడంతో ప్రాజెక్టులో కదలిక వచ్చింది. నిబంధనలతో కూడిన పర్యావరణ అనుమతులను 'రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అంచనా సంస్థ (ఎస్‌ఈఐఏఏ)' ఇటీవలే జారీచేసింది. నిజానికి, అదానీ డేటా సెంటర్ నిర్మాణానికి తెలుగుదేశం హయాంలోనే (2014–19) శంకుస్థాపన జరిగింది. వైసీపీ దానిని రద్దు చేసి కొత్త ఒప్పందం చేసుకుంది. మధురవాడలో సర్వే నంబరు 409/పి నుంచి 427 వరకు విస్తరించి ఉన్న నాలుగో నంబరు కొండపై మొదట 130 ఎకరాలు కేటాయించింది. ఎకరం రూ.పది కోట్లు విలువ చేసే భూమిని కోటి రూపాయల చొప్పున ఇచ్చేసింది. దీనికి ముందు లీజు ఒప్పందం జరిగింది. అదానీ ఒత్తిడి పెట్టడంతో లీజు రద్దు చేసి సేల్ డీడ్ రాశారు. రిజిస్ట్రేషన్ చార్జీలు మినహాయింపు ఇచ్చారు. ఈ ప్రాజెక్టును అదానీ పేరుతో కాకుండా 'వైజాగ్ టెక్ పార్క్ లిమిటెడ్' అని స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుచేశారు. ఆ కొండపై మొత్తం భూమి 276.77 ఎకరాలు ఉండగా, దఫదఫాలుగా రకరకాల కారణాలు చూపించి వైసీపీ ప్రభుత్వం కొండ మొత్తం అదానీకి రాసి ఇచ్చేసింది. 2023 మే 3న మరోసారి శంకుస్థాపన జరిగింది. ఆ తరువాత కొండపైకి ఎవరూ వెళ్లకుండా అడ్డంగా రాళ్లు వేసి దారి మొత్తం మూసేశారు. ఎటువంటి పనులూ చేపట్టలేదు.

### 130 ఎకరాలకే ఒప్పందం

కొండపై మొదట ఇచ్చిన 130 ఎకరాలకే పెట్టుబడి, ఉద్యోగ అవకాశాలపై ఒప్పందం జరిగింది. ఆ తరువాత ఇచ్చిన 146.77 ఎకరాల అదనపు భూమికి పెట్టుబడి, ఉద్యోగాలు వెల్లడించలేదు. మొదటి 130 ఎకరాలకు రూ.14,634 కోట్ల పెట్టుబడులు పెట్టి, 24,990 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అదానీ ఒప్పందం చేసింది. తొలుత 200 మెగావాట్ల సామర్థ్యం కలిగిన డేటా సెంటర్ పెడతామని ప్రకటించారు. ఆ తరువాత మరో 100 మెగావాట్లతో ఇంకొకటి నిర్మిస్తామన్నారు. మొత్తం 300 మెగావాట్ల డేటా సెంటర్ వస్తుందన్నారు. తొలి ఒప్పందం ప్రకారం 82 ఎకరాల్లో 200 మెగావాట్ల డేటా సెంటర్, 28 ఎకరాల్లో ఐటీ బిజినెస్ పార్క్, 11 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ పెట్టాల్సి ఉంది.

### ఎన్నాళ్లకొచ్చింది 'సంక్రాంతి'!

జగన్ జమానాలో ఏళ్ల తరబడి బిల్లుల పెండింగ్‌తో కళ తప్పిన అనేక వర్గాల్లో ఈసారి సంక్రాంతి పండుగ వాతావరణం తెచ్చింది. సరిగ్గా పండక్కి ముందు చంద్రబాబు ప్రభుత్వం భారీగా పెండింగ్ బిల్లులు విడుదల చేయడంతో పలు వర్గాల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తంచేశారు. జగన్ ప్రభుత్వం కొన్నేళ్లుగా అనేక శాఖల పరిధిలో పెండింగ్ బిల్లుల చెల్లింపు నిలిపివేసింది. ఇందులో ఉద్యోగులు, చిన్న చిన్న కాంట్రాక్టర్లు, ఆస్పత్రులు, కళాశాలలు, ప్రభుత్వానికి మందులు, మెటీరియల్ సరఫరా చేసిన కంపెనీలు సైతం ఉన్నాయి. ప్రభుత్వం మారిన తర్వాత తమ బిల్లులు ఇప్పించి బయటపడేయాలని ఈ వర్గాలు ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. వారి పరిస్థితిని అర్థం చేసుకున్న చంద్రబాబు.. ఎంత వీలైతే అంత మొత్తం పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్‌ను ఆదేశించారు. మొదట జనవరిలో ఎప్పుడో ఒకరోజు చెల్లించాలనుకున్నారు. కానీ సంక్రాంతికి ముందే ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత మొత్తం అందడంతో రాష్ట్రం వద్ద అందుబాటులో ఉన్న నిధులు కూడా కలిపి మొత్తం రూ. 6,700 కోట్లు విడుదల చేశారు. వైద్య శాఖ పరిధిలో గత ప్రభుత్వం రూ. ఆరు వేల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లింది. ఈ ఏడు నెలల్లో కొంత చెల్లించారు. ఇప్పుడు ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద ఆస్పత్రులకు ఇవ్వాల్సిన బకాయిల కింద రూ.400 కోట్లు, మందులు సరఫరా చేసిన కంపెనీలకు రూ.వంద కోట్లు ఇచ్చారు. పోలీసులకు సరెండర్ లీవ్ బకాయిలు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. వారికి రూ.230 కోట్లు విడుదల చేశారు. ఉద్యోగులకు జీపీఎఫ్ కింద రూ.519 కోట్లు, సీపీఎస్ కింద రూ.300 కోట్లు, టీడీఎస్ కింద రూ.265 కోట్లు.. మొత్తంగా ఒక్క ఉద్యోగులకే రూ.1,300 కోట్లు ఇవ్వడంతో వారి ఆనందానికి అంతేలేదు. రూ.పది లక్షల లోపు పెండింగ్ బిల్లులు ఉన్న 26 వేల మంది చిన్న కాంట్రాక్టర్లకు రూ.586 కోట్లు విడుదల చేశారు. ఆరున్నర లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కింద రూ.788 కోట్లు, అమరావతి రైతులకు కౌలు బకాయిలు రూ.241 కోట్లు, 6 వేల చిరు వ్యాపారులకు రూ.వంద కోట్లు, విద్యుత శాఖకు రూ.500 కోట్లు ఇచ్చేశారు. ముడుపులు చెల్లించినవారికి, జగన్ అండ్ కో సూచించినవారికే నిధులు విడుదల చేయడానికి అలవాటుపడిన ఆర్థిక శాఖ అధికారులు.. గుట్టుచప్పుడు కాకుండా పాత ప్రభుత్వ పెద్దలకు అనుకూలురైన కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేస్తారన్న అనుమానంతో పయ్యావుల కేశవ్ స్వయంగా దగ్గరుండి మరీ ఆయా వర్గాల ఖాతాలకు నిధులు మళ్లేలా పర్యవేక్షించడం గమనార్హం.

# ONLY 2 MINUTES FROM BALANAGAR METRO STATION


ASBL
LANDMARK
The Great Upgrade

Stay ahead of the traffic with effortless connectivity across the city

₹2.1 Cr ONWARDS

## Nearby Hospitals

- Landmark Hospital
- Aster Prime Hospital
- Rainbow Children's Hospital
- Yashoda Hospital
- KIMS Hospital
- and many more




5+ Schools

8+ IT Parks

11+ Entertainment Zones

1 min from Lakeshore Mall
2 mins from Balanagar Metro Station
20 mins from Hitech City
50 mins from Airport

080 452 48944
asbl.in/landmark

# DIFFERENT ZONES FOR DIFFERENT NEEDS

52000 sq. ft. of indoor amenities
& even more outdoors

ASBL
LANDMARK
The Great Upgrade



## Sports Zone

For the fitness enthusiast in you, we offer multiple fitness studios, including yoga, Zumba, calisthenics, and more.



## Tranquil Zone

Discover peace and serenity at our temple, which is accompanied by a cultural workshop space to celebrate traditional art forms.



## Kids Zone

Where they grow as they play with a Panchatantra-themed play area that's fully padded for extra safety & more features



## Practical Luxury Zone

Convenience at your doorstep, featuring a co-working space, a clinic with physiotherapy, a laundry room, and more.



Scan this QR to enjoy
the great upgrade!

080 452 48944
asbl.in/landmark



# అమరావతి రయ్ రయ్!

**రాజధాని నిర్మాణానికి నిధుల వెల్లువ**
**13,592 కోట్ల రుణానికి ఆమోదం**
**ప్రపంచ బ్యాంకు నుంచి 6,796 కోట్లు**
**ఆసియా అభివృద్ధి బ్యాంకు 6,796 కోట్లు**
**ఆరేళ్లపాటు విడతల వారీగా నిధుల రాక**
**రుణ షెడ్యూల్‌ను ఇచ్చిన ప్రపంచ బ్యాంకు**
**జనవరిలో తొలి విడతగా రూ.348 కోట్లు**
**హడ్కో నుంచి కూడా 11 వేల కోట్ల అప్పు**
**వివిధ నిర్మాణ పనులకు టెండర్లు షురూ**

నవ్యాంధ్ర రాజధాని అమరావతి అభివృద్ధి రథ చక్రాలు పరుగులు పెట్టనున్నాయి. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న సొమ్ములు భారీ మొత్తంలో అందనున్నాయి. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు(ఏడీబీ)లు ఏకంగా రూ. 13,592 కోట్ల (1600 మిలియన్ డాలర్లు) పైచిలుకు మొత్తాన్ని రుణంగా అందించేందుకు సిద్ధమయ్యాయి. దీనిలో ప్రపంచ బ్యాంకు రూ. 6,796 కోట్లు, ఏడీబీ మరో రూ. 6,796 కోట్లు ఇవ్వనున్నాయి. ఈ మొత్తాన్ని ఆరేళ్లలో విడతలవారీగా అందించేందుకు బ్యాంకులు సిద్ధమయ్యాయి. దీనికి సంబంధించి ప్రపంచ బ్యాంకు శుక్రవారం రుణ షెడ్యూల్‌ను విడుదల చేయడంతోపాటు కొన్ని లక్ష్యాలను కూడా నిర్దేశించింది. ఈ మొత్తం నిధులను అమరావతి సమగ్ర పట్టణాభివృద్ధి ప్రాజెక్టులకు వెచ్చించాలని స్పష్టం చేసింది. తొలి విడత రుణం కింద రూ. 348.33 కోట్లను జనవరి నెలాఖరు నాటికి సీఆర్‌డీఏకు అందించనున్నారు. ప్రపంచబ్యాంకు ఇచ్చే రుణాన్ని ఆరేళ్ల కాల పరిమితితో(2025-31) ఇవ్వటానికి అంగీకరించినట్టు ఆ సంస్థ రీజనల్ డైరెక్టర్ మార్టిన్ రైజర్, సీఆర్‌డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్‌కు రాసిన లేఖలో స్పష్టం చేశారు. ఈ రుణానికి సంబంధించిన షెడ్యూల్‌ను కూడా ఆయన పంపించారు. ఈ మొత్తాన్ని ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీ కన్‌స్ట్రక్షన్ డెవలప్‌మెంట్(ఐబీఆర్‌డీ) విభాగం ద్వారా ప్రపంచబ్యాంకు అందిస్తోంది. మరోవైపు ఏడీబీ కూడా రూ. 6,796 కోట్లను ఇంతే కాలపరిమితితో ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ప్రపంచబ్యాంకు ఇచ్చే రుణం డిసెంబరు 19, 2024 నుంచి అమలులోకి రానుంది. తాము ఇచ్చే రుణాన్ని ఫలితం ఆధారిత రుణం(ఆర్‌బీఎల్) విధానంలో ఇస్తున్నట్టు ప్రపంచబ్యాంకు స్పష్టం చేసింది. రాజధాని నిర్మాణ పనులకు సంబంధించి ప్రపంచబ్యాంకు కొన్ని లక్ష్యాలను కూడా పేర్కొంది. ఆ లక్ష్యాలను ఖచ్చితంగా సాధించాల్సి ఉంటుంది. ఈ ఫలితాల సాధనను బట్టి తదుపరి రుణ మొత్తాన్ని ఇవ్వనున్నారు.



**కీలక ప్రాజెక్టులకు ఆర్థిక కేటాయింపులు**

భవన నిర్మాణ పనులు
**1,931.76 కోట్లు**

ఎల్‌పీఎస్ ఇన్‌ఫ్రా పనులు
**3,859.66 కోట్లు**

రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాల పనులు
**2,498.3 కోట్లు**

వరద నివారణ పనులు
**1,585.95 కోట్లు**

హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు
**984.10 కోట్లు**

కాగా, రుణానికి సంబంధించిన కొన్ని షరతులు కూడా ఉన్నాయి. వాటిపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రపంచబ్యాంకు నిర్దేశించిన లక్ష్యాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా స్వీయ లక్ష్యాలను నిర్దేశించుకుంది. వీటిని అతిత్వరగా సాధించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఇదిలావుంటే.. అమరావతి నిర్మాణంలో భాగంగా సీఆర్‌డీఏ త్వరలో పిలవనున్న టెండర్ల ప్రక్రియను ప్రపంచ బ్యాంకు బృందం కూడా పరిశీలించింది. టెండర్ల నిబంధనలను సైతం ఈ బృందం అధ్యయనం చేసింది. టెండర్లు ప్రక్రియ చేపట్టినప్పటి నుంచి క్షేత్రస్థాయిలో పనుల వరకు అన్నింటినీ ప్రపంచ బ్యాంకు బృందం పర్యవేక్షించనుంది. రాజధాని అమరావతి నిర్మాణానికి హౌసింగ్ అండ్ అర్బన డెవలప్‌మెంట్ కార్పొరేషన(హడ్కో) కూడా రూ. 11 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు అంగీకరించింది. ఇందుకోసం సీఎం చంద్రబాబు, మంత్రి పొంగూరు నారాయణ ముంబైలోని ఉన్నతాధికారులతో పలు సార్లు సంప్రదింపులు జరిపారు. హడ్కో నిర్ణయంతో రాజధాని పనులు మరింత వేగవంతమవుతాయని ఆశిస్తున్నారు

### అమరావతిలో ఇక.. పనుల జాతర!

రాజధానిలో పనుల జాతరకు సీఆర్‌డీఏ శ్రీకారం చుట్టింది. ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) నిధులతో చేపట్టే పనులకు మొదటిసారిగా టెండర్లు పిలిచింది. కొత్త సంవత్సరం ప్రారంభంతోటే కీలక పనులను తలపెడుతోంది. రాజధానిలో ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులకు రూ. 1206.79 కోట్ల వ్యయంతో సీఆర్‌డీఏ రెండు టెండర్లు పిలిచింది. అమరావతి రాజధానిలో అత్యంత కీలకమైన పనులలో ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అగ్రస్థానంలో నిలుస్తుంది. ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భాగంగా రోడ్ల నిర్మాణం, డ్రెయిన్ల నిర్మాణం, మంచినీటి సరఫరా పనులు, సీవరేజీ పనులు, విద్యుత - ఐసీటీ యుటిలిటీ డక్ట్స్, రెస్యూ వాటర్‌లైన్, అవెన్యూ ప్లాంటేషన్ వంటి పనులు ఉంటాయి. వీటన్నింటినీ గంపగుత్తగా చేపట్టేలా సీఆర్‌డీఏ టెండర్లు పిలిచింది. మొదటి టెండర్‌ను రూ. 603.14 కోట్ల వ్యయంతో అమరావతి క్యాపిటల్ సిటీ ఏరియా పరిధిలోని జోన్5బీ ఏరియాలో అబ్బరాజుపాలెం, బోరుపాలెం, దొండపాడు, రాయపూడి గ్రామాలలో ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులు చేపట్టేందుకు సీఆర్‌డీఏ టెండర్లు పిలిచింది. అలాగే రూ. 603.65 కోట్ల వ్యయంతో అమరావతి క్యాపిటల్ సిటీ పరిధిలోని జోన్ 5డీలో అబ్బరాజుపాలెం, తుళ్ళూరు, రాయపూడి గ్రామాలలో ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులకు టెండర్లు పిలిచింది. ఇ - ప్రొక్యూర్‌మెంట్ విధానంలో సీఆర్‌డీఏ టెండర్లను పిలిచింది. జనవరి 21వ తేదీ వరకు ఈ ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్‌లో బిడ్లను కాంట్రాక్టర్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. బిడ్లను జనవరి 21వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు కాంట్రాక్టర్లు సమర్పించుకోవచ్చు. అదే రోజు నాలుగు గంటల తర్వాత సీఆర్‌డీఏ అధికారులు టెక్నికల్ బిడ్లను ఓపెన్ చేస్తారు. అమరావతి, ప్రపంచబ్యాంకు నిధులతో చేపట్టే పనులకు పిలిచిన తొలి టెండర్ ఇది. నేటి నుంచి ప్రతి రోజూ సీఆర్‌డీఏ టెండర్లను పిలవబోతోంది. ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులలో భాగంగా జోన్ 1ఏ నెక్కల్లు, జోన్ - 1బీలో

నెక్కల్లు, శాఖమూరు గ్రామాలు, జోన్ 2 బీలో అనంతవరం, నెక్కల్లు, నేలపాడు, శాఖమూరు, తుళ్ళూరు గ్రామాలు, జోన్ 2బీలో అనంతవరం, నెక్కల్లు, నేలపాడు, శాఖమూరు, తుళ్ళూరు గ్రామాలు,

జోన్ -2బీ పార్టు-2లో కొండమరాజు పాలెం, రాయపూడి గ్రామాలలో వరుసగా ట్రంక్ ఇన్ఫ్రా స్ట్రక్చర్‌కు సీఆర్‌డీఏ టెండర్లు పిలవనుంది. ప్రపంచబ్యాంకు, ఏడీబీ నిధులతో ఏ పనులు చేపట్టాలన్నది ముందుగా నిర్దేశించుకున్న షెడ్యూల్ ప్రకారం టెండర్లను పిలవనున్నారు. భవన నిర్మాణాల పనులు, ఎల్‌పీఎస్ ఇన్ఫ్రా పనులు వరుసగా దశలవారీగా టెండర్లను పిలవనున్నారు. ప్రపంచ బ్యాంకు ప్రాధాన్యతా పనులలో అమరావతి వరదనీటి నివారణ ప్రాజెక్టులు ఉన్నాయి. వీటికి సంబంధించిన పనులను కూడా ప్రపంచబ్యాంకు, ఏడీబీ నిధులతోనే చేపట్టాలని నిర్ణయించటం జరిగింది. వరద నివారణ పనులను మూడు ప్యాకేజీలలో రూ. 1585.96 కోట్ల వ్యయంతో చేపట్టాలని నిర్ణయించారు. ఈ పనులకు రానున్న రోజులలో వరుసగా టెండర్లను పిలవనున్నారు. ప్యాకేజీ - 1లో రూ. 590.74 కోట్లు, ప్యాకేజీ - 2 లో రూ. 386.95 కోట్లు, ప్యాకేజీ - 3 లో రూ. 608.26 కోట్ల వ్యయంతో వరద నివారణ పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచేందుకు సీఆర్‌డీఏ సిద్ధంగా ఉంది. క్యాపిటల్ సిటీలో గతంలో తలపెట్టి నిలిచిపోయిన రోడ్ల నిర్మాణ పనులను కూడా ప్రపంచ బ్యాంకు, ఏడీబీ నిధులతో చేపట్టాలని సీఆర్‌డీఏ నిర్ణయించింది. వీటికి సంబంధించి రానున్న రోజులలో రూ.1500 కోట్ల అంచనా వ్యయంతో సీఆర్‌డీఏ టెండర్లు పిలవనుంది. అమరావతిలో అతి ముఖ్యమైన ఆలిండియా సర్వీసు అధికారుల భవనాలను రూ.516.6 కోట్ల వ్యయంతో టెండర్లు పిలిచేందుకు సీఆర్‌డీఏ సిద్ధంగా ఉంది. నాన్‌గజిటెడ్ ఆఫీసర్ల ఇళ్ళ పనులు పూర్తి చేసేందుకు రూ.594.36 కోట్ల వ్యయంతో టెండర్లు పిలిచేందుకు సీఆర్‌డీఏ రంగం సిద్ధం చేసింది. గజిటెడ్ ఆఫీసర్స్ టైప్ 1, టైప్ 2, క్లాస్ - 4 ఉద్యోగుల క్వార్టర్ల నిర్మాణ పనులకు  కూడా రూ.121.34 కోట్ల వ్యయంతో పనులు చేపట్టేందుకు టెండర్లను సిద్ధం చేసింది. ఇలా అమరావతిలో రానున్న రోజులలో అత్యంత కీలకమైన పనులను చేపట్టేందుకు సీఆర్‌డీఏ వరుసగా టెండర్లు పిలవబోతోంది. హడ్కో నిధులతో చేపట్టే పనులతో పాటుగా ప్రపంచబ్యాంకు, ఏడీబీ నిధులతో చేపట్టే పనులు వేర్వేరు అయినప్పటికీ వరుస క్రమంలో టెండర్లను పిలవనుంది. ఈ టెండర్లు జనవరి నెలాఖరు వరకు కొనసాగనున్నాయి. ఈ టెండర్లను ఫిబ్రవరి నెలాఖరు నాటికి ఖరారు చేసి మార్చి నెలలో పనులు ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి.



# అమరావతికి మరింత ఊపిరి!

- రాజధాని అభివృద్ధి పనులకు 11 వేల కోట్లు
- కీలక ప్రాజెక్టులకు ఆర్థిక కేటాయింపులు
- ఆమోదం తెలిపిన సీఎం చంద్రబాబు
- సీఎం అధ్యక్షతన సీఆర్డీఏ సమావేశం
- ట్రంక్ ఇన్‌ఫ్రా, వరదనీటి యాజమాన్యం, గ్రీనరీ పనుల కోసం 'పీఎంసీ' ఏర్పాటు
- డిసెంబరు నెలాఖరు నాటికి టెండర్లు : నారాయణ

రాజధాని పనుల్లో వేగం పెరిగింది. రూ.11 వేల కోట్ల భారీ వ్యయంతో నిర్మాణ పనులను చేపట్టేందుకు చంద్రబాబు పచ్చజెండా ఊపారు. రాజధానిలో గత ఐదేళ్లూ నిలిచిపోయిన గెజిటెడ్ ఆఫీసర్స్ టైప్-1, టైప్-2, క్లాస్-4 ఉద్యోగుల అపార్ట్‌మెంట్స్ నిర్మాణ పనుల పూర్తికి రూ.594.54 కోట్లు ఖర్చు చేసేందుకు సీఆర్‌డీఏ అథారిటీ సమ్మతి తెలిపింది. అక్కడ తాగునీటి సదుపాయం, రోడ్లు, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, బిల్డింగ్ సెక్యూరిటీ, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, ల్యాండ్ స్కేపింగ్ వంటి పనులను రూ.226.26 కోట్లతో చేపట్టాలని నిర్ణయించింది. నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల భవనాలకు సంబంధించిన బ్యాలెన్స్ పనులను రూ. 607.50 కోట్ల ప్రపంచ బ్యాంకు, ఏడీబీ నిధులతో చేపట్టనున్నారు. అఖిల భారత సర్వీసు అ?ధికారులు, ముఖ్య కార్యదర్శులకు సంబంధించిన 111 బంగళాల పెండింగ్ పనులను రూ.516.6 కోట్ల వ్యయంతో చేయనున్నారు. ఎల్‌పీఎస్ ఇన్‌ఫ్రా పనులను రూ. 3859.66 కోట్ల వ్యయంతో చేపట్టేందుకు సీఆర్‌డీఏ అథారిటీ ఆమోదించింది.

### హ్యాపీనెస్ట్ నష్టాలు భరించనున్న సర్కారు..

అమరావతిలో ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న హ్యాపీనెస్ట్ ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనా వ్యయం రూ.984.10 కోట్లకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది. కొత్తగా టెండర్లు పిలిచేందుకు కూడా సమ్మతించింది. వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల జరిగిన ఆలస్యం కారణంగా లబ్ధిదారులు నష్టపోయిన వడ్డీ, ప్రాజెక్టు ఆలస్యం వల్ల జరిగిన నష్టం మొత్తం రూ.270.71 కోట్లను ప్రభుత్వమే భరించాలని నిర్ణయం తీసుకుంది. హ్యాపీనెస్ట్ ప్రాజెక్టును 20,89,260 చదరపు అడుగుల విస్తీర్ణంలో మొత్తం 1,200 ఫ్లాట్లతో కూడిన పన్నెండు జీప్లస్18 టవర్లను చేపట్టనున్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టుగా సీఆర్డీఏ ఈ టౌన్‌షిప్ నిర్మాణాన్ని చేపట్టింది. అప్పట్లో 2018-19 అంచనాల ప్రకారం రూ. 720.5 కోట్లకు ఆమోదం తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్వీర్యం చేసింది. పనులు చేపట్టకపోవటం వల్ల ప్రస్తుతం సవరించిన అంచనాల కారణంగా రూ.984.10 కోట్ల వ్యయంతో చేపట్టాల్సి వస్తోంది. అలాగే ప్రపంచబ్యాంకు ఏడీబీ నిధులతో అమరావతిలో వరద నివారణ పనులను మూడు ప్యాకేజీలుగా చేపట్టనున్నారు. ప్యాకేజీ-1 పనులను రూ.580.74 కోట్లు, ప్యాకేజీ-2 రూ.386.95 కోట్లు, ప్యాకేజీ-3కి రూ.608.26 కోట్లు.. మొత్తం రూ.1,585.95 కోట్లు ఖర్చు చేయనున్నారు. వీటన్నింటి కోసం ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌ను (పీఎంసీ) ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. రాజధాని అమరావతి నిర్మాణ పనులను మూడేళ్లలో పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ పదే పదే చెబుతున్నారు. ఆ దిశగానే ఆయా పనుల్లో వేగం పెంచారు. నిరంతరం వాటిని పర్యవేక్షిస్తున్నారు.

### వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో భారీగా పెరిగిన ఖర్చులు...

2014-19లో అమరావతిలో ప్రారంభించిన పనులు గత ప్రభుత్వం కొనసాగించకపోవడంతో ఆర్థికంగా చాలా భారం పడుతోంది.  పనులు ఆలస్యం కావడంతో రోడ్ల నిర్మాణానికి 25 నుంచి 28 శాతం రేట్లు పెరిగాయి. భవనాలకు 35 శాతం నుంచి 55 శాతం వరకు అంచనాలు పెరిగాయి. ఎస్‌ఓఆర్ రేట్లు 29 శాతం, జీఎస్టీ 6 శాతం పెరిగాయి. అన్నీ కలిపి సగటున 45 శాతం ధరలు పెరుగుతున్నాయి.









- కేవీరావును భయపెట్టి కాకినాడ సీపోర్టు స్వాహా
- సుబ్బారెడ్డి, అరబిందోను ముందుపెట్టి జగన్నాటకం
- వాటాలు రాసేసి ప్రాణభయంతో మూడేళ్లపాటు అమెరికాలోనే తలదాచుకున్న కేవీరావు
- కూటమి సర్కారు వచ్చాక ఈ దారుణం వెలుగులోకి
- ఈడీ రంగంలోకి దిగడంతో జగన ముఠా రివర్స్‌గేర్
- కాకినాడ పోర్టు వాటాలను కేవీరావుకు తిరిగిచ్చేసిన అరబిందో...

# బరి తెగించారు.. భయపడ్డారు!

అధికారం అండతో అరాచకం.. వ్యవస్థలను అడ్డంపెట్టుకుని విచ్చలవిడితనం.. కన్నేసిన ప్రతిదీ కబ్జా చేసేసిన నిరంకుశత్వం.. అందుకోసం ఎంతకైనా బరితెగింపు.. కాదంటే చంపేయడానికీ వెనుకాడని క్రౌర్యం. అచ్చం ఇవన్నీ కాకినాడ సీపోర్టును జేబులో వేసుకోవడానికి అప్పటి సీఎం జగన ఆడిన జగన్నాటకం.. పథకం ప్రకారం.. పక్కా స్కెచతో ప్రభుత్వ వ్యవస్థలను వాడుకుంటూ.. అటు బెదిరించడానికి ప్రైవేటు వ్యక్తులను ప్రభుత్వ పదవుల్లో కూర్చోబెట్టి మరీ కాకినాడ సీపోర్టు వాటాలను దాని చైర్మన్ కర్నాటి వెంకటేశ్వరరావు (కేవీరావు) నుంచి రాయించేసుకున్న వైనమిది. కాకినాడ సీపోర్టు(డీప్‌వాటర్‌పోర్టు)లో కేవీరావుకు ఉన్న 41.12 శాతం వాటాను గన పెట్టి జగన రాయించేసుకున్న ఘటనలో విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. చెన్నై ఆడిటింగ్ కంపెనీ పీకేఎఫ్ శ్రీధర్ అండ్ సంతానం ఆడిట్ కంపెనీని రంగంలోకి దించి రాష్ట్రప్రభుత్వానికి కేవీరావు నిర్వహణలో ఉన్న సీపోర్టు రూ.994 కోట్లు ఎగ్గొట్టినట్లు తప్పుడు నివేదికలు సృష్టించి దాన్ని అడ్డంపెట్టుకుని రూ.2,500 కోట్ల విలువైన షేర్లను కేవలం 494 కోట్లు ఇచ్చి అరబిందో పేరుపై వైవీ సుబ్బారెడ్డి కొడుకు విక్రాంతరెడ్డి, విజయసాయిరెడ్డి ద్వారా రాయించేసుకున్న జగన.. అంతకుముందు వాటాలను వశం చేసుకోవడానికి, ఆడిటింగ్ కంపెనీకి కావాల్సిన సమాచారాన్ని సేకరించడానికి ఏకంగా రాష్ట్ర విజిలెన్స విభాగాన్ని వాడుకున్నారు. 2020 జనవరిలో దానిని రంగంలోకి దించారు. అమరావతి, విశాఖ నుంచి ఎంపిక చేసిన కొందరు పోలీసు అధికారులతో కూడిన విజిలెన్స అధికారులను కాకినాడ సీపోర్టుకు పంపించారు. వీరంతా 40 రోజులు సీపోర్టులోనే మకాం వేశారు. మొత్తం వ్యాపార లావాదేవీలు, కార్గో వ్యవహారాలు, రాష్ట్రప్రభుత్వానికి చెల్లించిన, చెల్లించాల్సిన నిబంధనలకు సంబంధించిన సమాచారం నేరుగా పోర్టు కార్యాలయ సీఈవోపై ఒత్తిడి తెచ్చి అడిగారు. దీనికి కేవీరావు అభ్యంతరం చెప్పారు. విజిలెన్స అధికారులకు సీపోర్టు డాక్యుమెంట్లతో పనేంటని అభ్యంతరం వ్యక్తం చేశారు. అసలు విజిలెన్స అధికారులకు సంబంధం ఏంటని నిలదీశారు. రాతపూర్వకంగా లేఖ ఇస్తే చూస్తామన్నారు. లేఖ రాసి డాక్యుమెంట్లు తీసుకుంటే దొరికిపోతామని విజిలెన్స అధికారులు భయపడ్డారు. పైగా ఏ ఫిర్యాదు లేకుండా, ప్రభుత్వం అధికారికంగా విచారణకు ఆదేశించకుండా రంగంలోకి దిగితే చిక్కులు వస్తాయని జగన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన తన చిన్నాన్న వైవీ సుబ్బారెడ్డి తనయుడు విక్రాంతరెడ్డికి బాధ్యత అప్పగించారు. అప్పటికప్పుడు పోర్టులపై పర్యవేక్షణ కలిగిన రాష్ట్రప్రభుత్వ విభాగమైన ఏపీ మారిటైం బోర్డును రంగంలోకి దించారు. దీని ద్వారా అధికారికంగా తమకు కావాల్సిన డాక్యుమెంట్‌లను సేకరించాలని నిర్ణయించారు. సీఈవో అనుకూల వ్యక్తి అయితేనే అనుకున్న పనిఅవుతుందని భావించి అప్పటికప్పుడు ప్రభుత్వ అధికారిని కాకుండా చెన్నైకు చెందిన కె.మురళీధరన అనే ప్రైవేటు వ్యక్తిని తీసుకువచ్చి 2020లో ఏకంగా సీఈవో సీట్లో కూర్చోబెట్టేశారు. పైగా ఆయన విక్రాంతరెడ్డికి అత్యంత సన్నిహితుడు. సదరు మురళీధరన సీఈవో బాధ్యతలు తీసుకుని కేఎస్‌పీఎల్‌ను అడిగిన డాక్యుమెంట్లు ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం తరఫున ఆదేశించారు. వీటిని పోర్టులోనే 40రోజులు మకాం వేసిన విజిలెన్స అధికారులకు పంపించారు. ఇలా 7వేల డాక్యుమెంట్లను కేవీరావు నిర్వహణలో ఉన్న పోర్టు నుంచి విజిలెన్స సేకరించింది. దీనిపై పూర్తిగా అధ్యయనం చేసి అందులో లోపాలను గుర్తించి, దొంగ నివేదికలను సృష్టించి అప్పుడు వీటన్నింటిని మూటలు కట్టి చెన్నై నుంచి పిలిపించిన సంతానం ఆడిటింగ్ కంపెనీ చేతిలో విక్రాంతరెడ్డి ఉంచారు. వీటి ఆధారంగా పోర్టులో ఆడిటింగ్ కంపెనీ మకాం వేసి కేవీరావు రూ.994 కోట్లు ప్రభుత్వానికి ఎగ్గొట్టారనే నివేదికను తయారు చేసి జగనకు అందించింది.







### భయపడి అమెరికాకు కేవీరావు..

రూ.994 కోట్ల మోసం పేరుతో జగన ఆదేశాలతో కేవీరావును విక్రాంతరెడ్డి బెదిరించడం మొదలుపెట్టారు. పోర్టులో 41.12 శాతం వాటా వదిలేసుకుంటావా.. లేదంటే అరెస్టయి జీవితాంతం జైల్లోనే మగ్గుతావా అని బెదిరించారు. పిలిపించి సంతకాల కోసం హెచ్చరించారు. గనతో బెదిరించారు. భయపడిన రావు అమెరికా పారిపోయారు. అక్కడ ఆయనకు సొంత నివాసం ఉండడంతో కొంతకాలం ఉండిపోయారు. ఇక్కడకు వస్తావా.. లేదంటే సంతకాలకు అమెరికాకు రావాలా అంటూ విక్రాంతరెడ్డి బెదిరించారు. పైగా కేవీరావు ఇద్దరు కుమార్తెలు ఇక్కడే ఉండడం, వారికి వివాహాలు చేయాల్సి ఉండడంతో భయపడి వచ్చి సంతకాలు చేసేశారు. సీపోర్టులో వాటాతోపాటు సెజ్‌లో వాటాలు కూడా రాసిచ్చేస్తున్నట్లు సంతకాలు చేయించుకున్నారు. పోర్టులో రూ.2,500 కోట్ల విలువైన వాటాకు రూ.494 కోట్లు, సెజ్‌లో రూ.1,104 కోట్ల షేర్లకు రూ.12 కోట్లే ధర కట్టారు. అడ్వాన్స కింద ఇస్తానన్న రూ.100 కోట్లు ఇచ్చినట్లు చూపించి ఆ డబ్బు వేరొకరికి సర్దుబాటు చేయాలని బెదిరించారు. వెంటాడారు. దీంతో ప్రాణభయంతో కేవీరావు అమెరికా వెళ్లిపోయి మూడేళ్లు అక్కడే తలదాచుకున్నారు. చంద్రబాబు మళ్లీ సీఎం అయ్యాక రాష్ట్రానికి వచ్చారు. తనకు జరిగిన అన్యాయంపై సీఐడీకి ఫిర్యాదు చేశారు. సీఐడీ కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించింది. తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా రంగంలోకి దిగి విక్రాంతరెడ్డి, విజయసాయిరెడ్డిలను పిలిపించి గంటలపాటు ప్రశ్నించింది. కేఎస్‌పీఎల్‌లో వాటా కొట్టేయడానికి విజిలెన్స అధికారులను అడ్డంపెట్టుకున్న జగన.. అప్పుడు పోర్టు






డాక్యుమెంట్లు రాబట్టడానికి మారిటైం బోర్డు సీఈవోగా నియమించుకున్న మురళీధరనను ఏకంగా అరబిందో కంపెనీ కాకినాడ సెజ్‌లో కొత్తగా నిర్మిస్తోన్న కాకినాడ గేట్‌వే పోర్టు లిమిటెడ్(కేజీపీఎల్)కు డైరెక్టర్‌గా నియమించడం విశేషం. ప్రస్తుతం ఈయన ఈ పదవిలో కొనసాగుతుండడం జగన.. అరబిందోల బంధాన్ని బట్టబయలు చేస్తోంది. నాటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు, లోక్‌సభలో వైసీపీ నేత మిథున్‌రెడ్డి సైతం ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించారు.

### మనీలాండరింగ్‌పై ఈడీ దర్యాప్తు

కాకినాడ సీ పోర్టులో వాటాలు కొట్టేసిన కేసులో మనీ లాండరింగ్ కోణంపై ఈడీ దృష్టి సారించింది. వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంతరెడ్డిని పిలిపించి విచారించింది. ఈ కేసులో సీఐడీ నిందితులుగా చేర్చిన వారందరికీ ఈడీ నోటీసులు జారీచేసింది. విజయసాయిరెడ్డిని కూడా గంటలపాటు ప్రశ్నించింది. అనూహ్యంగా జగన్ అక్రమాస్తుల కేసు ప్రస్తావన తీసుకొచ్చింది. దీంతో ఆయన బెంబేలెత్తిపోయారు. ఈ వ్యవహారం ఎటు నుంచి ఎటు పోతుందోనని జగన్ అండ్ కో ఆందోళన చెందుతున్నారు. విక్రాంతరెడ్డిని విచారించిన సందర్భంగా.. ప్రధానంగా 'లావాదేవీ'లపై ఈడీ ఆరా తీసింది. డబ్బులు ఎలా వచ్చాయి.. ఎంత తరలించారు.. ఎవరికి లబ్ధి జరిగింది....అనే కోణంలో లోతుగా ఈడీ అధికారులు విక్రాంతను విచారించారు. గుచ్చి గుచ్చి లోతుగా ఆధారాలతో ప్రశ్నించారు. అయితే ఆయన డొంక తిరుగుడుగా సమాధానాలు చెప్పినట్లు సమాచారం.

### సీఐడీ, ఈడీ భయంతో డీల్ రివర్స్

పోర్టు వ్యవహారంపై సీఐడీతోపాటు ఈడీ కూడా రంగంలోకి దిగడంతో కొంప మునిగేటట్టు ఉందని భయపడ్డ అరబిందో సంస్థ.. కేవీ రావు నుంచి అప్పట్లో బలవంతంగా లాక్కున్న వాటాలను తిరిగి ఆయనకే అప్పగించింది. పైస్థాయి వ్యక్తులు కొందరు రంగంలోకి దిగి... ఇద్దరినీ కూర్చోబెట్టి కొత్త 'డీల్'కు ఒకే చెప్పించినట్టు సమాచచారం. అయితే.. 'కాకినాడ సెజ్ గురించి మరిచిపోండి. అది అరబిందోకే! పోర్టులో మీ నుంచి తీసుకున్న వాటాలు మీకే వచ్చేస్తాయి' అని డీల్ కుదిర్చినట్లు తెలిసింది. అందుకు ఒప్పుకోవడంతో.. అరబిందో పేరుతో ఉన్న 2.15 కోట్ల షేర్లు కేవీరావుకు బదిలీ అయిపోయాయి. దీనికి సంబంధించి అప్పట్లో తనకు చెల్లించిన డబ్బులను రావు అరబిందోకు తిరిగి ఇచ్చేసినట్లు తెలిసింది. సీపోర్టుకు స్టాక్ ఎక్స్ఛేంజీతో సంబంధం లేకపోవడంతో గుట్టు చప్పుడు కాకుండా ఈ వ్యవహారం సాగిపోయింది. కేవీరావు మాత్రం, సెజ్‌లో తన వాటాలను వదులుకునేది లేదంటున్నారు. ఏం జరుగుతుందో చూడాలి!!

## ఈ పోర్టే ఎందుకు?

కాకినాడ నగరానికి అనుకుని ఉన్న కాకినాడ సీపోర్టు(డీప్‌వాటర్‌పోర్టు) నుంచి విదేశాలకు రసాయనాలు, ఎరువులు, గ్రానైట్‌రాయి తదితర కార్గో విదేశాలకు ఎగుమతవుతుంది. ఇది పూర్తిగా సాంకేతికత కలిగిన ఆధునిక పోర్టు. ఇది 1999లో ప్రారంభమైంది. దీని ప్రారంభ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం సీపోర్టు యాజమాన్యంతో కన్సెషన్ ఒప్పందం కుదుర్చుకుంది. అందులోభాగంగా పోర్టులో నాలుగు బెర్తులను ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ మరియు మేనేజ్‌మెంట్ విధానం కింద కాకినాడ సీపోర్టు యాజమాన్యం నిర్వహించాలి. వచ్చే లాభాల్లో 22 శాతం వాటా రాష్ట్రప్రభుత్వానికి చెల్లించాలనేది నిబంధన. ఈనేపథ్యంలో గడచిన కొన్నేళ్లుగా కాకినాడ సీపోర్టు యాజమాన్యం ఈ పోర్టును నిర్వహిస్తోంది. ఈక్రమంలో నిర్వహణ భాగస్వామ్యం కింద కాకినాడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హెూల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్, కాన్‌సార్టియం పోర్టు ప్రైవేటు లిమిటెడ్,సౌత్ ఇండియా ఇన్‌ఫ్టాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కంపెనీ, వీఆర్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేటు లిమిటెడ్ తదితర సంస్థలన్నీ కన్సార్టియంగా ఏర్పడి మొదటినుంచీ ఈ పోర్టును నిర్వహిస్తున్నాయి. ఈ పోర్టు నిర్వహణ కన్సార్టియంలో అతి పెద్ద వాటాదారు కేవీ రావు. అత్యధికంగా ఈయనకు 41.12 శాతం వాటా కింద 2.15 కోట్ల షేర్లు ఉన్నాయి. అంటే కాకినాడ సీపోర్టు నిర్వహణలో అతిపెద్ద వాటాదారు హెూదాలో ఈయన సీఎండీగా కొనసాగుతున్నారు. అయితే ఈ కీలక పోర్టు కొన్నేళ్లుగా మంచి లాభాల్లో ఉంది. అందులోభాగంగా లాభాల్లో 22 శాతం వాటా కింద రాష్ట్రప్రభుత్వానికి ఈకన్సార్టియం ఏటా రూ.100 కోట్ల వరకు ఆదాయం చెల్లిస్తోంది. అయితే ఈ పోర్టు నిర్వహణ కింద వచ్చే లాభాల్లో కచ్చితంగా ఇంత మొత్తం ఏటా కేఎస్‌పీఎల్ చెల్లించితీరాలనే క్లాజులను వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో కన్సార్షియంకు అనుకూలంగా సవరించారు. అంతేకాకుండా వచ్చే యాభైఏళ్లపాటు సీపోర్టును కేవీరావు ఆధ్వర్యంలోని కన్సార్టియం ఆధీనంలోనే కొనసాగేలా ఆదేశాలు కూడా ఇచ్చారు. తద్వారా కాకినాడ సీపోర్టు నిర్వహణలో కేవీరావుకు మరింత ఆధిపత్యం దొరికింది. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత కాకినాడ సీపోర్టుపై జగన కన్ను పడింది. వాస్తవానికి తండ్రి అధికారంలో ఉన్న సమయంలోనే పోర్టు లావాదేవీలపై అనుపానులన్నీ తెలుసుకున్నారు. గద్దెనెక్కగానే హస్తగతం చేసుకున్నారు. కాకినాడ సెజ్‌లో వాటా అరబిందోకు అమ్మకపోతే భోగాపురం విమానాశ్రయ కాంట్రాక్టును రద్దు చేస్తామని జీఎమ్మార్‌ను కూడా బెదిరించారు. దీంతో చేసేదిలేక అయిష్టంగా సెజ్‌ను, అందులో పోర్టులో వాటాను అరబిందోకు జీఎమ్మార్ అమ్మాల్సి వచ్చింది. కాకినాడ సీపోర్టులో రెండు రోజుల కిందట 12 మందితో కూడిన సీఐడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. వాటాల బదిలీ ప్రక్రియలో విక్రాంతరెడ్డి ప్రమేయంపై ఆరా తీశారు. ఐదేళ్ల కార్గో లావాదేవీలు, పోర్టుకు వచ్చిన ఆదాయం.. అరబిందో చేతిలోకి వాటా వెళ్లిన తర్వాత జరిగిన పరిణామాలు, ఆ కంపెనీ తరఫున పని చేస్తున్న డైరెక్టర్లకు సంబంధించిన వివరాలు సేకరించారు. కీలక సమాచారాన్ని పెనడ్రైవ్‌లలో తీసుకున్నారు. 51 కీలక ఫైళ్లను గుర్తించి వాటన్నింటినీ స్వాధీనం చేసుకున్నారు. తర్వాత దర్యాప్తులో వేగం పెంచారు. ఆడిట్ నివేదికను రూపొందించిన పీకేఎఫ్ సంస్థ ప్రతినిధులు సుందర్, విశ్వనాథ్‌ను సీఐడీ విజయవాడ ప్రాంతీయ కార్యాలయంలో విచారించారు. వారి ప్రశ్నలకు ఆడిటింగ్ కంపెనీ ఉద్యోగులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. కాకినాడ సీపోర్టును లాక్కోవడంలో ప్రధాన అభియోగాలు ఎదుర్కొంటున్న అరబిందో ఫార్మా ప్రతినిధి పెనకా శరతచంద్రారెడ్డికి ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డికి పీకేఎఫ్ కంపెనీతో సత్సంబంధాలు ఉన్నాయి.



# ఫ్యాన్ వార్స్ ఎంత ప్రమాదకరమో చూశారా?

**సినీ అభిమానులు అంటే ఒకప్పుడు తమ హీరోను ఆరాధించడం, ఆ హీరో సినిమాలను భుజాలపై మోయడం.. వాటిని హిట్ చేయడానికి తమ వంతు ప్రయత్నం చేయడం.. ఇలాగే ఉండేది. కానీ ఇప్పుడు అవతలి హీరోలను సోషల్ మీడియాలో దూషించడం, కించపరచడం. వాళ్ల సినిమాల మీద నెగెటివిటీ స్ప్రెడ్ చేసి ఫ్లాప్ చేయడానికి తమ వంతు ప్రయత్నం చేయడం.. ఇలా ఉంది వరస. ఈ రోజుల్లో సోషల్ మీడియా పుణ్యమా అని ఆన్ లైన్ ఫ్యాన్ వార్స్ ఎంత తీవ్ర స్థాయికి చేరుకున్నాయో తెలిసిందే. రోజు రోజుకూ ఈ ట్రెండ్ తీవ్ర రూపం దాల్చుతోంది. సంక్రాంతి సినిమాల్లో ఒకటైన 'గేమ్ చేంజర్' మీద తీవ్ర స్థాయిలో జరిగిన విష ప్రచారం ఈ ట్రెండు ఎంత ప్రమాదకరమో తెలియజేసేదే.**

'గేమ్ చేంజర్' యుఎస్ షోలు పూర్తయ్యాయో లేదో 'డిజాస్టర్ గేమ్ చేంజర్' అంటూ హ్యాష్ ట్యాగ్ పెద్ద ఎత్తున ట్రెండ్ అయింది. టాక్ కొంచెం మిక్స్‌గా ఉన్నప్పటికీ మరీ డిజాస్టర్ అనదగ్గ సినిమా కాదిది. కానీ వరుసగా నెగెటివ్ హ్యాష్ ట్యాగ్స్ పెట్టి ట్రెండ్ చేశారు. తొలి రోజు కలెక్షన్ల పోస్టర్ బయటికి రాగానే అవి ఫేక్ కలెక్షన్లు అంటూ 'గ్లోబల్ ఫ్రాడ్ రామ్ చరణ్' అంటే హ్యాట్ ట్యాగ్‌ను వైరల్ చేశారు. మరోవైపు 'గేమ్ చేంజర్' రిలీజైన 24 గంటల లోపు మంచి క్వాలిటీతో పైరసీ ప్రింట్ బయటికి వచ్చేసింది. అది ఆన్ లైన్లో బాగా సర్క్యులేట్ అయింది. ఈ సినిమాపై సోషల్ మీడియాలో నెగెటివిటీ స్ప్రెడ్ చేయడంలో ప్రధానంగా జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్ అభిమానులు కీలక పాత్ర పోషించినట్లు ఆరోపణలు వచ్చాయి. పైరసీ ప్రింట్ బయటికి రావడం, స్ప్రెడ్ చేయడం తారక్ ఫ్యాన్స్ పనే అని కొందరు ప్రూఫ్స్ కూడా పెట్టారు.

ఐతే వీళ్లు ఇలా 'గేమ్ చేంజర్'ను టార్గెట్ చేయడానికి కారణం లేకపోలేదు. గత ఏడాది దేవర రిలీజైనపుడు, పుష్ప-2 వచ్చినపుడు దాని మీద మెగా ఫ్యాన్స్ విపరీతమైన నెగెటివ్ ప్రచారం ఆయా హీరోల అభిమానుల ఆరోపణ. ఈ రెండు సినిమాలు రిలీజైనపుడు ఒక వర్గం సోషల్ మీడియాలో డ్యూటీ ఎక్కి ఆ సినిమాల మీద ప్రతికూల ప్రచారం చేసిన మాట వాస్తవం. మెగా ఫ్యాన్స్ అంటే నందమూరి హీరోలను శత్రువులుగా చూస్తారు. కొన్ని కారణాల వల్ల వారిలో బన్నీ పట్ల కూడా వ్యతిరేకత నెలకొంది. ఈ నేపథ్యంలోనే వాళ్లు దేవర, పుష్ప-2 సినిమాల నెగెటివిటీ చూపించారు. ఐతే ఆ రెండు సినిమాలూ నెగెటివిటీని తట్టుకున్నాయి. అందుకు వాటిలోని బలమైన కంటెంట్ కారణం. కానీ 'గేమ్ చేంజర్' కంటెంట్ పరంగా వీక్ కావడంతో ఇప్పుడు తారక్, బన్నీ ఫ్యాన్స్ చేసిన ఎటాక్‌కు బలైపోయింది. ఈ సినిమా ఫ్లాప్ కావడంలో యాంటీ ఫ్యాన్స్ చేసిన దుష్ప్రచారం పాత్ర కచ్చితంగా ఉందనే చెప్పాలి. ఫ్యాన్ వార్స్ వల్ల సినిమాలకు ఎంత నష్టం జరుగుతుందో చెప్పడానికి ఇది ఉదాహరణ. ఇకనైనా ఈ ఒరవడికి తెరదించకపోతే కష్టం.





# మతి ఉండే చేస్తున్నారా?

**జోగి రమేశ్‌తో రాసుకుపూసుకు తిరుగుతున్న టీడీపీ నేతలు**
**కులం మాటున ఆయన్ను పార్టీలోకి తీసుకొచ్చే యత్నాలు**
**నూజివీడులో గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణకు జోగి హాజరు**
**ఊరేగింపుతో పాటు వేదికపైనా నాయకుల పక్కన తిష్ట**
**చంద్రబాబు ఇంటిపై దాడికి వెళ్లిన వ్యక్తితో నేతల చెట్టపట్టాల్‌పై సర్వత్రా విమర్శలు**
**గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి నిందితుడు అనగాని రవికీ ఆహ్వానం**

జగన్ అండ చూసుకుని రెచ్చిపోయిన నాయకుడాయన. ఏకంగా చంద్రబాబు ఇంటిపైనే దాడి చేసే దుస్సాహసానికి దిగారు. ఇందుకు జగన్ మెప్పు పొంది ఏకంగా మంత్రివర్గంలోనే చోటు సంపాదించారు. ఆ తర్వాత మరింత రెచ్చిపోయి చంద్రబాబును, లోకేశ్‌ను సభల్లో పచ్చిబూతులు తిడుతూ వచ్చారు. సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునేలా ఆయన మాట్లాడుతుంటే జగన్ చిరునవ్వులు చిందిస్తూ ప్రోత్సహించారు. అగ్రిగోల్డ్ భూములను కూడా జోగి స్వాహా చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చంద్రబాబుపై దాడి కేసులో ఆయనపై కేసు నమోదైంది. దీని నుంచి తప్పించుకోవడానికి ఆయన ఏకంగా టీడీపీలో చేరిపోవాలని నిర్ణయించుకున్నారు. అంతే టీడీపీలో తన కులానికి చెందిన సీనియర్ నేతలను దువ్వడం మొదలుపెట్టారు. అంతేకాదు.. ఎన్నికల ముందువరకు వైసీపీలోనే కొనసాగి.. ఆనక టీడీపీలో చేరి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి దక్కించుకున్న మంత్రి అండ కూడా సాధించారు. అతడి దౌర్జన్యాలను, దురాగతాలను మరచిన సదరు నేతలు అతడితో రాసుకుపూసుకు తిరగడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో నూజివీడులో గత నెల 15న దివంగత స్వాతంత్ర్య సమరయోధుడు గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపట్టారు. మంత్రి కొలుసు పార్థసారథి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, లచ్చన్న మనవరాలు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తదితరులతో కలిసి జోగి పాల్గొనడం ఆ పార్టీ శ్రేణులను విస్మయపరచింది. వాహనంపై నిలబడి జోగి ఊరేగింపులో పాల్గొనడమే గాక వేదికపై కూడా వారి సరసన కూర్చున్నారు. చంద్రబాబు నివాసంపై జరిగిన దాడి ఘటనలో ఆయనే ప్రధాన నిందితుడు. గన్నవరం ఎంపీపీ, వైసీపీ నేత అనగాని రవి కూడా ఈ కార్యక్రమానికి వచ్చారు. గన్నవరం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంపై దాడి చేసి దహనం చేసిన కేసులో ఈయన కీలక పాత్రధారి. ఇలాంటి వ్యక్తులను తమతోపాటు వేదికపై కూర్చోబెట్టుకోవడం ద్వారా టీడీపీ శ్రేణులకు ఎలాంటి సందేశం ఇస్తున్నారంటూ పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియాలో విరుచుకుపడ్డారు. బుద్ధి, జ్ఞానం ఉండే ఇలా చేస్తున్నారా అని ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. దీంతో టీడీపీ అధిష్ఠానం ఈ పరిణామాన్ని తీవ్రంగా పరిగణించింది. పార్టీ వర్గాలతో పాటు నిఘా వర్గాల నుంచీ సమాచారం సేకరించిన మంత్రి లోకేశ్.. కేంద్ర కార్యాలయ బాధ్యులతో మాట్లాడి ఏం జరిగిందో తెలుసుకున్నారు. టీడీపీ నేతలు జోగిని తమ మధ్య కూర్చోబెట్టుకుని కార్యక్రమం నడిపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే గౌతు శిరీష నుంచి వివరణ తీసుకోవాలని పార్టీ రాష్ట్ర కార్యాలయ బాధ్యులను ఆదేశించారు. అయితే జోగిని కొనకళ్ల నారాయణే ఆహ్వానించారని.. ఆయన్ను వివరణ అడగకపోవడంపై పార్టీ శ్రేణులు విస్మయం వ్యక్తంచేశాయి. ఓ సీనియర్ నేత బాహాటంగానే దీనిని ప్రశ్నించారు.

### పార్థసారథి క్షమాపణలు

నూజివీడు కార్యక్రమంపై వివాదం చెలరేగడంతో మంత్రి పార్థసారథి ఆ మర్నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి పార్టీ అధిష్ఠానానికి, కార్యకర్తలకు క్షమాపణ చెప్పారు. 'గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ పార్టీలకతీతంగా జరిగింది. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన గౌడ సామాజిక వర్గీయులందరూ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జోగి రమేశ్ రావడం యాదృచ్ఛికంగా జరిగింది. కూటమి నేతలెవరూ ఆయన్ను ఆహ్వానించ లేదు. ఆయన అక్కడకు వస్తారని ఎవరూ ఊహించలేదు. బలహీన వర్గాలకు చెందిన నన్ను మంత్రిని చేసిన ఘనత చంద్రబాబుది. ఆయన, లోకేశ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నాను. పార్టీ కార్యకర్తల మనోభావాలు దెబ్బతిని ఉంటే వారికి క్షమాపణ చెబుతున్నాను. మన్నించాలని ముఖ్యమంత్రికి కూడా విజ్ఞప్తి చేస్తున్నా. భవిష్యతలో ఇటువంటివి పునరావృతం కాకుండా అన్ని విధాలుగా జాగ్రత్తలు తీసుకుంటాం' అని పేర్కొన్నారు. అటు గౌతు శిరీష కూడా ఈ ఘటనపై వివరణ ఇచ్చారు. తన తాతగారి విగ్రహావిష్కరణకు ఎవరెవరు వస్తున్నారో ముందుగా తనకు తెలియకపోవడం వల్ల ఈ పొరపాటు జరిగిందన్నారు. అయితే వారికి తెలిసే ఇదంతా జరిగిందని టీడీపీ నేతలు దుయ్యబట్టారు.

గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ ఆహ్వాన పత్రికలో గౌరవ అతిథులుగా పేర్కొన్న వారిలో జోగి రమేశ్ పేరు ఉంది. అది చూసినప్పుడైనా టీడీపీ నేతలు చూసి అప్రమత్తం కావలసి ఉన్నా అలా చేయకపోవడాన్ని ఆ పార్టీ కార్యకర్తలు తప్పుబట్టారు. వాస్తవానికి మంత్రి పార్థసారథి, కొనకళ్ల నారాయణ సూచనల మేరకే జోగి పేరును ఆహ్వానపత్రికలో ముద్రించినట్లు సమాచారం. ఇది తెలుసుకోకుండా కార్యక్రమానికి వెళ్లామని చెప్పడం కేవలం తప్పించుకునే ప్రయత్నమని టీడీపీ శ్రేణులు ధ్వజమెత్తాయి.

### విగ్రహావిష్కరణకు ముందు నూజివీడు వైసీపీ నేత ఇంట్లో భేటీ

నూజివీడులో జరిగిన గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం టీడీపీలో పెనుతుఫాను రేపింది. ఈ ఘటన జోగి రమేశ్‌ను టీడీపీలోకి తీసుకొచ్చే ప్రయత్నంగానే ఉందంటూ టీడీపీ మద్దతుదారులు సామాజిక మాధ్యమాల్లో దుమ్మెత్తిపోశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో అధికశాతం వైసీపీ నాయకులు కావడమే దీనికి కారణం. చంద్రబాబు ఇంటిపై దాడికి వెళ్లిన జోగి రమేశ్‌తోపాటు గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి చేసి దహనం చేసిన ఘటనలో కీలక సూత్రధారి వైసీపీ నేత వల్లభనేని వంశీ ముఖ్య అనుచరుడు అనగాని రవి, ఎన్నికలకు ముందు జనసేన జెండాపై మూత్రం పోసి జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై బూతులతో విరుచుకుపడిన ఆగిరిపల్లి మండల వైసీపీ నాయకుడు బెజవాడ హర్ష, నూజివీడు మండలంలో టీడీపీని నామరూపాలు లేకుండా చేస్తానంటూ ప్రగల్భాలు పలికి టీడీపీ నాయకులను దొంగ కేసులతో వేధించిన నూజివీడు వైసీపీ నేత ఆరేపల్లి రాంబాబు.. ఇలా వేదికపై ఉన్నవారంతా కరుడుగట్టిన వైసీపీ నాయకులే. పైగా వేదికపై నుంచి జోగి రమేశ్ ప్రసంగిస్తూ వైఎస్ రాజశేఖర్ రెడ్డిని పొగడ్తలతో ముంచెత్తడం టీడీపీ నాయకులను తీవ్ర అసహనానికి గురి చేసింది. పైగా విగ్రహావిష్కరణకు ముందు నూజివీడు వైసీపీ నేత మారగాని నారాయణ ఇంట్లో గౌతు శిరీషతోపాటు కొనకళ్ల నారాయణ, కొనకళ్ల బుల్లయ్య.. జోగి రమేశ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జోగి తనయుడిపై ఉన్న అగ్రి గోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ కేసు చర్చకు వచ్చినట్లు సమాచారం. కేసుల రగడ నుంచి తనను బయటవేయాలని ఆయన టీడీపీ నేతలను కోరినట్లు సమాచారం. నేతలంతా హర్ష ఇంట్లోనే భోజనాలు చేశారు. ఈ వ్యవహారం అటు తిరిగీ ఇటు తిరిగీ తనకు చుట్టుకోవడంతో రెండ్రోజుల తర్వాత కొనకళ్ల స్పందించారు.


గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ సభకు జోగి రమేశ్ హాజరవుతారని తనకు తెలియదన్నారు. కార్యక్రమానికి అంతరాయం కలుగకూడదనే భావంతో చివరి వరకు అక్కడే ఉన్నానని చెప్పారు. సామాజిక న్యాయం కోసం పోరాటం చేసిన గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కమిటీ ప్రతినిధులు ఆహ్వానిస్తే తనతో పాటు మంత్రి మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే గౌతు శిరీష, మరికొందరు గౌడ సంఘ నాయకులం వెళ్లామన్నారు. తమ అధినేత చంద్రబాబు ఇంటిపైకి దాడికి వెళ్లిన జోగి సభలో ఉంటే తానెలా వెళ్లగలనని ప్రశ్నించారు. ఈ ఘటన ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదని వివరణ ఇచ్చారు. అయినా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తపడతామన్నారు. టీడీపీ శ్రేణులు అర్థం చేసుకోవాలని కోరారు. తనకు, జోగికి ఏ విధమైన సంబంధాలూ లేవని చెప్పారు.

### బాబుపై యనమలాస్త్రం

కూటమి ప్రభుత్వంలో తనకు మంత్రి పదవి గానీ, ఇతరత్రా నామినేటెడ్ పదవులేమీ దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్న మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు బీసీ అస్త్రం తెరపైకి తెచ్చారు. కాకినాడ పోర్టు అధినేత కేవీరావుపై ఆరోపణలు గుప్పించారు. కాకినాడ సెజ్‌లో బీసీ రైతులకు ఆయన, దివీస్ లేబొరేటరీస్ అన్యాయం చేశాయంటూ సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. దీనిపై టీడీపీ వర్గాల్లో కలకలం రేగింది. చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడిగా ఉన్న వ్యక్తి.. వైసీపీకి వంత పాడడంపై తీవ్ర స్థాయిలో విమర్శలు రేగాయి. పైగా కేవీరావు పేరుకు చౌదరి అని తగిలించడం ద్వారా కులచిచ్చు పెట్టాలని చూశారని.. పదవుల కోసమే ఆయన బీసీ అస్త్రాన్ని వాడుతున్నారని పార్టీ నేతలు విరుచుకుపడ్డారు. ఆయన కుమార్తె దివ్య తుని ఎమ్మెల్యేగా ఉన్నారని.. ఆయన అల్లుడు పుట్టా మహేశ్‌ను చంద్రబాబు ఏలూరు ఎంపీని చేశారని, ఆయన వియ్యంకుడు పుట్టా సుధాకర్ యాదవ్‌ను మైదుకూరు ఎమ్మెల్యేను చేశారని గుర్తుచేశారు. చంద్రబాబు వల్లే ఆయన 1995ు99 నడుమ ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా, 1999–2004 మధ్య ఆర్థిక మంత్రిగా.. మళ్లీ 2014–19 మధ్య కూడా అదే పదవి చేపట్టారని.. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినా ఆయన్ను శాసనమండలికి పంపారని.. అయినా ఇంకా పదవుల కోసం వెంపర్లాడుతున్నారని ధ్వజమెత్తారు. వాస్తవానికి ఎమ్మెల్సీగా ఆయన పదవీకాలం త్వరలో ముగియనుంది. ఇటీవలి రాజ్యసభ ఎన్నికల్లో తనకు టికెట్ లభిస్తుందని ఆశించారు. కనీసం మరోసారి ఎమ్మెల్సీ ఇస్తామన్న హామీ రాకపోవడంతోనే ఆయన లేఖాస్త్రం సంధించినట్లు టీడీపీ సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు. ఈ పరిణామాన్ని చంద్రబాబు కూడా తీవ్రంగానే పరిగణించారని తెలిసింది. గత నెల 17న ఆయన్ను తన వద్దకు పిలిపించి మాట్లాడారు. వారి మధ్య ఏం జరిగిందో తెలియదు గానీ.. కాకినాడ సెజ్ వల్ల రైతులు, మత్స్యకారులు పడుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని అధికారులను సీఎం ఆదేశించారని యనమల ఆ తర్వాత మీడియాకు చెప్పారు. అయితే ఆయన తీరు కారణంగా మళ్లీ ఎమ్మెల్సీ ఇవ్వడం కష్టమేనని కొందరు సీనియర్లు వ్యాఖ్యానిస్తున్నారు.


NTR TRUST
NTR
మీరు కొన్న టికెట్ ధరలో
ప్రతి రూపాయి ప్రజా సేవకే.
PRO
తలసేమియా బాధితులను మద్దతుగా
ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రముఖ
సంగీత దర్శకులు ఎస్.ఎస్ తమన్ గారి " యుఫోరియా మ్యూజికల్ నైట్ "
వేదిక : ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియం, విజయవాడ.
ఇప్పుడే మీ టిక్కెట్లను బుక్ మై షో బుక్ చేసుకోండి.
shreyas Live
15TH FEB 2025
EVENT BY Shreyas Media
•India •USA •Canada •UAE
Chamarapaku Divakar Reddy
Chairman, Dollars Group

నమస్తే ఆంధ్ర.కామ్
VOICE OF TELUGU PEOPLE
NAMASTEANDHRA.COM
FOR THE STATE # OF THE STATE # BY THE STATE
JAN 2025



# నవ్యాంధ్రకు రారండి

- రాష్ట్రానికి భారీగా పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా
- దావోస్‌లో చంద్రబాబు, లోకేశ్ బృందం పర్యటన
- ప్రముఖ సంస్థల సీఈవోలు, అధిపతులతో భేటీలు
- ఏపీలో పెట్టుబడులకుగల అవకాశాలపై వివరణ
- సానుకూలంగా స్పందించిన పలు కంపెనీలు











ఐదేళ్ల రాక్షసపాలన చెర నుంచి బయటపడి.. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న నవ్యాంధ్రప్రదేశ్‌కు భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ బృందం దావోస్‌లో పర్యటించింది. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ నుంచి టాటా గ్రూపు చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ దాకా వివిధ సంస్థల సీఈవోలు, అధిపతులను కలిసి రాష్ట్రంలో పెట్టుబడులకు గల విస్తృత అవకాశాల గురించి వివరించింది. విశాలమైన తీర ప్రాంతం.. అద్భుతమైన నైపుణ్యాలు కలిగిన యువత.. ఇలా ఎన్నో సానుకూలతలు రాష్ట్రానికి ఉన్నాయని వెల్లడించింది. జనవరి20న స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ విమానాశ్రయంలో అడుగుపెట్టీ పెట్టగానే.. సీఎం చంద్రబాబు యథాప్రకారం తనదైన సహజశైలిలో పనిలో నిమగ్నమయ్యారు. ఆ ఎయిర్‌పోర్టును నిర్మించిన సంస్థ ప్రతినిధులను కలిసి.. ఏపీలోనూ అలాంటి విమానాశ్రయం నిర్మించాలని కోరారు. తమ ప్రభుత్వం అందించే రాయితీలు, అనుసరిస్తున్న పాలసీల గురించి వివరించారు. మంత్రి నారా లోకేశ్ కూడా.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని, మాన్యుఫ్యాక్చరింగ్, ఆర్ అండ్ డీ కేంద్రాలు, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ తదితర రంగాలకు సంబంధించిన ముఖ్యమైన పరికరాల తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని పారిశ్రామికవేత్తలను కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్ టెక్ రంగాల్లో అధునాతన ఆవిష్కరణల కోసం రాష్ట్రంలోని వర్సిటీలతో కలిసి పనిచేయాలని స్విస్ పరిశోధన సంస్థలకు ఆహ్వానం పలికారు. అలాగే.. జ్యూరిక్‌లో స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ స్ట్రాటజిక్ గ్లోబల్ ఎడ్వైజర్ ఫణి శ్రీపాద, ఆ సంస్థ ప్రతినిధులు మంత్రి లోకేశ్‌తో భేటీ అయ్యి ఏపీలో ప్రపంచస్థాయి గోల్ఫ్ సిటీ ఏర్పాటుపై చర్చించారు. వారి ప్రతిపాదనపై లోకేశ్ సానుకూలంగా స్పందించారు. దీనిపై పూర్తిస్థాయి బ్లూప్రింట్‌తో వస్తే 15రోజుల్లో అన్ని అనుమతులూ మంజూరుచేస్తామని తెలిపారు. ఆ తర్వాత దావోస్‌కు చేరుకున్నారు.
















# దావోస్‌లో వరుస భేటీలు..

దావోస్‌లో వరుసగా మూడురోజులపాటు జరిగిన పలు సమావేశాల్లో 15 మంది ప్రముఖ వాణిజ్య సంస్థల అధిపతులతో చంద్రబాబు, లోకేశ్ విశ్రాంతి లేకుండా పాల్గొన్నారు. గ్రీన్, క్లీన్ ఎనర్జీకి నవ్యాంధ్ర గమ్యస్థానంగా మారిందని పారిశ్రామివేత్తలకు తెలిపి వారి నుంచి సానుకూల స్పందన రాబట్టారు. ఓర్లికాన్, ఆంగ్స్ ఫిస్టర్, స్విస్ టెక్స్‌టైల్స్ యాజమాన్యాలతో చంద్రబాబు బృందం వరుస సమావేశాలు నిర్వహించింది. ఇక.. రాష్ట్రంలో పరిశోధన కేంద్రం, ఇన్నోవేషన్ హబ్‌లు, ఇంక్యుబేటర్ల ఏర్పాటుకు స్విస్‌మెన్ సంస్థ ముందుకొచ్చింది. అడ్వాన్స్‌డ్ కోటింగ్ సొల్యూషన్ సెంటర్, ఏఐ సెంటర్ల ఏర్పాటుకు ఓర్లికాన్ మొగ్గుచూపింది. ఇక.. రాష్ట్రంలో అత్యంత అధునాతన సీలింగ్ సొల్యూషన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా ఆంగ్స్ ఫిస్టర్ సంస్థను చంద్రబాబు కోరగా ఆ సంస్థ సానుకూలంగా స్పందించింది. రిసెర్చ్ టెక్స్‌టైల్ యూనిట్ ఏర్పాటుకు స్విస్ టెక్స్‌టైల్స్ కంపెనీ ముందుకొచ్చింది. ప్రపంచంలోనే అతి పెద్ద సముద్రయాన రంగ సంస్థ అయిన మార్స్క్ సంస్థ.. త్వరలోనే రాష్ట్రంల పర్యటనకు వస్తామని హామీ ఇచ్చింది. దక్షిణ కొరియాకు చెందిన ఎల్జీ కెమ్ సంస్థ తిరుపతి, విశాఖలో సెమికండక్టర్ యూనిట్ల స్థాపనపై ఆశావహ దృక్పథం కనబరిచింది. రాష్ట్రంలో పండ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజి డ్రింకింగ్ వాటర్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుపై కార్ల్స్‌బెర్గ్ గ్రూప్ ఆసక్తి వ్యక్తం చేసింది. ఇక.. గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌ను కలిసిన చంద్రబాబు అమరావతిలో గూగుల్ డిజైన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. రాష్ట్రాన్ని పెట్రోలియం హబ్‌గా మార్చే దిశలో భాగస్వాములమవుతామని పెట్రోనాస్ భరోసా ఇవ్వగా.. పెప్సికో ప్లాంట్ల ఏర్పాటుకు ఆ సంస్థ చైర్మన్ స్టీవెన్ కెహో సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇక.. అన్నింటికంటే ముఖ్యంగా.. ఆరోగ్య, విద్యారంగాల్లో కొత్త ఆవిష్కరణలకు ఏపీని కేంద్రంగా మార్చే అంశాన్ని పరిశీలించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌కు చంద్రబాబు

విజ్ఞప్తి చేశారు. అయితే.. సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్ డయాగ్నోస్టిక్స్, ఏఐ వర్సిటీ ఏర్పాటుకు బిల్‌గేట్స్ సమ్మతి తెలిపారు. హిందుస్థాన్ యూనీలీవర్, టాటా సన్స్ గ్రూప్ చంద్రశేఖరన్‌లతో కూడా చంద్రబాబు సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు.

























NTR TRUST
NTR FOUNDATION
EUPHORIA MUSICAL Night
15TH FEB 2025
VIJAYAWADA
Pioneer TEK Services
Tektra IT Services
"తలసేమియా" బాధితులకు మద్దతుగా
ఎన్టీ ఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
ప్రముఖ సంగీత దర్శకులు ఎస్.ఎస్ తమన్ గారి
"యుఫోరియా మ్యూజికల్ నైట్"
ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియం, విజయవాడ
ఇప్పుడే మీ టిక్కెట్లను బుక్ మై షో బుక్ చేసుకోండి.
15TH FEB 2025
shreyas Live
EVENT BY Shreyas Media
• India • USA • Canada • UAE

# కేటీఆర్ అరెస్టు తప్పదా?

ఆయన మెడకు చుట్టుకున్న ఈ-కార్ రేస్

విచారణకు ఇప్పటికే గవర్నర్ అనుమతి

దర్యాప్తు చేపట్టిన ఏసీబీ.. రంగంలోకి ఈడీ

కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు

సుప్రీంకోర్టులోనూ లభించని ఊరట

ఎట్టకేలకు ఈడీ ఎదుట హాజరు

విదేశీ కరెన్సీలో ఎందుకు చెల్లించారు?

ఆర్బీఐ అనుమతి తీసుకున్నారా?

మంత్రిగా ఉండి నిబంధనలను ఎలా ఉల్లంఘించారు?

దర్యాప్తు ఏజెన్సీ ప్రశ్నలతో మాజీ మంత్రి ఉక్కిరిబిక్కిరి

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌కు వరుస దెబ్బలు తగులుతున్నాయి. ఢిల్లీ మద్యం పాలసీ స్కాం కేసులో ఆయన కుమార్తె తీహార్ జైలుకు వెళ్లగా.. తాజాగా ఫార్ములా ఈ-కార్ రేసు వ్యవహారం ఆయన కుమారుడైన మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) మెడకు పూర్తిగా చుట్టుకుంది. కేటీఆర్‌ను విచారించేందుకు ఇప్పటికే గవర్నర్ అనుమతించడంతో.. దీనిపై ఏసీబీ విచారణకు రేవంతరెడ్డి సర్కారు ఆదేశించింది. దమ్ముంటే విచారణ జరపాలని సవాల్ విసిరిన కేటీఆర్‌కు న్యాయస్థానాల్లో కూడా ఊరట లభించలేదు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా రంగంలోకి దిగడంతో బీఆర్ఎస్ నేతలు హడలిపోతున్నారు. ఆయనను ఎక్కడ అరెస్టు చేస్తారోనని భయపడిపోతున్నారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దుచేయాలంటూ కేటీఆర్ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించగా.. కోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. ఈడీ, ఏసీబీ విచారణకు హాజరు కావలసిందేనని తేల్చిచెప్పింది. దీంతో ఆయన సుప్రీంకోర్టు తలుపుతట్టారు. అక్కడా ఎదురుదెబ్బే. హైకోర్టు ఆదేశాల్లో జోక్యం చేసుకోలేమని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. దీంతో కేటీఆర్ తన క్వాష్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. అంతకుముందు కేటీఆర్ తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13.1ఏ వర్తించదని, కేటీఆర్ ఒక్క రూపాయి అయినా తీసుకున్నారంటూ ఎవరూ ఆరోపించలేదని అన్నారు. ఏసీబీ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న అంశాలు విధానపరమైన లోపాలకు సంబంధించినవని వారు చెప్పారు. ఇది పూర్తిగా రాజకీయంగా కక్షసాధింపు కేసుగా అభివర్ణించారు. ఫార్ములా-ఈ రేసుల ద్వారా రాష్ట్ర గత ఏడాది రూ.700 కోట్లు ఆర్జించినట్లు తెలిపారు. ఈ రేసులను కొనసాగించేందుకే కేటీఆర్ ప్రయత్నించారని చెప్పారు. అయితే విచారణ జరుగుతున్న ఈ దశలో కోర్టు జోక్యం చేసుకోవడం సరికాదని తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీ అన్నారు. ఈ అభిప్రాయంతో సుప్రీంకోర్టు కూడా ఏకీభవించింది. అసలు అధికారులు అవినీతికి పాల్పడరంటే నమ్మే పరిస్థితి ఉందా అని న్యాయమూర్తి జస్టిస్ బేలా త్రివేది వ్యాఖ్యానించారు.

### ఈడీ ఉచ్చులో..

కేంద్రం చేతిలోని ఈడీ కూడా కేటీఆర్‌కు ఉచ్చుబిగిస్తోంది. జనవరి 16న ఆయన్ను విచారణకు పిలిచి ప్రశ్నల వర్షం కురిపించింది. 'విదేశీ సంస్థ అయిన ఫార్ములా-ఈ ఆపరేషన్స (ఎఫ్ఈఓ)కు రూ.45.71 కోట్లకు సమానమైన మొత్తాన్ని విదేశీ కరెన్సీలో ఎందుకు చెల్లించారు? రిజర్వ్‌బ్యాంకు అనుమతి తీసుకున్నారా? విదేశీ కరెన్సీ నిధుల చెల్లింపులో పాటించాల్సిన నిబంధనలను మీరు ఎందుకు



అనుసరించలేదు' అని ఈడీ అధికారులు ఆయన్ను అడిగారు. నాడు పురపాలకశాఖ మంత్రి హోదాలో మీరు చెబితేనే హెచఎండీఏ నుంచి డబ్బును ఎఫ్ఈఓకు విడుదల చేశామని అధికారులంటున్నారని.. అలాంటి ఆదేశాలు ఎందుకిచ్చారని ప్రశ్నించారు. దాదాపు ఏడున్నర గంటలపాటు ఆయన్ను విచారించారు. సుమారు 40 ప్రశ్నలను సంధించారు. '2022 అక్టోబరు 25న జరిగిన త్రైపాక్షిక ఒప్పందం ప్రకారం ప్రమోటర్ కంపెనీ అయిన ఏస్ నెక్ట్సజెన.. అన్ని సీజన్లకు ఫీజు చెల్లించాల్సి ఉండగా, మీరెందుకు 2023లో కొత్త ఆదేశాలు ఇచ్చారు? హెచఎండీఏ జనరల్ నిధుల నుంచి రెండు ఇన్వాయిసలకు సంబంధించిన మొత్తాన్ని క్లియర్ చేస్తూ ప్రొసీడింగ్ ఉత్తర్వులు ఇచ్చిన నాటి చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన రెడ్డి.. మీ నుంచి వచ్చిన ఆదేశాలనే అమలు చేశానని చెప్పారు కదా' అని ఈడీ అధికారులు ప్రశ్నించగా.. అదంతా అధికారులే చూసుకున్నారని కేటీఆర్ చెప్పినట్లు సమాచారం. ఆనాటి లావాదేవీలకు సంబంధించిన సొమ్ము ఎక్కడికీ పోలేదని, ఎఫ్ఈఓ వద్ద భద్రంగా ఉందని.. రాష్ట్ర ప్రభుత్వం ఆ సొమ్ము తీసుకోకుండా, కక్షసాధింపు కోసమే తనపై కేసు పెట్టిందని కేటీఆర్ ఆరోపించినట్లు తెలిసింది. పుర పాలక శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి అర్వింద్‌కుమార్, హెచఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఆయన్ను ప్రశ్నించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. నిధుల బదిలీకి సంబంధించి నాడు మంత్రి హోదాలో కేటీఆర్ ఇచ్చిన ఉత్తర్వుల ప్రతులను ఆయనకు చూపించి మరీ ప్రశ్నించినట్లు తెలుస్తోంది.

### ఈడీకి డాక్యుమెంట్లు ఇచ్చిన కేటీఆర్

ఈడీ విచారణకు హజరైన కేటీఆర్ అక్కడి అధికారులకు రెండు డాక్యుమెంట్లను ఇచ్చి రసీదు తీసుకున్నట్లు సమాచారం. ఫార్ములా-ఈ కారు రేసుకు సంబంధించి నీల్సన సంస్థ రూపొందించిన నివేదికతోపాటు తెలంగాణ ఈవీ పాలసీ-2020కి సంబంధించిన డాక్యుమెంట్లను ఈడీ అధికారులకు కేటీఆర్ అందజేసినట్లు తెలిసింది. వ్యక్తిగత బ్యాంకు అకౌంట్, ఆస్తులకు సంబంధించిన వివరాలను ఈడీ అధికారులు అడగ్గా, త్వరలోనే ఆ వివరాలను అందచేస్తానని కేటీఆర్ చెప్పారని సమాచారం.

### ఇదీ అసలు కేసు..

కేటీఆర్ తదితరులపై ఏసీబీ గత నెలలో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన నేపథ్యంలో, ఆ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ అధికారులు ఎనఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేశారు. కేటీఆర్ తదితరులపై మనీలాండరింగ్ నిరోధక చట్టం, విదేశీ మారకద్రవ్యం నిర్వహణ చట్టం (ఫెమా) కింద ఈడీ అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. హెచఎండీఏ జనరల్ ఖాతా నుంచి విదేశీ కంపెనీ ఎఫ్ఈఓకు రెండు విడతలుగా రూ.45.71 కోట్ల మొత్తాన్ని విదే శీ కరెన్సీ (బ్రిటన పౌండ్ల) రూపంలో చెల్లించారు. విదేశీ కరెన్సీలో చెల్లింపులు చేయడం వల్ల ఆదాయపుపన్నుకు అదనంగా రూ.8.1 కోట్లు హెచఏండీఏ చెల్లించాల్సి వచ్చింది. ఇతరత్రా వ్యయాలను కూడా పరిగణిస్తే.. మొత్తంగా, కేటీఆర్ తదితరులు తీసుకున్న నిర్ణయం వల్ల హెచఎండీఏ నుంచి రూ.56 కోట్ల నిధులు దుర్వినియోగమయ్యాయని కేసు నమోదైంది. త్వరలోనే ఏసీబీ ముందు కేటీఆర్ హాజరయ్యే అవకాశాలున్నాయి. కాగా ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ అధికారులు ఎనఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేశారు. కేటీఆర్ తదితరులపై ప్రివెన్షన ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ)తోపాటు ఫారిన ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఫెమా) కింద ఈడీ అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. హెచఎండీఏ జనరల్ ఖాతా నుంచి విదేశీ కంపెనీ అయిన ఫార్ములా-ఈ ఆపరేషన్స (ఎఫ్ఈవో)కు రెండు విడతలుగా దాదాపు రూ.46 కోట్లను విదే శీ కరెన్సీ రూపంలో చెల్లించడంపై ఈ దర్యాప్తు జరుగుతోంది. ఈ చెల్లింపులకు సంబంధించిన ఇన్వాయిస్‌లు ఎఫ్ఈవో నుంచి అందిన తర్వాత అర్వింద్‌కుమార్, కేటీఆర్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు తాను ప్రొసీడింగ్ ఆర్డర్ ఇచ్చానని బీఎల్ఎన రెడ్డి ఇప్పటికే ఈడీ విచారణలో అంగీకరించినట్లు తెలుస్తోంది. అయితే ఏదైనా విదేశీ కంపెనీకి విదేశీ కరెన్సీలో డబ్బు పంపించాలన్నప్పుడు రిజర్వ్ బ్యాంకు నుంచి అనుమతి పొందాల్సి ఉంటుంది. కానీ, ఇలాంటి అనుమతులేవీ పొందకుండా, క్యాబినెట్ నుంచి, ఆర్థికశాఖ నుంచి అనుమతులు లేకుండా నిధుల బదిలీ జరిగిందనే విషయంలో ఎవరె వరి పాత్ర ఎంత అనే కోణంలో ఈడీ అధికారులు ఇప్పటికే ఒక అవగాహనకు వచ్చినట్లు సమాచారం.








**'తానా' సంస్థకు సంబంధించి గత 6 సంవత్సరాల వ్యవహారలన్నింటిపై అమెరికా అత్యున్నత సంస్థ ఎఫ్‌బీఐ విచారణ చేస్తున్న కారణంగా సంస్థ భవితవ్యంపై ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో 'తానా' శ్రేయోభిలాషియైన 'నమస్తే ఆంధ్ర' నుంచి వివరణాత్మక వ్యాసం..**

# తుఫాను లో చిక్కిన 'తానా'!

## సురక్షితంగా తీరానికి చేరేనా?

అనేక దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా సుప్రసిద్ధమైన **'తానా'** సంస్థ అమెరికా తెలుగువారి **'గుండె చప్పుడు'**గా మారిన సంగతి.. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిరాఘాటంగా కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. **'తానా టీం స్క్వేర్'** ద్వారా ఎవరికి ఏ ఆపద వచ్చినా, కులమతాలకు అతీతంగా **'నేనున్నానం'**టూ ముందుకు వచ్చే **'తానా'** ఎవరూ ఊహించని విధంగా తనంత తానే **'విపత్తు'** లో ఇరుక్కోవడం అత్యంత బాధాకరం. ఇటీవలి కాలంలో ఒక్కొక్కటిగా బయటపడుతూ ఉన్న వివిధ సమస్యలు ఒక్కసారిగా కలబడి **'ఇంతింతై వటుడింతై'** అన్నట్లుగా సంస్థ భవితవ్యానికి సవాలుగా పరిణమించాయి. గత కొద్ది సంవత్సరాలుగా వివిధ వర్గాలు, వ్యక్తుల మధ్య మెల్లగా మొదలైన ఆధిపత్య పోరాటాలు, అధికార మార్పిడులు క్రమక్రమంగా వ్యక్తిగత స్పర్థలు, వివాదాలుగా మారుతూ **'చినికి చినికి గాలి వాన'** స్థాయి నుంచి **'పెను తుఫాను'**గా మారి పరస్పర సహకార లోపంతో సంస్థ మనుగడకే ముప్పుగా పరిణమిచడం **'తానా'** సభ్యులకు, అభిమానులకు ఎంతో వేదన కలిగిస్తోంది.

### అలా మొదలైంది!

గత కొన్ని సంవత్సరాలుగా **'తానా'** లో వివిధ వర్గాల మధ్యన జరుగుతున్న **'మూడు ముక్కలాట'** గురించి **'నమస్తే ఆంధ్ర'** ఎప్పటికప్పుడు విపులంగా వివరిస్తూ **'పోరు నష్టం పొందు లాభం'** అంటూ హెచ్చరిస్తూనే ఉంది. అయినప్పటికీ **'దున్నపోతు మీద వర్షం కురిసిన'** చందంగా **'ఎవరికి వారే యమునా తీరే'** మాదిరిగా.. **'తానా'** సంస్థ ప్రతిష్ఠ కంటే తమ తమ వర్గాల ఆధిపత్యమే ముఖ్యమంటూ ఆడుకున్న **'పవర్ త్రో బాల్'** ఆటలో చివరికి **'తానా'** పరిస్థితి **'అడకత్తెర లో పోకచెక్క మాదిరి'** పరిణమించింది. చాలా సంవత్సరాలు సంస్థను శాసించిన **'స్వయం ప్రకటిత అధిష్ఠానం'..** ప్రతిభ, నిబద్ధత, నిర్వహణ సామర్థ్యం ఉన్న వారి కంటే తమ **'అడుగులకు మడుగులు ఒత్తే'** వందిమాగధులనే ఎక్కువగా ప్రోత్సహించింది. స్వంత నిధులతో నకిలీ **'సభ్యత్వ ఓటర్ల'** చేర్పింపులు చేసిన వ్యక్తులు – గుంపుల మధ్యన ఎన్నికల **'ముఠా'** రాజకీయాల మూలంగా ఏర్పడిన మూడు వర్గాలూ **'ఆ తాను ముక్కలే'.** ఇది ఎందాకా వెళ్లిందంటే.. ఏదో ఒక వర్గం సహకారం లేకపోతే సంస్థ దరిదాపుల్లోకి కూడా ఏ కార్యకర్తా వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. చివరకు పరిపక్వత, క్రమశిక్షణ, నిబద్ధత లేని నాయకత్వం కారణంగా సంస్థను నడిపే విధివిధానాల్లో నైతికత కొరవడి **'తానా'** పరిపాలన చట్టాన్ని (బై లాస్) లెక్కకు మించిన సార్లు అతిక్రమిస్తూ, చివరికి ఎంతో జాగ్రత్తగా **'చెక్స్ అండ్ బ్యాలెన్స్'** తో నిర్వహించాల్సిన ఆర్థిక లావాదేవీలను కూడా **'గుడ్డిగా'** నిర్వహించడంతో కొంప కాస్తా కొల్లేరు అయ్యే పరిస్థితి వచ్చింది. **'కనకపు సింహాసనమున శనకాన్ని కూర్చుండ పెట్టినట్టుగా.. కంచే చేను మేసిన చందంగా'..** బాధ్యత కలిగిన నాయకులే స్వంత ఖాతాలకు మిలియన్ల కొద్దీ డాలర్లను బహిరంగంగా మళ్ళించుకోవడం, **'తానా'** కాన్ఫరెన్స్ నిర్వహణ పేరుతో వివిధ కార్పొరేషన్ల ఉద్యోగులను ప్రలోభ పరచి **'మ్యాచింగ్'** నిధులను పెద్ద ఎత్తున సమీకరించారంటూ ఆరోపణలు రావడం వంటివి విన్నపుడు.. **'అడుసు తొక్కనేల - కాలు కడగనేల'** అనిపించక మానదు.

### ప్రస్తుత పరిస్థితి ఏంటి?

1) ఇప్పటికే సోషల్ మీడియాలో విస్తృతంగా తిరుగాడుతున్న ఎఫ్‌బీఐ నోటీసు ప్రకారం.. 2019 జనవరి 1 నుంచి ఇప్పటిదాకా జరిపిన అన్ని లావాదేవీలూ (డిపాజిట్లు, విరాళాలు, కార్పొరేట్ మ్యాచింగ్ ఫండ్స్, ఎండ్ బెనిఫిషరీతో కూడిన ఖర్చులన్నింటి వివరాలు), అలాగే కార్యవర్గ సభ్యుల వివరాలు, మీటింగ్ మినిట్స్, ఇతరత్రా కార్యకలాపాలన్నిటి సమాచారం మొత్తం వెంటనే ఇవ్వాల్సిందిగా **'తానా'**ను ఆదేశించినట్లు తెలుస్తోంది. ఇంత తక్కువ సమయంలో అంత ఎక్కువ సమాచారాన్ని ఎలా ఇవ్వాలి, ఇచ్చినా ఇందులో ఏదైనా **'తీగ లాగితే డొంకంతా కదిలినట్లు'** కొంప మునుగుతుందా అనే ఆందోళనలతో ముఖ్యమైన **'తానా'** నాయకులు గుంభనంగా **'గుంపు చింపులు'** పడుతున్నట్లుగా తెలుస్తోంది.

2) తానా ఫౌండేషన్ మాజీ కోశాధికారి ఎవరినీ సంప్రదించకుండా తన సొంత కంపెనీకి 3.65 మిలియన్ డాలర్ల పైన నిధులు రెండేళ్లపాటు క్రమక్రమంగా మళ్లించడం గత నవంబరులో బయటపడి ఇప్పటికే తెలుగు ప్రజలందరినీ షాక్‌కు గురిచేయగా.. ఇప్పటివరకు 500,000 డాలర్లు మాత్రమే రాబట్టారు. మిగతా సొమ్ము రాబట్టడానికి సరైన కార్యాచరణ ప్రణాళిక ఏమీ కనిపించడం లేదు. కొత్తగా వచ్చిన ఎఫ్‌బీఐ నోటీసు ఉపద్రవంతో అగ్నికి వాయువు తోడైనట్లుగా సమస్య మరింత తీవ్రమయేటట్లు ఉంది. నడుస్తున్న పరిణామాల రీత్యా ఈ కేసు కూడా ఒకే ఎఫ్‌బీఐ విచారణ పరిధిలోకి వస్తే సంస్థ భవితవ్యం **'పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టే'** అని పలువురు భయపడుతున్నారు.

3) సరైన ప్రణాళిక, ముందు చూపు లేకుండానే ఈ జూలై 2025 లో **'తానా కాన్ఫరెన్స్'** నిర్వహించాలని ఆదరాబాదరాగా ఎపుడో ప్రకటించినప్పటికీ, ఆ కాన్ఫరెన్స్ నిర్వహణ కమిటీ కూర్పు పూర్తి ఏకపక్షంగా ఉందని పలువురు విమర్శిస్తూండగా, సంస్థ కార్యనిర్వహణాధికారి అయిన ప్రస్తుత **'తానా'** అధ్యక్షుడే ఈ కమిటీ నిర్మాణ చట్టబద్ధతను ప్రశ్నిస్తూ న్యాయ సహాయానికి కోర్ట్ గుమ్మం తొక్కడం సంస్థలో ఎన్నడూ కనీవినీ ఎరుగని పరిణామం. అయితే అక్టోబర్‌లో నిర్వహించిన ప్రారంభ నిధుల సమీకరణతో కొంత నైతిక బలం సమకూరినప్పటికీ **'మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు'** వెనువెంటనే వచ్చిన పై రెండు పరిణామాల మూలంగా సమావేశ నిర్వహణ, సామర్థ్యాలపై తిరిగి ఆందోళనలు మొదలైనట్లే. ఇదే అభిప్రాయాన్ని అనేక **'తానా'** నాయకులూ, కాన్ఫరెన్స్ కమిటీ సభ్యులు కూడా ప్రైవేటు సంభాషణల్లో వ్యక్తీకరిస్తుండడం దేనికి సూచనో చెప్పనక్కర్లేదు.

4) జనవరి చివరిలోగా **'తానా'** ఎన్నికలకు **'బై లాస్ ప్రకారం'** నోటీసు ఇవ్వాల్సి ఉండగా ఇంతవరకు కనీసం ఎలక్షన్ కమిషన్‌ను కూడా ఏర్పరచకపోవడం ఒకింత ఆశ్చర్యపరుస్తుండగా.. కొత్తగా సంభవించిన పరిణామాల మూలంగా అనివార్యమైన ఈ కార్యక్రమాన్ని ఏ విధంగా నిర్వహించాలో తెలియక తర్జనభర్జనలు పడుతున్నట్లు సమాచారం. ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరైనా ఎన్నికల్లో పాల్గొనడానికి ఆసక్తి చూపిస్తారా అని కొంతమంది, ఈ ఎన్నికల తరవాత వచ్చే కొత్త కార్యవర్గంతో అయినా సంస్థ తిరిగి గాడిలో పడుతుందేమో అని కొంతమంది అభిప్రాయపడుతున్నారు

### జరగాల్సిందిదే!

ప్రస్తుత విపత్కర పరిస్థితుల నుంచి ఏదో విధంగా సంస్థాగతంగా సురక్షితంగా బయటపడినప్పటికీ, సమాజపరంగా గౌరవ మర్యాదలను తిరిగి సమకూర్చుకోవాలంటే.. అత్యంత జాగరూకతోనూ, సమన్వయంతోనూ వివాదాలకు దూరంగానూ కొన్ని సంవత్సరాల పాటు కార్యక్రమాలను నిర్వహించాలి. ఆ



## వర్గాల గందరగోళం!

సంస్థ ఆశయమైన **'సొంత లాభం కొంత మానుకుని, పొరుగువారికి తోడుపడవోయి'** అనే నానుడి మరచిన కొంతమంది నాయకుల రాజకీయ క్రీడలలో **'తేనె పూసిన కత్తులు', 'గోముఖ వ్యాఘ్రాలు' 'భట్రాజులు', 'దళారీలు', 'పెట్టుబడిదారులు'** అనేకులు అంతర్జాతీయంగా వెలిగిపోతున్న **'తానా'** సంస్థ గొడుగు నీడన చేరడమే గాక స్వలాభం లేదా తాత్కాలిక పరపతి కోసం వర్గాలుగా వీడి సంస్థ పరపతిని **'తా చెడ్డ కోతి వనమెల్లా చెరచినట్లు'** చిందర వందర చేసారు.

'వేమన' గారు ఎప్పుడో **'మేడిపండు చూడ మేలిమై ఉండు, పొట్ట విప్పి చూడ పురుగులుండు'** అని చెప్పినట్లు ఇప్పటి సంస్థ దుస్థితికి వీరందరికీ **'తిలా పాపం తలా పిడికెడు'** వాటా ఉంది అనిపించక మానదు.

- తాము **'జే'**యించామనుకున్న **'అశోక సామ్రాజ్యంలో 'శోకమే'** మిగిలిన ఒక వర్గం ముఖ్య నాయకులు విదేశీ పర్యటనల్లో బిజీ బిజీగా,
- ఇంకో వర్గం ఎన్నికల రాజకీయ పునరేకీకరణ పాచికలతో **'అదృష్టం కలిసి వచ్చి స్వర్గానికి వెళితే, రంభ కి 'కోవిడ్' వచ్చి మూలన కూర్చుంది'** అనే పరిస్థితి లో కొట్టుమిట్టాడుతుండగా,
- ఉన్నంతలో నైతికత ఉండి ప్రస్తుతం కార్యవర్గాలలో ఆధిక్యత కూడా ఉండి సంస్థను గట్టెంకించాల్సిన మూడో వర్గం **'లావో'**క్కింతయు లేదు ధైర్యము విలోలంబయ్యె, బ్రాణంబులున్ అన్నట్లుగా సమస్యల ఒత్తిడిలో ఉక్కిరిబిక్కిరవుతూ న్యాయపరమైన లేదా విధానపరమైన సలహా సంప్రదింపుల కోసం పలువురి సహకారం కోరుతున్నట్లు వినికిడి.

విధంగా **'తానా'** నాయకత్వము సభ్యులందరి తోడ్పాటుతో తీసుకోవాల్సిన సత్వర ఛర్యలను కొన్ని పరిశీలించితే

1. నిబద్ధత, నిర్వహణ సామర్థ్యం, నిష్కళంక చరిత్ర కలిగి ఉండటంతోపాటు అత్యధికులకు ఆమోదయోగ్యమయ్యే అగ్ర నాయకత్వాన్ని కనీసం 5 లేదా 6 సంవత్సరాల పాటు ఎన్నుకోవడానికి అన్ని వర్గాలూ కలిసి రావాలి. కొద్దికాలం పాటు సహనం కావాలి, భేషజాలు వీడాలి, అత్యాశలు పోవాలి. కలహ ధోరణిని తగ్గించి సామరస్య భావనలను పెంపొందించుకోవాలి.

2. స్వచ్ఛంద సభ్యత్వాలను ప్రోత్సహిస్తూ, నిస్వార్ధపరులైన కార్యకర్తలను నెత్తిన పెట్టుకోవాలి. **'మంది ఎక్కువైతే మజ్జిగ పలుచన'** అనే విషయాన్ని గ్రహించి సంఖ్య కంటే సమర్ధత ముఖ్యమని గుర్తించాలి. ఎన్నికల ప్రయోజల కోసం స్వంత నిధులతో సభ్యులను చేర్పించడాన్ని అడ్డుకోవాలి.

3. **'తానా'** ద్వైవార్షిక సదస్సులను పరిమిత నిధులతోనైనా నీతిమంతంగా, ప్రభావశీలంగా సమాజం మొత్తానికీ స్ఫూర్తిగా ఒక కుటుంబ మరియు సన్నిహితుల సమూహాలతో పండుగలా సంతోషంగా నిర్వహించాలి. రాజకీయ భేషజాలకు, సినిమా గ్లామర్‌కు, వ్యక్తిగత ఇమేజ్ లేదా వర్గ ప్రయోజనాలను వీలైనంత తగ్గించాలి.

4. జరిగిన అనర్థాన్ని ఒక గుణపాఠంగా తీసుకుని, ముందు ముందు మళ్లీ జరగలేని విధంగా **'తానా బైలాస్'**ని సమీక్షించి అవసరమైన సంస్కరణలను తేవాలి. పరిపాలనలో **'బై లాస్'**ను ఎల్లవేళలా గౌరవిస్తూ అమలు పరచాలి. ముఖ్యంగా ఆర్థిక లావాదేవీలను కనీసం ఇద్దరి సంతకాలు ఉండేలా నిర్దేశిస్తూ, ఎప్పటికప్పుడు వివిధ స్థాయిల్లో సమీక్షిస్తూ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి.

5. నాయకత్వ పదవులలోనికి భజన పరులు, వర్గ ప్రయోజనాలు, గూడు పుఠాణీలకు పాల్పడేవారిని తేవడం కంటే.. నిబద్ధత, సమగ్రత, నిర్వహణ సామర్థ్యాలున్నవారిని తేవాలి. ముఖ్యంగా అవకాశవాదులు, స్వార్ధపరులు, వివాదాస్పదులను దూరంగా ఉంచాలి.

6. వీలైన చోటల్లా మహిళలకు, యువతకు, వివిధ వర్గాలకు ప్రాధాన్యమిస్తూ సామాజిక మద్దతును సమీకరించుకోవాలి.

ఇక ప్రస్తుతం ఉన్న మూడు ముఖ్య వర్గాలు వెనువెంటనే... అంటే ఇప్పటికిప్పుడే అంతర్గత సంస్కరణలతో దిద్దుబాటుకు సిద్ధమై మిగతా వారితో కలిసి పని చేయాలి.

A) ఎన్నికల్లో ఓడిన వర్గం గత ఎన్నికలతోనే ప్రయాణం ఆగిపోలేదని తెలుసుకోవాలి. **'తానా'** సంస్థ ప్రస్తుతం సంక్షోభం నుంచి బయటపడితే తమ వర్గ నాయకుల గత సేవలకు చరిత్ర ఉంటుందనీ, అలాగే తమకూ భవిష్యత్తులో మరింత కీలక అవకాశాలు రావొచ్చని గమనించి సంస్థకు తగిన సహకారాన్ని అందించాలి. తప్పు చేసిన వ్యక్తులకు దండన ఉండే విధంగా ఆశించడం తప్పు కాదు కనుక ఆ విషయంలో తమ కృషిని కొనసాగిస్తూనే సంస్థ మనుగడ కై అంతిమంగా నిలబడుతూ అందులో తమ పాత్ర కూడా ముఖ్యమని భావిస్తూ తగిన విధంగా సహకరిస్తూ ప్రజల అభిమానాన్ని తిరిగి సంపాదించాలి. తమ వర్గంలో సేవా దృక్పథం ఉన్న నాయకుల కోసం అవసరమైతే ఒకరిద్దరు వివాదస్పదులను పక్కన పెట్టాలి. ఇదే వర్గానికి చెందిన ప్రస్తుత అధ్యక్షుడైన **'నిరంజన్ శృంగవరపు'** నాయకత్వంలో ఈ విధమైన సత్వర చర్యలకు ఉపక్రమించకపోతే జరుగుతున్న అనర్థాలకు తమవైపే వేలు చూపబడుతుందనీ గమనించాలి. వర్గంలోని ఇతర సమర్థవంతమైన నాయకులు తిరిగి గుర్తింపు పొందడానికి ఇదే మంచి అవకాశం.

B) గతంలో ఆధిపత్యాన్ని నెరపి ప్రాభావాన్ని కోల్పోయి రాజకీయ సమీకరణాల్లో ఒకింత జవసత్వాల్ని కూడ గట్టుకొన్న వర్గం ఇప్పటికైనా తమ అధిపత్య భావాల్ని, ఆశ్రిత పక్షపాతాన్ని, నిర్లక్ష్య ధోరణలను విడనాడి సంస్థ కోసం నిలబడిన వారికి అలాగే మంచి భావాలున్న కొత్త వారికి తగు ప్రాధాన్యం కలిగించాలి. విభజించి పాలిస్తే వచ్చే అనర్ధాలు అవగతమయ్యాయి కనుక కలిసి పనిచేసే విధంగా అందరినీ ప్రోత్సహిస్తే తిరిగి పెద్దరికంతో కూడిన మర్యాదలను పొందవచ్చును. మందీ, మంత్రాంగాల కంటే విలువలు, వ్యక్తిత్వాలే మిన్న అని అంగీకరిస్తూ మిగతా అందరినీ కలుపుకొనిపోవాలి. సమస్యలను తేలికగా తీసివేయకుండా తగు జాగరూకతతో సామాజిక స్పృహతో పరిష్కరించుకొనే వాతావరణానికి తమ వంతు దోహదపడాలి. ఇందుకోసం తదుపరి అధ్యక్షుడిగా కావలసిన **'నరేన్ కోడాలి'** నాయకత్వంలో అందరినీ కలుపుకొని పోయే ప్రయత్నం చేస్తూ బాధ్యతాయుతమైన కార్యవర్గ ఎన్నిక కోసం నిజాయితీగా కృషి చేయాలి. సంస్థను రక్షించుకోవడమే ముఖ్యమనే భావనతో పనిచేస్తూ ఎన్నికైన పదవీ బాధ్యతల రీత్యా వర్గ ప్రయోజనాల కంటే సంస్థ ప్రయోజనాలే మిన్న అనే విధంగా ఉంటే ప్రజల మన్నన పొందగలరు.

C) ఇక మిగిలిన మూడో వర్గం ప్రస్తుత పరిస్థితుల్లో బలమైనదీ, ప్రతిభావంతమైనది కనుక కార్యవర్గాలలో ఉన్న ఆధిక్యత మూలంగా ప్రస్తుత పరీక్షా సమయంలో చాకచక్యంగా వ్యవహరించి సంక్షోభం నుంచి సంస్థను పరిరక్షించాల్సిన బాధ్యత కలిగినది. అందరూ భావిస్తున్నట్టుగా మరీ గుట్టుగా, బెట్టుగా, కట్టుగా వ్యవహరించడం మంచిది కాదని గ్రహించి అవసరం మేరకు అనుభవజ్ఞులను, ఇతర వర్గాలలో సంస్థ పై అనురక్తి ఉన్నవారినీ కలుపుకొని పోతూ లౌక్యంగా వ్యవహరించాల్సిన తరుణం. ఇది తమకు అత్యంత సామర్థ్యం ఉన్న ఎన్నికల వ్యూహం కాదని గుర్తెరిగి సంస్థ భవిష్యత్తుకు ప్రమాదమున్న ఈ వ్యవహారంలో వర్గ విచక్షణలు, ప్రతీకార భావాలూ సమస్యను మరింత సంక్లిష్టం చేస్తాయని గ్రహించి మసలుకోవాలి. ఇప్పటివరకూ మరీ ఆక్షేపించాల్సిన విషయాలు కనిపించనప్పటికీ వ్యవహారాలను మరీ గుంభనంగా చేస్తుండడం సంస్థను అల్లరి కాకుండా ఉంచడానికా లేక తమ తప్పులు ఏమైనా ఉంటే అల్లరవకుండా ఉండటానికా అనే సందేహాలు వచ్చే ప్రమాదముందని కూడా గమనించాలి. పైన వివరించిన అనేక సూచనలు అమలుపరిచే బాధ్యత వీరిదే. ఇందుకుగాను అందరితో కలసిపోగల, కలిసి పనిచేసే మెరుగైన వ్యక్తిత్వాలు కలిగి ఉన్న వాళ్ళని కూడా ఈ విపత్కర పరిస్థితుల్లో భాగస్వాములను చేస్తే మంచిదేమో ఆలోచించాలి. సంస్థను పరిపాలించడం కంటే ప్రస్తుత విషమ పరిస్థితిలో గట్టెక్కించడం ఎక్కువ ఖ్యాతి తెస్తుందని తెలుసుకోవాలి. సంస్థ ఉజ్వల భవిష్యత్తుకు మంచి కార్యవర్గాలను ఎన్నుకోవడంలో కూడా ముఖ్య పాత్ర వహించాలి. ఇప్పటికే తగిన కృషి చేస్తున్న బోర్డు ఛైర్మన్ వాసు కొడాలి మరియు లావు సోదరులు మిగిలిన వర్గాలను కూడా కలుపుకొనిపోవడానికి ప్రయత్నిస్తూ మరింత జాగరూకతతో వ్యవహరించాలి.

పై సూచనల్లో అన్నీ కాకపోయినా ముఖ్యమైన వాటిని అన్ని వర్గాలూ కలిసి పాటించి కృషి చేస్తే **'తానా'** తిరిగి తన ప్రభావాన్ని త్వరలోనే సమకూర్చుకొని మిగతా తెలుగు సంస్థ లన్నింటికీ తల్లి లాంటిది అని మళ్ళీ సగర్వంగా నిలబడగలుగుతుంది అని ఆశించవచ్చును.

**ముక్తాయింపు!**

*నాయకులంతా కట్టు గా ఉండి*
*'తానా' ను స్థాపించెనురా*

*ఎందరెందరో త్యాగము చేసి*
*తానా మహలు' నిర్మించితిరా*

*తగవులతో తన్నుకు చస్తే*
*పతనము ప్రాప్తించునురా*

*పది కట్టెలు ఒకటిగా ఉంటే*
*ఎవరూ విరవలేరురా*

*కలిసి ఉంటే కలదు సుఖం*
*వేరు పడితే తీరని దుఃఖం*

*కలిసి ఉంటే కలదు సుఖం,*
*కలసి వచ్చును అదృష్టం*

*'తానా' తలుపులకు తాళాలు పడవని ఆశిస్తూ..*

**- సాగర్ దొడ్డపనేని,**
ఎడిటర్, నమస్తే ఆంధ్ర

## జన ఘోష!

అమెరికాలో అతి పెద్ద తెలుగు సంఘమైన ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'తానా'కు అటు అమెరికాలోనూ, ఇటు తెలుగు రాష్ట్రాల్లోనూ మంచి గుర్తింపు ఉండి కీలక విభాగమైన 'తానా ఫౌండేషన్' ద్వారా కమ్యూనిటీ సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి తెలుగు ప్రజల్లో మంచి గుర్తింపును కలిగి ఉంది. ఎంతోమంది దాతలు సంస్థ పై నమ్మకంతో ఫౌండేషన్, ఇతర సేవా కార్యక్రమాల కోసం నిధులను విరివిగా ఇవ్వడం పరిపాటి కాగా ఇలాంటి నిధులు ఇప్పుడు ప్రక్కదారి పట్టాయన్న విషయం తెలిసిన 'తానా' సభ్యులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ముఖ్యంగా ఒక కోశాధికారి తనంత తానుగా ఎవ్వరి కళ్లు పడకుండా రెండేళ్లపాటు మిలియన్ల కొద్దీ డాలర్లు స్వంత ఖాతాల్లోకి మళ్లించగలగడం కరెంట్ షాక్ లాంటిదే కదా. **'గోరు చుట్టుపై రోకటి పోటు'** లా ఇదేసమయంలో అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ అత్యున్నత విచారణ సంస్థ ఎఫ్‌బీఐ గత 6 సంవత్సరాల 'తానా' కార్యకలాపాలనన్నిటి పైనా తీవ్రంగా దృష్టి సారిస్తుండడం మూలంగా 'తానా' భవితవ్యం గురించి అనేకులు ఆందోళన పడుతున్నారు. ఈ విచారణలో అనేక సందేహాత్మక లావాదేవీలతో పాటు.. ఇప్పటికే మరికొన్ని సంస్థలపై తీవ్ర ప్రభావం చూపిన కార్పొరేట్ మ్యాచింగ్ గ్రాంట్‌ల సేకరణ పై విచారణ జరిగితే సంచలనాత్మక వివరాలు బయటపడతాయేమోనని ఎక్కువమంది భయపడుతున్నారు. ఈ మధ్యన కార్యక్రమాల భారీ విజయం కోసం అక్రమమైన పుటికీ పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలైన ఆపిల్, గూగుల్, ఫేస్‌బుక్, బ్యాంక్ ఆఫ్ అమెరికా వగైరా సంస్థల తెలుగు ఉద్యోగులను ప్రలోభపరచి మాచింగ్ గ్రాంటులను రాబట్టటమనే సంప్రదాయం కట్టుదాటి అనేక ప్రాంతీయ సంస్థలు కూడా ఇటువంటి వాటిల్లో పాల్గొని **'గుమ్మడి కాయల దొంగ ఎవరంటే ఎవరికి వారు భుజాలు తడుముకున్నట్టు'** ఉందని గుసగుసలాడుతున్నారు. ఇక జూలై నెలలో జరగాల్సిన 'తానా' కాన్ఫరెన్స్ విషయంలో ఇప్పటికే అధ్యక్షుడికీ కాన్ఫరెన్స్ కమిటీకి మధ్యన వచ్చిన తీవ్ర భేదాభిప్రాయాలతో పాటు తెలుగు కమ్యూనిటీ మొత్తం చేయాల్సిన బృహత్తర కార్యక్రమంలో పదవులన్నింటినీ నిస్సిగ్గుగా ఒకే వర్గం వారితో నింపి తెచ్చుకున్న అప్రదిష్టకు తోడు **'పుండు మీద కారం చల్లినట్టు'** వచ్చిన ఫౌండేషన్ నిధుల మళ్లింపు, ఎఫ్‌బీఐ విచారణ మూలకంగా కాన్ఫరెన్స్ నిర్వహణ కష్ట సాధ్యమేనని పలువురు భావిస్తున్నారు. మరి కాన్ఫరెన్స్ పరిస్థితే అనుమానాస్పదమయితే వచ్చే కార్యవర్గం ఎన్నిక లెప్పుడయ్యేను? ప్రణాస్వీకారమెప్పుడు జరిగేను? 50 సంవత్సరాల పండుగ ఎలా జరిగేను? అని వివిధ రకాలుగా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇవే విషయాలపై అనేక వాట్సాప్ గ్రూప్‌లలో, మీడియా వార్త కథనాల్లో, టీవీ చర్చల్లో గట్టిగా ప్రస్తావనకు వస్తున్నప్పటికీ, కొంతమంది 'తానా' నాయకులు, కాన్ఫరెన్స్ కమిటీ వాళ్ళు.. **'ఏమీ కాదు, సమస్య దూది పింజలా తేలి పోతుందని'** బుకాయిస్తుండడం ఆశ్చర్యమే. అసలు విషయాన్ని గమనిస్తే.. ఉన్నతాశయాలతో స్థాపితమై, అత్యున్నత సేవలను గొప్పగా నిర్వహించిన చరిత్ర ఉన్న 'తానా' సంస్థ గత దశాబ్ద కాలంగా నాయకుల స్వార్థపూరిత, ఆధిపత్య, అహంకార ధోరణల మూలంగా అనేక విమర్శలకు లోనవుతూ పరిపాలనలో పరిశుద్ధతను క్రమ క్రమంగా కోల్పోతోంది. తెలుగు సమాజంలో తానా పరపతి ప్రశ్నార్థకం అవుతూ వస్తోంది. ముఖ్యంగా ఇటీవల కాలంలో 'తానా' నాయకత్వం మూడు వర్గాలుగా చీలి బేదాభిప్రాయాలతో కొట్టుమిట్టాడుతూ కొన్ని సమస్యలను కోర్టు వరకు తీసుకెళ్లడం.. అలాగే నిర్లక్ష్యంగా కాన్ఫరెన్స్ నిధులను ఖర్చు పెట్టినా సరైన చర్యలు లేకపోవడం, విచక్షణరహితంగా కార్పొరేట్ మాచింగ్‌లకు పాల్పడటం, ఎన్నికల లబ్ధి కోసం నిస్సిగ్గుగా స్వనిధులతో సభ్యత్వ ఓటర్లను చేర్పించటంతో పాటు కార్యవర్గాల్లో ప్రతిభ లేకున్నా స్వంత వారినే నియమించుకోవడం వంటివి మచ్చుకు కొన్నే. చివరకు ఎంతో మంది పెద్దలు, నాయకులు తమ ప్రతిభతో, ధనంతో, సమయంతో పాటు ఎన్నో త్యాగాలు చేసి సమకూర్చిన గొప్ప చరిత్రను **'బూడిదలో పోసిన పన్నీరు'** చేస్తారేమోనని భయపడక తప్పని పరిస్థితి. ఇప్పటికైనా సంస్థను రక్షించు కోవడం తో పాటు మంచి కార్యవర్గాల్ని తెచ్చుకోవాలని, ప్రస్తుతం కార్యవర్గాలలో నిబద్ధతతో పనిచేస్తున్న వారితో పాటు గత కొద్ది సంవత్సరాలుగా కార్యవర్గాలకు దూరంగా ఉండి వివాద రహిత నాయకులైన **'ప్రసాద్ తోటకూర, మోహన్ నన్నపనేని, శ్రీనివాస గోగినేని, లోకేష్ ఈదర, సుబ్బారావు ఉప్పులూరి, ప్రసాద్ నల్లూరి, వీరూ ఉప్పల వంటి వారి'** సలహా, సహాయ, సహకారాలతో కొన్ని సంవత్సరాలు పాలన సాగితే 'తానా' భవిష్యత్తు కి ఢోకా ఉండదని పలువురు భావిస్తున్నారు.



# 'రేషన్' సవాల్!

**నవ్యాంధ్రలో చెలరేగిపోతున్న బియ్యం మాఫియా**
**ఒకప్పుడు బియ్యం దొంగలు.. చాటుమాటు దందా**
**జగన్ హయాంలో దొరల్లా దర్జా.. పేదల బియ్యం కబ్జా**
**ఏకంగా అంతర్జాతీయ స్థాయికి రేషన్ మాఫియా**

జగన్ ప్రభుత్వం పెంచి పోషించిన రేషన్ మాఫియా తాజాగా కూటమి ప్రభుత్వ హయాంలోనూ బరితెగించి మరింత రెచ్చిపోతోంది. పేదల బియ్యాన్ని పోర్టుల ద్వారా ఆఫ్రికా దేశాలకు భారీస్థాయిలో స్మగ్లింగ్ చేస్తూ రూ.కోట్లకు పడగలెత్తుతోంది. జాతీయ ఆహార భద్రత చట్టం కింద పేదల కడుపు నింపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నవ్యాంధ్రలో 1.48 కోట్ల కుటుంబాలకు ప్రతినెలా రేషన్ బియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తున్నాయి. దీనికోసం రూ.12 వేల కోట్లకు పైగా ఆర్థిక భారాన్ని భరిస్తున్నాయి. ఆ బియ్యాన్ని తినడానికి ఇష్టపడని రేషన్‌కార్డుదారులు తక్కువ ధరకు అమ్మేసుకుంటున్నారు. తక్కువ ధరకు బియ్యాన్ని సేకరిస్తున్న వ్యాపారులు బ్లాక్ మార్కెట్లో అమ్ముకోవడం కొత్తేమీ కాదు. కానీ, అదంతా చాటుమాటుగా జరిగేది. కానీ, 2019లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం పూర్తిగా మాఫియా చేతుల్లోకి వెళ్లిపోయింది. గత ఐదేళ్లలోనే అది వ్యవస్థీకృతమైపోయింది. ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరిపోయింది.

### పేదల బియ్యానికి రెక్కలు ఇలా..

ఉచిత రేషన్ బియ్యాన్ని కార్డుదారుల నుంచి కిలో రూ.10లు చొప్పున రేషన్ వాహన (ఎండీయూ) నిర్వాహకులు కొనుగోలు చేస్తున్నారు. ఆ బియ్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు, రైసు మిల్లర్లకు, స్మగ్లర్లకు రూ. 15 నుంచి 20 లకు వారు అమ్ముకుంటున్నారు. ఎండీయూ వాహనాలను రేషన్ పంపిణీ కోసం గత ప్రభుత్వం తీసుకువచ్చింది. దీంతో వాటిలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నా ఎవరూ పట్టించుకోవడంలేదు. ఈ బియ్యాన్ని రైసు మిల్లర్లు, మాఫియా ఏజెంట్లు.. రకరకాల బ్రాండ్ల పేరుతో ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ రైస్‌గా పోర్టులకు తరలించి.. బడా వ్యాపారులకు కిలో రూ.30 నుంచి 40 వరకు అమ్ముతారు. వాటిని షిప్పులలో విదేశాలకు తరలించి కిలో రూ. 70 నుంచి 80 లకు పైగా విక్రయిస్తూ ఆ బడా వ్యాపారులు రూ.కోట్లకు పడగలెత్తుతున్నారు. ఇలా... మన రాష్ట్రంలోని కాకినాడ, కృష్ణపట్నం పోర్టుల నుంచే ప్రతినెలా రెండు వేల టన్నులకు పైగా రేషన్ బియ్యాన్ని ఆఫ్రికా దేశాలకు నౌకల ద్వారా తరలిస్తున్నారని అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి.

### ద్వారంపూడి రంగ ప్రవేశంతో.....

జగన్ జమానాలో తిరుగులేని అధికారాన్ని చెలాయించిన కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి రంగంలోకి దిగి రాష్ట్రంలో సాగుతున్న రేషన్ బియ్యం వ్యాపారాన్ని అంతా తన గుప్పిట్లోకి తెచ్చుకున్నారు. గత ప్రభుత్వంలో పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్‌గా ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి తండ్రి ద్వారంపూడి భాస్కరరెడ్డి ఉన్నారు. రాష్ట్ర రైసుమిల్లుల సంఘం అధ్యక్షుడిగా ఇప్పటికీ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి తమ్ముడు వీరభద్రారెడ్డే ఉన్నారు. కాకినాడలోని షిప్పింగ్ సంస్థల సంఘం అధ్యక్ష పదవుల్లోనూ వారే ఉండటంతో ద్వారంపూడి కుటుంబం కాకినాడ పోర్టును తమ అధీనంలోకి తీసుకోగలిగింది. రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పోర్టును అడ్డాగా మార్చుకుంది. ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి బినామీ అనే ప్రచారం కూడా జోరుగా సాగడంతో ఆయనను టచ్ చేసే సాహసం గత ప్రభుత్వంలో ఎవరూ చేయలేకపోయారు. ఇదే అదునుగా కాకినాడ



పోర్టు సహా రాష్ట్రంలో రేషన్ మాఫియాను ద్వారంపూడి కుటుంబం శాసించింది.

### ప్రభుత్వం మారినా ఆగని దందా

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా రాష్ట్రంలో రేషన్ మాఫియా అక్రమ దందా ఆగడం లేదు. రాష్ట్ర రైసు మిల్లర్ల సంఘం అధ్యక్షుడిగానే ద్వారంపూడి వీరభద్రారెడ్డి ఇప్పటికీ కొనసాగుతున్నారు. దీంతో రేషన్ బియ్యాన్ని రీ సైక్లింగ్ చేస్తున్న మిల్లర్లు ద్వారంపూడి కనుసన్నల్లోనే వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తున్నారనే వాదనలున్నాయి. మరోవైపు కాకినాడ పోర్టు ద్వారా ఎగుమతి, దిగుమతి కార్యకలాపాలు నిర్వహించే షిప్పింగ్ కంపెనీలు కూడా ద్వారంపూడి కుటుంబం అధీనంలోనే ఉన్నాయి. దానివల్ల ఆ ప్రభుత్వంలో వలె, ఈ ప్రభుత్వంలోనూ కాకినాడ పోర్టులో ద్వారంపూడి కుటుంబం హవా చెలాయిస్తోంది. రాష్ట్రంలో ఏ పోర్టులోనూ లేనివిధంగా కాకినాడ పోర్టు నుంచి బియ్యం ఎగుమతులు చేయగలుగుతోంది. ద్వారంపూడి ఆధ్వర్యంలోనే కృష్ణపట్నం పోర్టుతోపాటు ముంబై, చెన్నై పోర్టుల నుంచి కూడా రేషన్ బియ్యం ఎగుమతి అవుతున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా రైసు మిల్లులు, రహదారులపై బియ్యం రవాణా చేస్తున్న లారీలను ఎక్కడ తనిఖీలు నిర్వహిస్తున్నా రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న ఉదంతాలే కనిపిస్తున్నాయి. ఏ పోర్టులో చూసినా దేశ, విదేశాల నుంచి వచ్చే బియ్యం ఎగుమతిదారులు కూడా ద్వారంపూడి కనుసన్నల్లోనే తమ వ్యాపారాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దాదాపు ఐదు నెలల క్రితమే కాకినాడలోని 13 గోదాముల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి 51,427 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేయించారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన కంపెనీలపై 6ఎ కేసులతోపాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయించారు. అయినా ద్వారంపూడి నేతృత్వంలోని రేషన్ మాఫియా... ప్రభుత్వానికి సవాల్ విసురుతూనే ఉంది. అవకాశమున్నప్పుడే నాలుగు రాళ్లు వెనకేసుకోవాలనే ఉద్దేశంతో పోలీసులు, నిఘా అధికారుల్లో కొందరు రేషన్ మాఫియా నుంచి మామూళ్లు వసూలు చేస్తూ బియ్యం అక్రమ రవాణాను చూసీచూడనట్టుగా వదిలేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. క్షేత్రస్థాయిలో పోలీసులు, నిఘా వర్గాలు మొదలుకొని రాష్ట్రస్థాయిలో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల వరకు అందరికీ కమీషన్ల



రూపంలో ముడుపులు చేరుతున్నాయని చెబుతున్నారు.

### దొంగలు దొరికేదెలా?

కాకినాడ కేంద్రంగా జగన్ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల రేషనబియ్యం ఎగుమతి దందాను, దీనివెనుక ఉన్న భారీ మాఫియా నెట్‌వర్క్‌ను ఛేదించడం ఎలా అనేది కూటమి ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. గత ప్రభుత్వ పెద్దల సహకారంతో కాకినాడలో అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ఆయన అనుచరులు లక్షల టన్నుల రేషన బియ్యాన్ని ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి సేకరించారు. ఆ బియ్యాన్ని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పలు రహస్య మిల్లుల్లో సార్టెక్స్ యంత్రాల ద్వారా పాలిష్ చేసి విదేశాలకు విక్రయించి రూ.వందల కోట్లకు పడగలెత్తారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన నేపథ్యంలో రేషన బియ్యం ఎగుమతిని అడ్డుకోవడం ఒక ఎత్తయితే, రేషన బియ్యాన్ని తరలించిన అక్రమార్కులను పట్టుకోవడం మరో పెద్ద సవాలుగా మారింది. ఎందుకంటే సరుకు విదేశాలకు వెళ్లినప్పుడు అందులో రేషన బియ్యం పాళ్లు ఎంత అనేది గుర్తించడం చాలాకష్టం. ఒకరకంగా చెప్పాలంటే వైసీపీ చివరి మూడేళ్లపాలనలో కాకినాడ పోర్టు నుంచి రూ.48 వేల కోట్ల విలువైన 1.31 కోట్ల టన్నుల బియ్యం ఎగుమతి అయింది. దీనిలో సగానికిపైగా రేషన బియ్యమే ఉందని అంచనా. దీన్ని ఎగుమతి చేసిన మాఫియాను.. ఎలా బాధ్యులు చేయాలనేదానిపై ఇప్పటికీ అధికారులకు అంతుచిక్కడం లేదు. పోర్టు ద్వారా బియ్యం ఎగుమతి చేసిన వారి లెక్కలు తీసి ఆ బియ్యం ఎక్కడెక్కడి నుంచి, ఎవరెవరి నుంచి కొనుగోలు చేశారో లోతుగా తవ్వితే ఆధారాలు లభించే అవకాశం ఉంది. ఈ క్రమంలో గోదాముల స్టాక్ రిజిస్టర్‌లను కూడా పరిశీలించాలి. సదరు ఎగుమతి చేసిన బియ్యానికి బిల్లులు చూపించకపోతే పూర్తిగా రేషన కిందే లెక్కించాలి. అదేవిధంగా అటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మిల్లులు, సార్టెక్స్ మిల్లుల విద్యుత బిల్లులను కూడా పరిశీలించాలి. తద్వారా ప్రభుత్వం ఇచ్చిన సీఎంఆర్ కంటే ఖర్చయ్యే విద్యుత వాడకం రేషన కోసమే వాడినట్లుగా పరిగణించాలి. ఒకరకంగా ఇది ప్రభుత్వానికి పెద్ద ఇబ్బందే. అయినా.. ముందుకు సాగితే అక్రమార్కులను పట్టుకోవచ్చని పారిశ్రామికవేత్తలు చెబుతున్నారు. దీనిపై మంగళవారం జరిగే కేబినెట్ సమావేశంలో లోతుగా చర్చ జరగాల్సి ఉంది.

### అంత సులువేం కాదు!

కాకినాడ కేంద్రంగా రేషనబియ్యం విదేశాలకు కొన్నేళ్లుగా యథేచ్ఛగా తరలిపోతోంది. ఇక్కడున్న యాంకరేజ్, డీప్‌వాటర్ పోర్టుల నుంచి వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రేషన బియ్యం రూపు మార్చుకుని సముద్రాలు దాటేస్తోంది. ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వం అండతో అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబం, ఆయన అనుచరులు లక్షల టన్నుల బియ్యాన్ని ఓడల్లో తరలించేశారు. రేషన బియ్యాన్ని వైసీపీ అండదండలున్న 16 కంపెనీల వ్యాపారులు రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల నుంచి కిలో రూ.10కి కొనుగోలు చేశారు. వీటిని ద్వారంపూడి కుటుంబం, ఆయన మనుషులు వ్యాపారుల నుంచి కొనుగోలు చేసి మిల్లుల్లో పాలిష్ చేసి కిలో రూ.70 చొప్పున విదేశాలకు ఎగుమతి చేశారు. ఈ క్రమంలో రూ.కోట్లకు కోట్లు సంపాయించారు. పౌరసరఫరాలశాఖ మంత్రి

నాదెండ్ల మనోహర్ అధికారికంగా చెప్పిన లెక్కల ప్రకారం వైసీపీ చివరి మూడేళ్ల పాలనలో పోర్టు నుంచి రూ.48 వేల కోట్ల విలువైన 1.30 కోట్ల టన్నుల బియ్యం విదేశాలకు తరలిపోయింది. దీనిలో అసలు రేషన బియ్యం ఎన్ని లక్షల టన్నులు అనేది తేలితేనే అక్రమార్కులను పట్టుకునేందుకు అవకాశం ఉంటుంది. అయితే, ఇప్పుడు సరుకే లేనప్పుడు తరలిపోయిన బియ్యంలో రేషన బియ్యం ఎంతనేది గుర్తించడం కష్టం. అలాగని ఎగుమతి అయిన బియ్యం అంతా రేషన బియ్యం అని చెప్పడానికి లేదు. ఎందుకంటే కాకినాడ పోర్టు నుంచి ద్వారంపూడి, ఆయన బినామీలతోపాటు కొన్ని పెద్ద కంపెనీలు ఉప్పుడు బియ్యం, హస్క్ రైస్ లక్షల టన్నుల్లో ఎగుమతి చేశారు. ఈ నేపథ్యంలో అసలు రేషన బియ్యం ఎంత తరలిపోయింది? అనేది నిర్ధారించడం సర్కారుకు కష్టమేనని వ్యవసాయ రంగ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుత అంచనాల ప్రకారం ఎగుమతి అయిన బియ్యంలో దాదాపు 58 లక్షల టన్నుల వరకు రేషన బియ్యం ఉంటుంది. ఈ బియ్యాన్ని ఎగుమతి చేసిన మాఫియాను గుర్తించాలి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన బియ్యం విదేశాలకు ఎగుమతి చేయడంపై ఉక్కుపాదం మోపింది. దీంతో అక్రమార్కులు తమ వ్యాపారం మానకపోయినా పలు రకాల కొత్త మార్గాల్లో బియ్యాన్ని విదేశాలకు తరలిస్తున్నారు. దీంతో తాము రేషన్ బియ్యం ఎగుమతి చేయలేదని ఎవరికివారు ధృవీకరించుకుని తప్పించుకునే అవకాశముంది. ఈ నేపథ్యంలో పోర్టు ద్వారా ఇన్నేళ్లలో బియ్యం అకస్మాత్తుగా ఎగుమతి పెంచిన కంపెనీల వివరాలను తీసుకుని లెక్కలు రాబట్టాల్సి ఉంది. వాస్తవానికి రేషన బియ్యం పాలిష్ చేసి ఎగుమతి చేసిన వ్యాపారులు నకిలీ బిల్లుల ద్వారా లెక్కలు తయారు చేస్తారు. ఈ నేపథ్యంలో ఆ బిల్లుల చిరునామా ఆధారంగా తీగలాగితే నకిలీలను గుర్తించవచ్చు.

**రూటు మార్చితేనే చెక్..**

కూటమి ప్రభుత్వం మారిన తర్వాత రేషన ఎగుమతిని అడ్డుకోవడానికి అన్నిరకాల ప్రయత్నాలు చేస్తోంది. యాంకరేజ్ పోర్టు వద్ద రెండు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి రోజుకు 1,100 లారీలను తనిఖీలు చేస్తోంది. ప్రతిలారీలో బియ్యాన్ని శాంపిళ్లు తీసి అక్కడికక్కడే నిర్ధారిస్తున్నారు. దీనివల్ల లోడింగ్ ఆలస్యమవుతోందని ఇటీవల ఎగుమతిదారులు ఆందోళనకు దిగారు. దీనివల్ల లారీ కిరాయిలు పెరిగిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పోర్టు నుంచి ఎగుమతులు ఆపేస్తామని హెచ్చరించారు. దీంతో చెక్‌పోస్టుల్లో రాత్రిపూట తనిఖీలు నిలిపివేశారు. ఇదే అదనుగా ఇటీవల రేషన బియ్యాన్ని ఎగుమతి చేస్తుండగా నౌక దొరికిపోయింది. దీంతో మళ్లీ రాత్రి తనిఖీలు మొదలుపెట్టారు. అయితే ఇప్పటికీ కాకినాడ, చుట్టుపక్కనున్న అనేక గోదాముల్లో అసలు నిఘాలేదు. ఈ నేపథ్యంలో నిఘాను మరింత పటిష్ఠం చేయాల్సి ఉంది.

**ఎన్నో అక్రమాలు**

ం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో భారీ గోదాములు వందల్లో ఉన్నాయి. వీటిలో ద్వారంపూడి కుటుంబీకులు, అనుచరులవే పదుల్లో ఉన్నాయి. వీటిలోనే రేషన బియ్యాన్ని నిల్వ చేశారు. దీనికి సంబంధించి స్టాక్ రిజిస్టర్ వివరాలేవీ ఎక్కడా లేవు. దీంతో అసలు ఈ గోదాములకు సరుకు ఎలా? ఎక్కడి నుంచి? ఏ లారీలో వచ్చిందో కూడా కనీస సమాచారం దొరకదు. దీంతో ఈపాయింట్‌లో అక్రమార్కులు దొరకడం కష్టం.

ం గోదాముల్లో రేషన బియ్యాన్ని మిల్లులకు తరలించి అక్కడ సార్టెక్స్ యంత్రాల ద్వారా పాలిష్ చేసి ప్యాకింగ్ చేస్తారు. వాస్తవానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో దాదాపు 350 వరకు రైస్‌మిల్లులున్నాయి. వీటిలో సార్టెక్స్ యంత్రాలున్న మిల్లుల్లో అనుమానిత లావాదేవీలను విద్యుత బిల్లుల ద్వారా గుర్తించొచ్చు.

ం ఒక్క కాకినాడ చుట్టుపక్కలే 90 వరకు సార్టెక్స్ మిల్లులు ఉన్నాయి. వీటికి ఏటా ఖరీఫ్, రబీ సీజన్లలో ప్రభుత్వం ఇచ్చే సీఎంఆర్ ధాన్యాన్ని ఆడించి వెనక్కు ఇస్తాయి. దీనికి అయిన విద్యుత వినియోగం లెక్కల్లో తేడా వస్తే కచ్చితంగా అక్కడ రేషనబియ్యం పాలిషింగ్ అయినట్లే.

ం కాకినాడ చుట్టుపక్కల సార్టెక్స్ మిల్లులు ఉన్నప్పటికీ అధికారిక లెక్కల్లో అవి లేవు. దీంతో వీటిని గుర్తించి లెక్కలు రాబట్టడం కష్టతరమైన పనే. ఈ నెట్‌వర్క్‌లో ఎక్కడికక్కడ ఆధారాలు దొరకకుండా, దొరికే అవకాశం లేకుండా మాఫియా తమ సామ్రాజ్యాన్ని విస్తరించిందనే చెప్పాలి.

**బియ్యం అక్రమార్కులకు వైసీపీ క్లీన్‌చిట్**

రాష్ట్రంలో క్షేత్రస్థాయి నుంచి వ్యవస్థీకృతమైపోయిన రేషన్ మాఫియా ఆగడాలను అరికట్టేందుకు ఏడేళ్ల క్రితమే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కఠినంగా వ్యవహరించగా.. తర్వాత అధికారంలోకి వచ్చిన








జగన్ సర్కారు రేషన్ మాఫియాకు వెన్నుదన్నుగా నిలిచి మరింత పెంచిపోషించింది. 2017లో రాష్ట్ర ఆహార కమిషన్ సుమోటోగా నమోదు చేసిన కేసును జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొట్టివేసిన తీరే ఇందుకు నిదర్శనం. ఈ కేసులో ద్వారంపూడి గ్యాంగ్ ఉండటం వల్లే వైసీపీ ప్రభుత్వంలో ఆహార కమిషన్ ఈ కేసును నీరు గార్చి నిందితులకు క్లీన్‌చిట్ ఇచ్చిందన్న ఆరోపణలున్నాయి. ప్రస్తుతం కాకినాడ పోర్టు ద్వారా రేషన్ బియ్యం అక్రమ ఎగుమతుల వ్యవహారం హాట్ టాపిక్‌గా మారిన నేపథ్యంలోనే ఆహార కమిషన్ కేసు వ్యవహారం తాజాగా వెలుగులోకి వచ్చింది. రాష్ట్రంలో జాతీయ ఆహార భద్రతా చట్టం అమలును పర్యవేక్షించడం కోసం 2017, ఏప్రిల్ 12న అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్‌గా జేఆర్ పుష్పరాజ్‌ను, మరో నలుగురు సభ్యులను నియమించింది. పాక్షిక న్యాయాధికారాలు (క్వాసీ జ్యుడీషియల్) కలిగిన ఈ కమిషన్ రాష్ట్రంలో రేషన్ అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించింది. అప్పటికే ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి జొన్నలు, ఇతర ఆహార ధాన్యాల ముసుగులో పీడీఎస్ బియ్యాన్ని అక్రమార్కులు కాకినాడ పోర్టు ద్వారా ఇతర దేశాలకు భారీస్థాయిలో ఎగుమతి చేస్తున్నట్లు పత్రికలు ఏకిపారేశాయి. దీంతో పుష్పరాజ్, ఇతర సభ్యులు కాకినాడ పోర్టులో దాడులు నిర్వహించి.. అనేక అవకతవకలను గుర్తించారు. తీవ్రమైన ఆ లోపాలకు సంబంధిత అధికారులు కూడా బా?ధ్యులను చేస్తూ రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారంపై సుమోటోగా కేసు నమోదు చేశారు. రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ వ్యాపారంలో పేరొందిన కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి కుటుంబానికి చెందిన మానస క్వాలిటీ ఎంటర్‌ప్రైజెస్‌తో సహా శ్రీలలిత ఎంటర్ ప్రైజెస్ (పెద్దాపురం), శ్రీ సీతారామాంజనేయ సార్టెక్స్ (ఉప్పలంక), సరళ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (కాకినాడ), శ్రీ మురళీ మోహన బాయిల్డ్ అండ్ రైస్‌మిల్ (బిక్కవోలు), శ్రీ విజయలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్‌మిల్ (కరప), శ్రీ వెంకటేశ్వర ఎక్స్‌పోర్ట్స్, శ్రీ చిత్ర అగ్రి ఎక్స్‌పోర్ట్స్ (కాకినాడ), కేపీఆర్ రైస్‌మిల్స్ (కొమరిపాలెం), ఓలం ఆగ్రో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (కాకినాడ), బిబో ఇంటర్నేషనల్ (తాళ్లరేవు, చొల్లంగి), చంద్రిక మిల్స్ (రాయవరం), సమీర ఆగ్రో ఇండస్ట్రీస్ (రాజానగరం), అయ్యప్ప ఎక్స్‌పోర్ట్స్ (చొల్లంగి), శ్రీ రామలింగేశ్వర రైస్‌మిల్ (తణుకు), పట్టాభి ఆగ్రో ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (తణుకు), ఐటీసీ లిమిటెడ్ (కొడవలూరు), మాస్టర్ బిజినెస్ ఎంటర్ ప్రైజెస్ (విశాఖపట్నం)లతోపాటు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, డీఎస్‌వోలు, కాకినాడ, కృష్ణపట్నం పోర్టుల అధికారులతోసహా మొత్తం 40 మందిని ఈ కేసులో ప్రతివాదులుగా చేర్చారు. వీరిలో ఎక్కువమంది రైసు మిల్లర్లు కాకినాడ పరిసర ప్రాంతాలకు చెందినవారే కావడం, మిగిలిన రైసుమిల్లర్లు, వ్యాపారులు కూడా తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందినవారే కావడంతో వారంతా కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి కనుసన్నల్లో వ్యాపారాలు చేస్తున్నవారేనని అర్థమవుతూనే ఉంది. దీంతో ఈ కేసులో ప్రతివాదులుగా ఉన్నవారందరినీ విచారణకు రావాలని రాష్ట్ర ఆహార కమిషన్ నుంచి నోటీసులు జారీ అయ్యాయి. ఈ కేసు విచారణ కొనసాగుతుండగానే 2019లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత కూడా ఆహార కమిషన్ ఛైర్మన్‌గా పుష్పరాజ్, టీడీపీకి చెందిన నలుగురు సభ్యులు తమ పదవీ కాలం పూర్తయ్యే వరకు కొనసాగినప్పటికీ.. ఈ కేసు విచారణను ముందుకు సాగనివ్వకుండా వైసీపీ ప్రభుత్వం అడ్డంకులు సృష్టించింది. టీడీపీ నేతల పదవీ కాలం పూర్తయిన తర్వాత జగన్ ప్రభుత్వం రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్‌గా వైసీపీకి చెందిన చిత్తా విజయ ప్రతాప్‌రెడ్డిని, మరో నలుగురు సభ్యులను నియమించింది. అదే సమయంలో కోవిడ్ రావడంతో ఆ సాకుతో రేషన్ బియ్యం అక్రమ రవాణాపై సుమోటోగా నమోదు చేసిన కేసు విచారణను రెండేళ్లకుపైగా నిలిపివేశారు. ఆ తర్వాత ఈ కేసు విచారణను కొనసాగించినప్పటికీ ఆహార కమిషన్ ఛైర్మన్, సభ్యులందరూ వైసీపీకి చెందినవారే కావడంతో ఈ కేసును ఒక పథకం ప్రకారం నీరుగార్చారనే విమర్శలున్నాయి. ఈ కేసులో విచారణ సందర్భంగా ప్రతివాదుల నుంచి లిఖితపూర్వక వాంగ్మూలాలు తీసుకున్నారు. "పీడీఎస్ బియ్యాన్ని కొందరు అక్రమ వ్యాపారులు కాకినాడ ఓడరేవు ద్వారా ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారని పత్రికల్లో వచ్చిన కథనాల్లో వాస్తవం లేదు. కార్డుదారులకు బయోమెట్రిక్ ద్వారా పంపిణీ చేస్తున్నందున పీడీఎస్ బియ్యాన్ని దారిమళ్లించే అవకాశమే లేదు. అయినప్పటికీ ఈ అంశంపై ఫిర్యాదులు వచ్చినప్పుడు దాడులు నిర్వహించి కేసులు బుక్ చేస్తున్నాం. బియ్యం అక్రమ రవాణాపై పర్యవేక్షణ లోపం లేదు. కాబట్టి ఈ కేసును కొట్టివేయవచ్చు" అంటూ ప్రతివాదులుగా ఉన్న జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, డీఎస్‌వోలు అఫిడవిట్లు ఇచ్చారు. రేషన్ బియ్యం అక్రమ వ్యవహారంతో తమకు సంబంధం లేదని, కస్టమ్ అధికారులు క్లియర్స్‌తోనే పోర్టుల ద్వారా ఎగుమతులకు అనుమతిస్తామని కాకినాడ, కృష్ణపట్నం పోర్టుల అధికారులు రాష్ట్ర ఆహార కమిషన్ ముందు వివరణలు సమర్పించారు. ఇక రైసుమిల్లర్లు, వ్యాపారులు న్యాయవాదులను నియమించుకుని వారి ద్వారా తమ వాదనలు వినిపించారు. ఈ కేసుపై గత సెప్టెంబరు 13న రాష్ట్ర ఆహార కమిషన్ తుది విచారణ జరిగింది. జిల్లా కలెక్టర్లు, ఇతర ప్రతివాదుల అఫిడవిట్లను పరిశీలించిన తర్వాత జాతీయ ఆహార భద్రత చట్టం ప్రకారం ఆహార ధాన్యాలు అందలేదని లబ్ధిదారుల నుంచి, ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రానందున, ప్రతివాదులు భవిష్యత్తులో మరింత జాగ్రత్తగా ఉండాలని, పీడీఎస్ బియ్యం, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అక్రమంగా కొనుగోలు చేయకూడదని తీవ్రంగా హెచ్చరిస్తూ ఈ కేసును కొట్టివేస్తున్నట్లు రాష్ట్ర ఆహార కమిషన్ తీర్పు వెలువరించింది. ఆ తర్వాత నుంచి రేషన్ బియ్యం అక్రమ వ్యాపారులు మరింత బరితెగించారు. ఈ నేపథ్యంలో కాకినాడ పోర్టు నుంచి ఇంతకుముందు ఎప్పుడూ జరగని స్థాయిలో రేషన్ బియ్యం అక్రమ రవాణా యథేచ్ఛగా సాగిపోతోంది.

# వైసీపీ ఉచ్చులో జనసేన!




టీడీపీ, చంద్రబాబుపై క్షేత్ర స్థాయిలో దాడి
నేతలను నిలువరించని పవన్ కల్యాణ్
పైగా ప్రభుత్వంలో ఉండి దుందుడుకు వైఖరి
కాకినాడలో విదేశీ షిప్ సీజ్‌కు ఆదేశం
తిరుపతి తొక్కిసలాట ఘటనలో
ముఖ్యమంత్రినే తప్పుబట్టేలా వ్యాఖ్యలు
టీటీడీ బోర్డు క్షమాపణ చెప్పాలని డిమాండ్
లోకేశ్‌కు వ్యతిరేకంగా జనసైనికుల దుష్ప్రచారం
కాబోయే సీఎం జనసేనానేనంటూ
రెచ్చగొట్టే ప్రకటనలు
ఇందుకు వైసీపీ సోషల్ మీడియా దన్ను
టీడీపీ నేతల ఆగ్రహం.. రంగంలోకి చంద్రబాబు
సీఎం, డిప్యూటీ సీఎంపై మాట్లాడొద్దని ఆదేశాలు
తప్పనిసరి పరిస్థితుల్లో
జనసేన నాయకత్వానిదీ అదే మాట

టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిలో చిచ్చుపెట్టి చలి కాచుకోవడానికి చంద్రబాబు సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా ఆవేశపూరితుడైన ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ను సీఎం చంద్రబాబుపైకి ఉసిగొల్పాలని చూస్తున్నారు. దాని ఉచ్చులో కొందరు జనసేన నేతలు కూడా చిక్కుకున్నట్లు కనబడుతోంది. ఇటీవలి కాలంలో వారు క్షేత్ర స్థాయిలో చంద్రబాబు, లోకేశ్, టీడీపీ నేతలను రెచ్చగొట్టేలా చేస్తున్న ప్రకటనలు రెండు పార్టీల నడుమ మనస్పర్థలకు ఆస్కారం కలిగించేలా ఉంటున్నాయి. వారిని పవన్ నిలువరించకపోగా.. దుందుడుకుగా వ్యవహరిస్తున్నారు. ఔచిత్యం లేకుండా ఇతర శాఖల వ్యవహారాల్లో తలదూరుస్తున్నారు. ముఖ్యంగా హోం శాఖ, పోలీసులను ప్రభావితం చేసే ప్రకటనలు చేస్తున్నారు. తన భద్రతకు ముప్పుందని ఆరోపణలు రావడం.. తన రక్షణ టీంలో నకిలీ పోలీసు అధికారి ఉండడం వంటి ఘటనలతో.. వీటికి హోం మంత్రి అనిత సమాధానం చెప్పాలని బహిరంగంగా డిమాండ్ చేశారు. తనపైన, తన భార్యపైన అనుచిత పోస్టులు పెట్టిన బోరుగడ్డ అనిల్‌పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. చంద్రబాబు అంతర్గతంగా సీరియస్ అయినా ఆయన వెనక్కి తగ్గడం లేదు. కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యం విదేశాలకు తరలిపోతున్న వ్యవహారాన్ని రాజకీయంగా అనుకూలంగా మలచుకునేందుకు ప్రయత్నించారు. తనకు అధికారం లేకపోయినా విదేశీ నౌకను సీజ్ చేయాలని ఆదేశించారు. కాకినాడ ఎస్పీ విక్రాంత పాటిల్ తనను కలవడానికి రాలేదని బహిరంగంగానే విమర్శించి ఆయన్ను బదిలీచేసేదాకా నిద్రపోలేదు. కాకినాడ సీపోర్టు, సెజ్ స్వాధీనం వ్యవహారంలో ఈడీ ముందు హాజరైన వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి.. చంద్రబాబుపై దుమ్మెత్తిపోసి.. ఆయనకు వయసైపోయిందని.. రేపోమాపో చనిపోతారని.. అందుచేత పవన్ ఇప్పుడే సీఎం బాధ్యతలు చేపట్టాలని వ్యాఖ్యానించారు. దీనిపై టీడీపీ నేతలు విరుచుకుపడగా.. జనసేన నుంచి ఎవరూ స్పందించకపోవడం టీడీపీ నాయకత్వం గమనించింది. తాజాగా తిరుపతిలో వైకుంఠ ఏకాదశి దర్శన క్యూలైన్‌లో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన ఘటనపైనా పవన్ అతిగా స్పందించారు. తనకు పెద్దగా ప్రచారం కల్పించడం లేదని.. టీటీడీ ఛైర్మన్‌గా ఉన్న టీవీ5 అధినేత బీఆర్ నాయుడిని టార్గెట్ చేసినట్లు కనిపిస్తోంది. జరిగిన ఘటనకు ఆయన, బోర్డు మొత్తం బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం ఇందుకేనన్న వాదన వినిపిస్తోంది. అయితే తిరుమల చరిత్రలో ఇది మున్నెన్నడూ జరగని విషాదమే. కానీ దానిపై రాజకీయ, అధికార మర్యాదలను అతిక్రమించి స్పందించడం ఎంతవరకు సబబని టీడీపీ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. తన దయతోనే కూటమి అధికారంలోకి వచ్చిందని ఆయన నరనరానా జీర్ణించుకుందని.. తమ అధినాయకుడు ఆయన్ను పదే పదే ప్రశంసిస్తుండడంతో తదుపరి ముఖ్యమంత్రి తానేనన్న ఊహల్లో విహరిస్తున్నారని టీడీపీ నేతలు కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఇది తెలిసే కొందరు జనసేన నేతలు టీడీపీని టార్గెట్ చేస్తున్నారని అంటున్నారు. చంద్రబాబు వారసుడు లోకేశ్ కాదని.. ఆయనకు అంత సీన్ లేదని.. ఆయన మంత్రి పదవికే ఎక్కువని.. రాజకీయ పరిణతి, జనాదరణ లేవని.. ప్రజాకర్షక శక్తి ఉన్న పవన్‌కే రాజకీయాధికారం దక్కుతుందని ప్రకటనలు చేస్తున్నారు. వాటిని వైసీపీ సోషల్ మీడియా పెద్దఎత్తున ప్రచారం చేస్తోంది. జనసేన నాయకులు, ఆ పార్టీ సోషల్ మీడియా కూడా పవన్ కల్యాణ్‌ను సీఎం చేయాలని పోస్టులు చేయడం ప్రారంభించారు. జనసేన నేత కిరణ్ రాయల్ ఒకడుగు ముందుకు వేసి పవన్‌ను సీఎంగా చూడాలని తాము పదేళ్లుగా కోరుకుంటున్నామని చెప్పారు. లోకేశ్‌ను డిప్యూటీ సీఎంగా చూడాలని టీడీపీ నేతలు కోరుకోవడంలో తప్పులేదని, అలానే తాము కూడా అధినేత పవన్‌ను సీఎంగా చూడాలని కోరుకుంటున్నామని మీడియా



ముఖంగా చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో జనసేన సోషల్ మీడియా కూడా రెచ్చిపోయి పవన్‌ను సీఎం చేయాలని పోస్టులు చేసింది.

### తమ్ముళ్లను కంట్రోల్ చేసిన బాబు

జనసేన తీరు ఎలా ఉన్నా.. చంద్రబాబు మాత్రం మిత్రధర్మానికి కట్టుబడ్డారు. టీడీపీ నేతలు గీత దాటి మాట్లాడొద్దని హెచ్చరించారు. అయితే జనసేన, వైసీపీల దుష్ప్రచారాన్ని టీడీపీ నేతలు, కొందరు మంత్రులు సహించలేకపోతున్నారు. ముఖ్యంగా లోకేశ్‌ను తక్కువచేస్తూ మాట్లాడడంపై ఆగ్రహంతో ఉన్నారు. ఇటీవల దావోస్ పర్యటన సందర్భంగా.. జ్యూరిచ్‌లో తెలుగు పారిశ్రామికవేత్తలతో సమావేశం సందర్భంగా రాష్ట్ర పరిశ్రమల మంత్రి టీజీ భరత్.. చంద్రబాబు సమక్షంలోనే కీలక వ్యాఖ్యలుచేశారు. ఎవరికి నచ్చినా, నచ్చకపోయినా భవిష్యత్‌లో ఆంధ్రప్రదేశ్‌కు కాబోయే ముఖ్యమంత్రి లోకేశేనని తేల్చిచెప్పారు. 'డైనమిక్ యంగ్ లీడర్ లోకేశ్ అత్యంత ఉన్నత విద్యావంతుడు. రాష్ట్రంలోని 175 ఎమ్మెల్యేలు, 25 మంది లోక్‌సభ ఎంపీలు, రాజ్యసభ సభ్యుల్లో ఆయనలా స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో చదివినవారు ఎవరూ లేరు. ఆయనకు ఎప్పుడేం చేయాలో.. ఎలా ముందుకు వెళ్లాలో.. అన్ని విషయాలూ తెలుసు' అని అన్నారు. అయితే ఆయనపై సీఎం మండిపడ్డారు. సమయం, సందర్భం లేకుండా అనవసరమైన విషయాలు మాట్లాడొద్దని మందలించారు. 'మనం ఇక్కడకు వచ్చింది దేనికి? నువ్వు మాట్లాడింది ఏమిటీ? ఏదైనా సమయం, సందర్భం ఉండక్కర్లేదా? మనం పారిశ్రామికవేత్తలను ఆకట్టుకుని, రాష్ట్రానికి పెట్టుబడులు తేవాలని ఇంత దూరం వస్తే.. ఇక్కడ రాజకీయ వ్యవహారాలు



మాట్లాడడం ఏమిటి? ప్రజలు ఏమనుకుంటారు? మరోసారి ఇలా మాట్లాడితే ఊరుకునేది లేదు' అని స్పష్టం చేశారు. అటు లోకేశ్‌కు ఉప ముఖ్యమంత్రి ఇవ్వాలని కోరుతూ టీడీపీ నేతలు డిమాండ్ చేయడాన్ని కూడా చంద్రబాబు తప్పుబట్టారు. తక్షణమే దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలని దావోస్ నుంచే పార్టీ కేంద్ర కార్యాలయానికి ఆదేశాలు జారీ చేశారు. కార్యాలయ బాధ్యులు ఆయన ఆదేశాలను అధికార ప్రతినిధులు, ముఖ్య నేతలకు ఫోన్ చేసి తెలియజేశారు. ఇటీవల సీఎం కడప జిల్లా పర్యటనలో కూడా ఆ జిల్లాకు చెందిన పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి ఆయన ముందే సభాముఖంగా లోకేశ్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని కోరారు. దానిపై చంద్రబాబు ఏ స్పందనా వ్యక్తం చేయలేదు. దీంతో అచ్చెన్నాయుడు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పిఠాపురం వర్మ.. ఇలా ప్రతి ఒక్కరూ బహిరంగంగా డిమాండ్ చేశారు. ఇదే విషయంపై టీడీపీ సోషల్ మీడియా టీం కూడా భారీగానే పోస్టులు పెట్టడం మొదలు పెట్టింది. దీంతో ముఖ్యమంత్రి వెంటనే అవి ఆపాలని నిర్దేశించారు. ఈ తరహా ప్రకటనలు కూటమి పార్టీల మధ్య అనవసరపు అపోహలకు కారణమవుతాయన్న అభిప్రాయంతో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారని చెబుతున్నారు. 'అనవసరమైన అంశాలను మీడియా ముందు ప్రస్తావించవద్దు. అంతర్గత విషయాలను కూటమి పక్షాల అధినేతలు మాట్లాడతారు. మరెవరూ దీనిపై స్పందించవద్దు' అని కేంద్ర కార్యాలయం తమ నేతలకు సూచించింది. దీంతో ఈ అంశంపై ప్రకటనలకు, టీవీ చర్చలకు సిద్ధమైన నేతలు విరమించుకున్నారు. ఆ తర్వాత దావోస్ పర్యటనలోనే వారసత్వంపై చంద్రబాబు స్పందించడం గమనార్హం. లోకేశ్ మీ వారసుడేనా.. వారసుడే అయితే పార్టీ పగ్గాలు ఎప్పుడు అప్పగిస్తారని 'ఇండియా టుడే' విలేకరి అడుగగా.. 'వారసత్వం అనేది ఒక మిథ్య. వ్యాపారం, సినిమాలు, రాజకీయం, కుటుంబం.. ఏ రంగంలో అయినా వారసత్వం అనేది మిథ్య. ఒక తరం వ్యాపార రంగంలో బాగా రాణించి బాగా సంపాదిస్తే తర్వాతి తరం దానిని పోగొట్టవచ్చు. మన దేశంలో ఒకప్పుడు బలమైన పార్టీలుగా ఉన్నవి తర్వాత కాలంలో కనుమరుగైపోయాయి. వారసత్వం ఒక్కటే అన్నీ నిలబెట్టలేదు. దానివల్ల కొన్ని మెరుగైన అవకాశాలు వస్తాయి. వాటినెలా అందిపుచ్చుకుంటారన్నది ముఖ్యం. సరైన పద్ధతిలో అందుకుంటేనే రాణించగలుగుతారు. నేనెప్పుడూ జీవనోపాధి కోసం రాజకీయాలపై ఆధారపడలేదు. 33 ఏళ్ల కిందట కుటుంబ వ్యాపారం ప్రారంభించాను. నా కుటుంబ సభ్యులు దానిని నిర్వహిస్తూ వచ్చారు. అదే వ్యాపారంలో కొనసాగితే లోకేశ్‌కు చాలా తేలిగ్గా ఉండేది. కానీ తను ప్రజలకు సేవ చేయాలన్న ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చారు. అందులో ఆయనకు సంతృప్తి లభిస్తోంది. ఇందులో వారసత్వం అంటూ ఏమీ లేదు' అని చంద్రబాబు బదులిచ్చారు.

### జనసేన.. మింగలేక కక్కలేక!

సీఎం, డిప్యూటీ సీఎం వ్యవహారంపై చంద్రబాబు తీవ్రంగా స్పందించి టీడీపీ నేతల నోళ్లకు తాళాలు వేయడంతో.. విధిలేక జనసేన నాయకత్వం కూడా ఇవే ఆదేశాలు జారీచేసింది. సీఎం, డిప్యూటీ సీఎం అంశంపై ఎవ్వరూ మాట్లాడవద్దని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టవద్దని, మీడియాతో మాట్లాడవద్దని స్పష్టం చేశారు. పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులకు అంతర్గత సమాచారాన్ని అందించింది. పార్టీ లైన్‌కు విరుద్ధంగా ఎవరూ ఎలాంటి వ్యాఖ్యలూ చేయవద్దని, తమ ఆదేశాలు పాటించాలని సూచించారు. ఇప్పటికే మీడియా ముఖంగా మాట్లాడిన కొంత మంది నాయకులను పార్టీ కార్యాలయం గట్టిగానే మందలించింది. ఈ అంశాన్ని ఇంతటితో వదిలేయాలని సూచించినట్లు తెలుస్తోంది.

## 'అక్కినేని' ఆకలి తీర్చే సినిమా ఇదేనా?

మెగాస్టార్ చిరంజీవి రెండేళ్ల కిందట 'వాల్తేరు వీరయ్య'తో పెద్ద సక్సెస్‌ను ఖాతాలో వేసుకున్నారు. ప్రస్తుతం ఆయన లైనప్ చాలా బాగుంది. ఆయన తనయుడు 'గేమ్ చేంజర్'తో కొంత ఇబ్బంది పడ్డప్పటికీ.. తన కెరీర్‌కు వచ్చిన ఢోకా ఏమీ లేదు. నందమూరి బాలకృష్ణ వరుస బ్లాక్ బస్టర్లతో ఊపుమీదున్నాడు. మరో నందమూరి హీరో ఎన్టీఆర్ 'దేవర'తో మంచి విజయాన్ని ఖాతాలో వేసుకున్నాడు. విక్టరీ వెంకటేష్ ఈ సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు. ఎటొచ్చీ టాలీవుడ్లో పెద్ద కుటుంబాల్లో సరైన విజయాలు లేక బాగా ఇబ్బంది పడుతున్నది అక్కినేని కుటుంబమే. ఇటు అక్కినేని నాగార్జున, అటు నాగచైతన్య-అఖిల్‌లకు బాక్సాఫీస్ దగ్గర కొన్నేళ్ల నుంచి షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. నా సామిరంగ, బంగార్రాజు ఓ మాదిరిగా ఆడినా వైల్డ్ డాగ్, ఘోస్ట్ సినిమాలు నాగ్‌కు తీవ్ర నిరాశనే మిగిల్చాయి. అఖిల్ ఏజెంట్‌తో ఎంత పెద్ద ఎదురు దెబ్బ తిన్నాడో తెలిసిందే. చైతూకేమో థాంక్యూ, కస్టడీ చిత్రాలు షాక్ కొట్టే ఫలితాన్నిచ్చాయి. వేరే హీరోల అభిమానులు సంబరాలు చేసుకుంటుంటే అక్కినేని ఫ్యాన్స్‌కు మాత్రం నిరాశ తప్పట్లేదు.

ఈ పరిస్థితుల్లో వారిలో ఓ సినిమా ఆశలు రేకెత్తిస్తోంది. అదే.. తండేల్. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ నిర్మించిన పెద్ద బడ్జెట్ సినిమా ఇది. ప్రామిసింగ్‌గా కనిపిస్తున్న ఈ చిత్రం.. వచ్చే నెల 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. తండేల్ మూవీ మొదలైనపుడే చైతూకు పెద్ద హిట్ గ్యారెంటీ అనే ఫీలింగ్ కలిగింది అందరికీ. మేకింగ్ దశలోనే ఈ సినిమాకు మంచి బజ్ క్రియేటైంది. రిలీజ్ ముంగిట ఈ హైప్ ఇంకా పెరుగుతోంది. ఈ సినిమాపై నిర్మాతలు బన్నీ వాసు, అల్లు అరవిందల్ ధీమా మామూలుగా లేదు. ఈ సినిమాను వంద కోట్ల క్లబ్బులో నిలబెడతామని ఆ మధ్య బన్నీ వాసు చాలా కాన్ఫిడెంట్‌గా స్టేట్మెంట్ ఇచ్చేశాడు. ఇప్పుడేమో అల్లు అరవింద్ ఈ చిత్రం చైతూ కెరీర్లో హైయెస్ట్ గ్రాసర్ అవుతుందని స్పష్టం చేశారు. అరవింద్ ఆషామాషీగా ఇలాంటి స్టేట్మెంట్ ఇవ్వరు. ప్రమోషన్ కోసం ఊరికే కామెంట్స్ చేసే రకం కాదు ఆయన. పుష్ప-2 చూసి ఆయన ఇచ్చిన స్టేట్మెంట్‌కు తగ్గట్లే సినిమా బ్లాక్ బస్టర్ అయింది. ఇదే కోవలో తండేల్ కూడా భారీ విజయం సాధిస్తుందని అక్కినేని అభిమానులు నమ్ముతున్నారు. చాలా ఏళ్ల నుంచి అక్కినేని హీరోలకు పెద్ద హిట్ లేక ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో తండేల్ కరవు తీర్చే సినిమా అవుతుందని వాళ్లు ఎన్నో ఆశలతో ఉన్నారు. మరి తండేల్ వారి నమ్మకాన్ని నిలబెట్టేలా బ్లాక్ బస్టర్ అవుతుందేమో చూడాలి.



సిలికానాంధ్ర
# మనబడి

ACCREDITED

(అమెరికా మరియు కెనడాలో ACS-WASC గుర్తింపు పొందిన ఏకైక తెలుగు విద్యాలయం)

తెలుగు
చదవడం,
వ్రాయడం,
మాట్లాడడం,
నేర్చుకోండి.

17+ సం॥లు
10+ దేశాలు
30+ రాష్ట్రాలు
95,000+ విద్యార్థులు
250+ ప్రాంతాలు
2000+ భాషా సేవకులు

ఉత్సాహంగా, ఉల్లాసంగా, ఆడుతూ, పాడుతూ తెలుగు నేర్చుకొనడానికి తేలికైన పాఠాలు.. అందమైన పుస్తకాలు, సుశిక్షితులైన గురువులు...

## క్రొత్త విద్యార్థులు

- 4 - 6 సం॥ బాలబడి - 1
- 6 సం॥ బాలబడి - 2 లేదా ప్రవేశం(తల్లిదండ్రుల ఇష్టం)
- 7+ సం॥ ప్రవేశం

## తరగతుల నమోదు ప్రారంభమైనది

| | |
|---|---|
| ప్రవేశం | ప్రమోదం |
| ప్రసూనం | ప్రభాసం |
| ప్రకాశం | ప్రబోధం |
| | బాలబడి* |

* BALABADI -1 admissions are open throughout the year in USA & Canada

సెప్టెంబర్ 7, 2024 నుండి తరగతులు ప్రారంభం

## గుర్తింపు

- పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గుర్తింపు
- అమెరికాలోని వివిధ స్కూల్ డిస్ట్రిక్ట్‌లలో ప్రపంచభాషగా (World Language Credit) గుర్తింపు
- ప్రఖ్యాత WASC సంస్థచే గుర్తింపు

## పరీక్షలు

- ప్రకాశం, ప్రభాసం విద్యార్థులకు తెలుగు విశ్వవిద్యాలయం పరీక్షలు
- సుశిక్షితులైన ఉపాధ్యాయులచే శిక్షణ

## కార్యక్రమాలు

పిల్లల పండుగ, తెలుగు మాట్లాట, బాలానందం, తెలుగుకుపరుగు, పలుకుబడి, పద్యనాటకం, నాటకోత్సవం.

## బాలరంజని

తెలుగు సాధన కోసం - కథలు, పాటలు, ఆటలతో ఉచితంగా ఆప్!

**మనబడిలో చేర్పిద్దాం - తెలుగు భాష నేర్పిద్దాం**

*For more details and to register:*
manabadi.siliconandhra.org
info@manabadi.siliconandhra.org
1-844-626-BADI (2234)

*Follow us on :*




# శంకర్..కథ సమాప్తం?




**శంకర్.. ఈ పేరు చెబితే చాలు ప్రేక్షకులకు ఒక వైబ్రేషన్ వచ్చేది ఒకప్పుడు. పేరుకు తమిళ దర్శకుడే అయినా.. తెలుగు ప్రేక్షకులు కూడా ఆయన సినిమాల కోసం పడి చచ్చేవాళ్లు. ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా ఆయనకు వీరాభిమానులున్నారు. ఒకప్పుడు శంకర్ పేరు చూసి కోట్లమంది కళ్లు మూసుకుని థియేటర్లకు వెళ్లిపోయేవారు. హీరోలు కథ వినకుండానే సినిమా ఒప్పేసుకునేవారు. నిర్మాతలు లెక్కలు వేసుకోకుండా ఎంతైనా ఖర్చు పెట్టేసేవాళ్లు. కానీ గత దశాబ్ద కాలంలో అంతా మారిపోయింది. శంకర్ సినిమాల్లో ఒకప్పటి భారీతనం మాత్రమే మిగిలింది. కంటెంట్ మాత్రం ఎక్కడికో పోయింది. గత ఏడాది 'ఇండియన్-2' దారుణమైన ఫలితాన్ని అందుకున్న శంకర్.. కొత్త ఏడాదిలో 'గేమ్ చేంజర్'తో అయితే పుంజుకుంటారని అనుకుంటే మరోసారి నిరాశ తప్పలేదు. 'ఇండియన్-2' కంటే మెరుగు అనుకోవడం తప్పితే.. 'గేమ్ చేంజర్' శంకర్ స్థాయికి ఏమాత్రం తగని సినిమానే. ఈ సినిమా చూశాక శంకర్ మళ్లీ రైజ్ కావడం కష్టం అన్న అభిప్రాయానికి వచ్చేశారు ప్రేక్షకులు.**

తొలి సినిమా 'జెంటిల్‌మ్యాన్'తోనే శంకర్ రేపిన సంచలనం అంతా ఇంతా కాదు. సామాజిక అంశాలతో కూడిన కథను కమర్షియల్‌గా ఎలా చెప్పాలో.. బాక్సాఫీస్ దగ్గర ఘనవిజయం ఎలా అందుకోవాలో శంకర్ చేసి చూపించాడు. ఆ తర్వాత ప్రేమికుడు, భారతీయుడు, జీన్స్, ఒకే ఒక్కడు, అపరిచితుడు, శివాజీ, రోబో.. ఇలా శంకర్ నుంచి వచ్చిన వెండితెర అద్భుతాలు ఎన్నో. కానీ గత దశాబ్ద కాలంలో మాత్రం శంకర్ స్థాయి పడిపోతూ వచ్చింది. 'ఐ' సినిమాతో ఆయన ప్రేక్షకులకు పెద్ద షాకిచ్చాడు. ఈ సినిమా గురించి ప్రేక్షకులు ఊహించుకున్నది ఒకటి. శంకర్ చూపించింది ఒకటి. శంకర్ చిత్రాల్లో అప్పటిదాకా అంతగా విసిగించిన సినిమా మరొకటి లేదు. దీని తర్వాత వచ్చిన '2.0' సైతం అంచనాలను అందుకోలేకపోయింది. కాకపోతే 'రోబో' సీక్వెల్ కావడం వల్ల కలెక్షన్లు వచ్చాయి. ఇక తన ఆల్ టైం బ్లాక్ బస్టర్ మూవీ 'భారతీయుడు'కు సీక్వెల్ తీస్తున్నాడని అనగానే అభిమానులు ఎన్నో అంచనాలు పెట్టుకున్నారు. కానీ శంకర్ పూర్తిగా టచ్ కోల్పోయాడని ఈ సినిమా రుజువు చేసింది. శంకర్ కెరీర్లో అట్టడుగున నిలిచే చిత్రమిది అనడంలో సందేహం లేదు. దీంతో 'గేమ్ చేంజర్' మీద కూడా అనుమానాలు నెలకొన్నాయి. అసలే ఈ చిత్రం చాలా ఆలస్యం అయింది. పైగా 'ఇండియన్-2' ఎఫెక్ట్ కూడా పడింది. దీంతో సినిమా ఎలా ఉంటుందో ఏమో అన్న భయాలతోనే ప్రేక్షకులు థియేటర్లలో అడుగు పెట్టారు. కానీ 'ఇండియన్-2'లా హింస పెట్టలేదన్నమాటే కానీ.. ఇందులో చెప్పుకోదగ్గ విశేషాలేమీ లేవు. రామ్ చరణ్ కొంతమేర సినిమాను నిలబెట్టడానికి ప్రయత్నించాడు తప్ప..



సినిమాలో గొప్పగా చెప్పుకోవడానికి ఏమీ లేకపోయింది. ఫలితం.. ఓపెనింగ్స్‌తో సరిపెట్టుకున్న ఈ చిత్రం అంతిమంగా బాక్సాఫీస్ ఫెయిల్యూర్‌గా నిలిచింది. శంకర్ సినిమాల్లో ఎప్పుడూ ఉండే 'వావ్' ఫ్యాక్టర్ ఈ సినిమాలో ఎంతమాత్రం కనిపించలేదు. 'గేమ్ చేంజర్' తెరకెక్కించి, రిలీజ్ చేయడానికి దాదాపు నాలుగేళ్ల సమయం తీసుకున్న శంకర్.. తీరా నెగెటివ్ టాక్ వచ్చేసరికి తాను కూడా ఔట్ పుట్ విషయంలో సంతృప్తిగా లేనని, ఎడిటింగ్‌లో కీ సీన్స్ లేచిపోవడం వల్ల సినిమా దెబ్బ తిందని చెప్పుకోవడం ఆయన పట్ల ప్రేక్షకులకు తక్కువ అభిప్రాయం కలిగేలా చేస్తోంది. ఇది ఆయన తిరోగమనానికి సూచికగా కనిపిస్తోంది.

### ఆయన లేని లోటు..

ఎంత గొప్ప దర్శకుడైనా ఏదో ఒక దశలో టచ్ కోల్పోవడం, ఔట్ డేట్ అయిపోవడం మామూలే. అందుకు శంకర్ కూడా మినహాయింపు కాదని ఆయన గత చిత్రాలు రుజువు చేశాయి.


'భారతీయుడు-2' చూశాక ఆయన పూర్తిగా టచ్ కోల్పోయాడని.. ఔట్ డేట్ అయిపోయాడనే కామెంట్లు బలంగా వినిపించాయి. 'గేమ్ చేంజర్' చూశాక ఆ అభిప్రాయం బలపడింది. ఇండియన్-2, గేమ్ చేంజర్ చిత్రాలు చూసిన వాళ్లంతా ఇదేం రైటింగ్, ఇదేం టేకింగ్ అంటూ ఆశ్చర్యపోతున్నారు. ముఖ్యంగా రైటింగ్ దగ్గరే శంకర్ చిత్రాలు తేలిపోతున్నాయన్నది వాస్తవం. శంకర్ కథల్లో.. సన్నివేశాల్లో ఎప్పుడూ ఉండే బిగి ఇప్పుడు ఎంతమాత్రం కనిపించలేదు. అసలు శంకర్ ఇంత వీక్ ఎలా అయిపోయాడనే ప్రశ్నలు రేకెత్తుతున్నాయి. శంకర్‌ను మొదట్నుంచి అనుసరిస్తున్న వారికి ఇక్కడ కనిపిస్తున్న ప్రధాన లోపం.. రైటర్ సుజాత లేకపోవడమే. తమిళ లెజండరీ రైటర్లలో ఒకడైన రంగరాజన్ కలం పేరు సుజాత. నవలా రచయితగానే కాక స్క్రీన్ రైటర్‌గానూ ఆయనకు గొప్ప పేరుంది. 70వ దశకం నుంచే ఆయన సినిమాలకు రాస్తున్నారు కానీ.. స్క్రీన్ రైటర్‌గా ఎక్కువ పేరొచ్చింది మాత్రం శంకర్ సినిమాలతోనే. శంకర్‌తో ఆయన ప్రయాణం మొదలైందే 'ఇండియన్' మూవీతో. ఆ తర్వాత ఒకే ఒక్కడు, బాయ్స్, అపరిచితుడు, శివాజీ, రోబో సినిమాలకు ఆయన శంకర్‌తో పని చేశారు. ఇందులో 'బాయ్స్' మినహా అన్నీ బ్లాక్‌బస్టర్లే. ఐతే రచయితగా మంచి ఫాంలో ఉండగానే 2008లో సుజాత చనిపోయారు. అంతటితో శంకర్ వైభవం కూడా అయిపోయింది. తర్వాత వచ్చిన ఐ, 2.0 సినిమాలు అంచనాలను అందుకోలేకపోయాయి. ఇప్పుడు 'ఇండియన్-2', 'గేమ్ చేంజర్' చిత్రాల సంగతి చెప్పాల్సిన పనే లేదు. సాహితీవేత్తగా, రచయితగా మంచి పేరున్న



జయమోహన్‌తో 2.0, ఇండియన్-2 సినిమాలకు పని చేయించుకున్నాడు కానీ.. ఆయన సుజాతలా మెరుపులు మెరిపించలేకపోయారు. ఎప్పుడూ కలిసి పని చేసే రచయితను కోల్పోతే ఏమవుతుందో తెలుగులో విజయ్ భాస్కర్ ఒక ఉదాహరణగా నిలిస్తే.. ఇప్పుడు శంకర్ సైతం ఆ లోటును భర్తీ చేసుకోలేక దర్శకుడిగా తడబడుతున్నాడు.

### ధైర్యం చేయగలరా?

ఒకప్పుడు శంకర్ ఎంత ఖర్చు పెట్టినా అది వర్త్ అనిపించేది. ఖర్చుకు తగ్గ అనుభూతి తెరపై కనిపించేది. కానీ ఇప్పుడు అంతా వృథా అనిపిస్తోంది. గేమ్ చేంజర్ సినిమాలో కేవలం పాటల కోసం 75 కోట్లు ఖర్చు పెట్టినట్లు ఘనంగా చెప్పుకుంది చిత్ర బృందం. తీరా సినిమా చూస్తే ఆ ఖర్చంతా వేస్ట్ అనిపించింది. పాటల కోసం పెట్టిన డబ్బుతో ఒక మంచి సినిమా తీసి ఉండొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. గేమ్ చేంజర్ అనే కాదు.. ఇండియన్-2, ఐ లాంటి సినిమాల్లో భారీతనం పేరుతో అనవసర హడావుడి తప్ప సరైన కంటెంట్ కనిపించలేదు. ఐతే ఒకప్పటి విజయాల వల్ల, శంకర్‌కు ఉన్న స్టేచర్ వల్ల నిర్మాతలు ఆయన చెప్పిందల్లా చేస్తూ వచ్చారు. కానీ ఇకపై ఆ పరిస్థితి ఉండకపోవచ్చు. లైకా ప్రొడక్షన్స్ అధినేతలతో పాటు అన్నీ ఒక లెక్క ప్రకారం చేసే దిల్ రాజు సైతం అయిన కాడికి బడ్జెట్లు పెట్టి గట్టి ఎదురు దెబ్బలు తిన్నారు. ఇకపై శంకర్‌ను నమ్మి ఇలా మితిమీరిన బడ్జెట్లు పెట్టే ధైర్యం నిర్మాతలు చేయలేరు. ఇండియన్-2, గేమ్ చేంజర్ సినిమాలు శంకర్ పేరును బాగా దెబ్బ తీశాయి. ఇక ఆయన బడ్జెట్ల మీద మోజును తగ్గించి కంటెంట్ మీద దృష్టిపెట్టాల్సిన సమయం వచ్చింది. ఒకవేళ పెద్ద బడ్జెట్లో సినిమా తీసినా.. అందులో ఖర్చు పెట్టించే ప్రతి రూపాయికీ తగ్గ ఔట్ పుట్ చూపించాల్సిన స్థితిలో ఉన్నాడు. ఈసారి ఒక నవల ఆధారంగా తన డ్రీమ్ ప్రాజెక్ట్ తీయబోతున్నట్లు 'గేమ్ చేంజర్' రిలీజ్ టైంలో చెప్పాడు శంకర్. కానీ ఈ దశలో ఆయన్ని నమ్మి పెద్ద బడ్జెట్ పెట్టి సినిమా తీసే నిర్మాత ఎవరో చూడాలి.



# ఫ్యామిలీ సినిమా పవరిది

**కలెక్షన్ల మోత మోగాలన్నా.. రికార్డులు కొట్టాలంటే అందులో పెద్ద స్టార్ ఉండాలి.. కాస్టింగ్ కూడా అందుకు తగ్గట్లే కుదరాలి.. అది మాస్ సినిమా అయ్యుండాలి.. భారీ బడ్జెట్ పెట్టాలి.. విజువల్స్ అదిరిపోవాలి.. ఇలా చాలా లెక్కలు ఉంటాయి ఫిలిం ఇండస్ట్రీలో. కానీ ఇప్పుడు ఓ ఫ్యామిలీ మూవీ ఈ లెక్కలన్నింటినీ తోసిరాజని బాక్సాఫీస్ దగ్గర అద్భుతాలు చేస్తోంది. అంతగా ఫామ్‌లో లేని సీనియర్ హీరోను పెట్టి.. మీడియం బడ్జెట్లో తీసిన ఈ చిత్రం రికార్డుల మోత మోగిస్తూ ట్రేడ్ పండిట్లను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. సంక్రాంతికి రిలీజైన సంచలనం రేపుతున్న ఆ చిత్రమే.. సంక్రాంతికి వస్తున్నాం.**




తొలి రోజు 45 కోట్లు.. మూడో రోజుకే వంద కోట్లు.. వారం తిరిగేసరికి 200 కోట్లు.. ఇదీ సంక్రాంతికి వస్తున్నాం వసూళ్ల ప్రభంజనం. ఈ పండక్కి బడ్జెట్, స్టార్ కాస్ట్, బిజినెస్ పరంగా గేమ్ చేంజర్, డాకు మహారాజ్ చిత్రాలే పెద్దవి. 'సంక్రాంతికి వస్తున్నాం' స్థానం మూడు. వెంకటేష్ నుంచి చివరగా వచ్చిన 'సైంధవ్' మూవీ పెద్ద డిజాస్టర్ అయింది. గత దశాబ్ద కాలంలో వెంకీ ఊపు చాలా తగ్గింది. ఎఫ్-2 లాంటి పెద్ద సక్సెస్ ఉన్నా.. రికార్డుల ప్రస్తావన వస్తే వెంకీ గురించి మాట్లాడుకునే పరిస్థఇతి లేదు. ఇక అనిల్ రావిపూడి మోస్ట్ సక్సెస్ ఫుల్ డైరెక్టరే కానీ.. రాజమౌళి, సుకుమార్, త్రివిక్రమ్ లాంటి దర్శకులతో పోటీ పడే స్థాయి కాదు. 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం మీద పెట్టిన బడ్జెట్ రూ.55 కోట్లే. ఈ చిత్రానికి రిలీజ్ ముంగిట మంచి బజ్‌యే ఉన్నప్పటికీ.. పోటీలో ఉన్న చిత్రాలను వెనక్కి నెట్టి మరీ రికార్డ్ బ్రేకింగ్ హిట్ అవుతుందని ఎవ్వరూ అనుకోలేదు. కానీ రిలీజ్ తర్వాత అంతా మారిపోయింది. మిగతా రెండు చిత్రాలను వెనక్కి నెట్టి 'సంక్రాంతికి వస్తున్నాం' నంబర్ వన్ ప్లేస్‌లోకి వచ్చేసింది. పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కాని, రీజనల్ సినిమాల్లో ఇప్పటిదాకా 'అల వైకుంఠపురములో'దే కలెక్షన్ల పరంగా రికార్డు. ఆ చిత్రం రూ.250 కోట్ల గ్రాస్, రూ.152 కోట్ల షేర్ కలెక్షన్లతో 2020లో నాన్ బాహుబలి రికార్డును నెలకొల్పింది. ఐతే దాని స్టార్ కాస్ట్, బడ్జెట్, దానికున్న హైప్.. అన్నీ వేరు. ఐతే ఇప్పుడు మిడ్ రేంజ్ సినిమా అనుకున్న 'సంక్రాంతికి వస్తున్నాం' ఆ రికార్డులను బద్దలు కొట్టే దిశగా దూసుకెళ్తోంది. అనకాపల్లి నుంచి అమెరికా దాకా ఈ ఫ్యామిలీ మూవీ ఫ్యాక్డ్ హౌస్‌లతో రన్ అవుతూ సంచలన వసూళ్ళు సాధిస్తూ దూసుకెళ్తోంది. ఒక ఫ్యామిలీ మూవీకి ఇంత పవర్ ఉంటుందని ఎవ్వరూ ఊహించి ఉండరు. నిజానికి ఈ సినిమాకు మరీ గొప్ప టాకేమీ రాలేదు. వాచబుల్ మూవీ అనే అన్నారు అందరూ. లాజిక్కులు లేవని.. కథ వీక్ అని.. జస్ట్ ఓకే సినిమా అని.. కామెంట్లు చూశారు. ఐతే పండక్కి కుటుంబం అంతా కలిసి చూడడానికి మంచి ఛాయిస్ ఇదే కావడంతో ఫ్యామిలీ ఆడియన్స్ పోటెత్తారు. వెంకీకి ఉన్న ఇమేజ్ దీనికి బాగా ప్లస్ అయింది. దీంతో సినిమా అసాధారణ విజయం సాధించింది. ఒకప్పుడు ఇండస్ట్రీ హిట్లు ఇచ్చిన వెంకీని ఇప్పుడు తక్కువ అంచనా వేసిన వాళ్లందరూ 'సంక్రాంతికి వస్తున్నాం' వసూళ్లు చూసి లెంపలు వేసుకుంటున్నారు. వెంకీ సినిమాకు పోటీగా రిలీజ్ చేయాలంటే ఇకపై వేరే చిత్రాల మేకర్స్ ఆలోచించాల్సిందే. ముఖ్యంగా సంక్రాంతికి వెంకీ ఫ్యామిలీ మూవీతో వచ్చాడంటే మిగతా వాళ్లకు కష్టమే.



### దిల్ రాజు బతికిపోయాడు


'సంక్రాంతికి వస్తున్నాం' సినిమానే లేకపోతే నిర్మాత దిల్ రాజు పరిస్థితి ఎంత ఘోరంగా ఉండేదో ఊహించడం కూడా కష్టం. ఎందుకంటే ఏకంగా రూ.500 కోట్ల బడ్జెట్ పెట్టి ఆయన నిర్మించిన 'గేమ్ చేంజర్' డివైడ్ టాక్ తెచ్చుకుంది. ఓపెనింగ్స్ వరకు పర్వాలేదనిపించిన ఈ చిత్రం.. ఆ తర్వాత వెనుకబడిపోయింది. నిర్మాతగా రాజుతో పాటు ఆయన డిస్ట్రిబ్యూటర్లు కూడా మునిగిపోయే పరిస్థితి వచ్చింది. అలాంటి సమయంలోనే 'సంక్రాంతికి వస్తున్నాం' రాజును, ఆయన రెగ్యులర్ బయ్యర్లను ఆదుకుంది. 'గేమ్ చేంజర్' నష్టాలన్నింటినీ భర్తీ చేసే స్థాయిలో ఈ సినిమా వసూళ్లు సాధిస్తోంది. స్వయంగా సక్సెస్ మీట్లో రాజు సోదరుడైన నిర్మాత శిరీషే.. తాము బావిలో పడబోతుంటే ఈ సినిమా తమను నిలబెట్టిందని వ్యాఖ్యానించాడంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అసలే వరుస పరాజయాల్లో ఉన్న రాజును.. 'గేమ్ చేంజర్' మరింత కిందికి లాగేసేలా కనిపించింది. అలాంటి టైంలో 'సంక్రాంతికి వస్తున్నాం' ఆయనకు గొప్ప ఊరటనిచ్చింది.

### నిర్మాతలు గమనిస్తున్నారా?

కరోనా తర్వాత థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య తగ్గిన మాట వాస్తవం. కొవిడ్ టైంలో ఓటీటీలకు బాగా అలవాటు పడ్డాక.. థియేటర్లకు వెళ్లి అంతంత ఖర్చు పెట్టడం ఎందుకు, కొన్ని రోజులు ఆగి అయినా ఇంట్లో ప్రశాంతంగా సినిమా చూసుకుందాంలే అనుకునే వారు ఎక్కువయ్యారు. ఇలాంటి టైంలో ఫ్యామిలీస్‌ను థియేటర్లకు రప్పించడం సవాలుగా మారింది. వారికి నచ్చే సినిమా అందించడం ఒకెత్తయితే.. థియేటర్లకు రావడానికి అనువైన వాతావరణం కల్పించడం మరో ఎత్తు. 'సంక్రాంతికి వస్తున్నాం' ఈ రెండు విషయాల్లోనూ విజయవంతం అయింది. ప్రేక్షకులను రెండున్నర గంటల సేపు నవ్వించడమే ధ్యేయంగా ఈ సినిమా సాగింది. సింపుల్ కథతోనే ఎంటర్టైన్ చేస్తూ సాగిన ఈ సినిమాతో ప్రేక్షకులు సంతృప్తి చెందుతున్నారు. ప్రస్తుత చిత్రాల్లో తగ్గిపోతున్న వినోదాన్ని ఈ సినిమా అందించింది. ఈ సినిమాను కుటుంబ ప్రేక్షకులు విరగబడి చూడడానికి టికెట్ల ధరలు అందుబాటులో ఉండడం కూడా ఓ ముఖ్య కారణం. కరోనా తర్వాత ఓటీటీల ప్రభావంతో అసలే థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య తగ్గిపోతుంటే.. ప్రభుత్వాలు అనుమతులు ఇస్తున్నాయి కదా అని తొలి వారం, పది రోజుల్లో అయిన కాడికి టికెట్ల ధరలు పెంచేసి ఆడియన్స్‌ను మరింతగా థియేటర్లకు దూరం చేసే పరిస్థితులు నెలకొన్నాయి. 'పుష్ప-2' సినిమాకు తెలుగు రాష్ట్రాల్లో ఆక్యుపెన్సీలు ఆశించిన స్థాయిలో లేకపోవడానికి కచ్చితంగా అధిక టికెట్ల ధరలు ఒక కారణం అనడంలో సందేహం లేదు. అయితే 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాన్ని మాత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ నార్మల్ రేట్లతోనే రిలీజ్ చేశారు. అసలే ఫ్యామిలీ మూవీ, పైగా అధిక ధరలు లేవు. దీంతో ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు పోటెత్తుతున్నారు. టికెట్ల ధరలు అందుబాటులో ఉండి, వాళ్లు కోరుకునే సినిమా వస్తే బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి అద్భుతాలు జరుగుతాయో చెప్పడానికి ఇంతకంటే ఉదాహరణ అక్కర్లేదు. గత నెల పుష్ప-2 చూడాలని ఉన్నా, అధిక రేట్లకు భయపడి థియేటర్లకు వెళ్లడం మానేసిన ఫ్యామిలీ ఆడియన్స్ సంఖ్య పెద్దదే. యూత్ ఆడియన్స్‌కు సైతం ఈ సినిమా రేట్లు షాక్ కొట్టేలా చేశాయి. నార్మల్ రేట్లు ఉంటే థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య పెరిగి ఓవరాల్ ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందన్న బేసిక్ సూత్రాన్ని 'సంక్రాంతికి వస్తున్నాం' గుర్తు చేసింది. కాబట్టి ప్రభుత్వాలు అనుమతులు ఇస్తున్నాయని అత్యాశతో అయిన కాడికి రేట్లు పెంచడం ద్వారా ప్రేక్షకులను థియేటర్లకు దూరం చేస్తున్నారనే వాస్తవాన్ని నిర్మాతలు కూడా గుర్తిస్తే మంచిది.

# రికార్డు కొట్టినా.. సంబరం లేదే..

'పుష్ప: ది రూల్' కోసం హీరో అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ సహా టీం అంతా మూడేళ్ల పాటు కష్టపడింది. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఈ సినిమాను పూర్తి చేశారు. ఈ చిత్రం కోసం ప్రేక్షకులు కూడా ఎంతగా ఎదురు చూశారో తెలిసిందే. వాళ్ల కష్టానికి బాక్సాఫీస్ దగ్గర మంచి ఫలితమే వచ్చింది. ప్రేక్షకులు ఈ సినిమాను మెచ్చారు. ఇండియన్ ఫిలిం హిస్టరీలోనే అతి పెద్ద హిట్లలో ఒకటిగా నిలిచింది 'పుష్ప-2'. మేకర్స్ అయితే ఏకంగా బాహుబలి-2 రికార్డునే బద్దలు కొట్టినట్లు ప్రకటించుకున్నారు. అయినా ఆ చిత్ర బృందం సంబరాలు చేసుకునే పరిస్థితి లేకపోయింది. అదే సమయంలో టాలీవుడ్ కూడా ఈ సినిమా సాధించిన విజయం గురించి గర్వంగా చెప్పుకోకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయం.




పదేళ్ల ముందు బాహుబలి ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ రికార్డులన్నింటినీ బద్దలు కొట్టేసినపుడు తెలుగు సినీ ప్రియులు ఎంతగా సంబరాలు చేసుకున్నారు. తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఆ సక్సెస్‌ను ఎంతగా ఓన్ చేసుకుంది. అందరు హీరోల అభిమానులు కూడా ఏ భేదాలు లేకుండా ఆ సినిమా విజయాన్ని ఆస్వాదించారు. బాహుబలిని ప్రైడ్ ఆఫ్ తెలుగు సినిమాగా ఫీలయ్యారు. బాహుబలి-2 దీన్ని మించి సక్సెస్ అయినపుడు కూడా అందరిదీ అదే ఫీలింగ్. ఇది తెలుగు సినిమా అని గర్వంగా చెప్పుకున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమా అంతర్జాతీయ స్థాయిలో సంచలనం రేపి, లెటజెండరీ హాలీవుడ్ ఫిలిం మేకర్ల ప్రశంసలు అందుకున్నపుడు.. రెండు ఆస్కార్ అవార్డులు గెలిచినపుడు కూడా ఆ ఘనతల గురించి మెజారిటీ తెలుగు వాళ్లు గర్వంగా చెప్పుకున్న వాళ్లే. కానీ ఇప్పుడు 'పుష్ప-2' సక్సెస్ విషయంలో మాత్రం ఈ పరిస్థితి లేకపోవడం ఒకింత ఆశ్చర్యం కలిగించే విషయం. పుష్ప-2 తాజాగా 'బాహుబలి-2' వసూళ్లను దాటి ఆల్ టైం ఇండియన్ ఇండస్ట్రీ హిట్‌గా నిలిచినట్లు నిర్మాతలు ప్రకటించారు. కానీ ఇంత పెద్ద విజయాన్ని ఇటు ఇండస్ట్రీ కానీ.. అటు అభిమానులు కానీ సెలబ్రేట్ చేసే పరిస్థితి లేదు. పుష్ప-2 టీం అసలు సక్సెస్ సెలబ్రేషన్స్ చేయకపోవడానికి ముఖ్య కారణం.. సంధ్య థియేటర్ ఘటన. విడుదలకు ముందు రోజు ఆ థియేటర్లో ప్రిమియర్ షో చూసేందుకు అల్లు అర్జున్ వెళ్లడం.. ఆ సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకుని ఓ మహిళ మృతి చెందడం, ఆమె తనయుడు ప్రాణాపాయ స్థితికి చేరడం ఎంత చర్చనీయాంశం అయిందో తెలిసిందే. ఆ ఘటన తదనంతర పరిణామాల్లో అల్లు అర్జున్ పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయాడు. ఆ వ్యవహారం పెద్ద వివాదంగా మారి పుష్ప-2 ఒక్కసారిగా మౌనం వహించాల్సిన పరిస్థితి తలెత్తింది. దీంతో 'పుష్ప-2' టీం తమ సినిమా సాధిస్తున్న ఏ ఘనతనూ సెలబ్రేట్ చేసే పరిస్థితి లేకపోయింది. మరోవైపు అల్లు అర్జున్ అరెస్టు తదనంతర పరిణామాలతో ఇండస్ట్రీ కూడా ఈ సినిమా విషయంలో వ్యూహాత్మక మౌనం పాటిస్తోంది. సెలబ్రేషన్స్ లేకపోయినా.. పుష్ప-2 సాధించిన ఘనత గురించి ఎవరూ మాట్లాడట్లేదు.

### ఇటు నెగెటివిటీ.. అటు సందేహాలు


'పుష్ప' సినిమా కారణంగా అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో పెద్ద స్టార్ అయిపోయిన మాట వాస్తవం. కానీ మార్కెట్ అయితే పెంచుకోగలిగాడు కానీ.. తెలుగు ప్రేక్షకుల్లోనే చాలామంది అతడి పట్ల వ్యతిరేకత పెంచుకున్నారు. వేరే హీరోల అభిమానుల్లో అతడి పట్ల బాగా నెగెటివిటీ పెరిగిపోయింది. ముఖ్యంగా ఒకప్పుడు బన్నీని తమ భుజాల మీద మోసిన మెగా ఫ్యాన్సే అతడి మీద మండి పడే పరిస్థితి వచ్చింది. ఒకప్పుడు హీరోగా ఎదగడం కోసం చిరంజీవి, పవన్ కళ్యాణ్ జపం చేసిన బన్నీ.. పెద్ద స్టార్ అయ్యాక వాళ్ల పేర్లు ప్రస్తావించడం కూడా తగ్గిపోయిందని.. మెగా ఫ్యాన్స్ అనే పదమే వాడకుంటే తన అభిమానులను ఆర్మీ అని సంబోధిస్తున్నాడని తన మీద మెగా అభిమానుల్లు వ్యతిరేకత పెంచుకున్నారు. గత ఏపీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వైసీపీ అభ్యర్థి శిల్పా రవికి మద్దతుగా ప్రచారం చేయడం కూడా వారిలో బన్నీ పట్ల నెగెటివిటీని ఇంకా పెంచేసింది. మరోవైపు బన్నీ ప్రవర్తన వేరే హీరోల అభిమానులకు కూడా అంతగా నచ్చట్లేదు. సోషల్ మీడియాలో బన్నీ ఫ్యాన్స్ చేసే అతి కూడా తన మీద వ్యతిరేకతను పెంచింది. ఈ నేపథ్యంలోనే 'పుష్ప-2' సాధించిన విజయం చాలామందికి రుచించడం లేదు. ఆ సినిమాను, దాని విజయాన్ని బన్నీ ఫ్యాన్స్ తప్ప మిగతా వాళ్లు ఓన్ చేసుకోవట్లేదు. మరోవైపు పుష్ప-2 వసూళ్లు ఎంత వరకు నిజం అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. మేకర్స్ రిలీజ్ చేసిన కలెక్షన్ల పోస్టర్లు ఫేక్ అనే చర్చ కూడా పెద్ద ఎత్తున నడుస్తోంది. పుష్ప-2 ఉత్తరాదిన మాత్రం ఇరగాడేసి, తెలుగు రాష్ట్రాల్లో అండర్ పెర్ఫామ్ చేయడం వల్ల కూడా పుష్ప-2 ఘనత గురించి ఎవరూ గొప్పగా మాట్లాడకపోవడానికి కారణంగా చెప్పొచ్చు. ఏదైతేనేం.. 'పుష్ప-2' కోసం ఎంతో కష్టపడి పని చేసి, దాని విజయం కోసం ఎదురు చూసిన బన్నీ.. చివరికి అది మంచి ఫలితాన్నందుకున్నా సరే.. ఈ సక్సెస్‌ను ఎంజాయ్ చేయలేని, దాన్ని సెలబ్రేట్ చేసుకోలేని పరిస్థితి రావడం మాత్రం అతడికి ఇబ్బందికరమే.

### పుష్ప-3 ఉందా లేదా?


పుష్ప మేకింగ్ దశలో ఉండగా.. కథను రెండు భాగాలు చేశారు. తొలి భాగం రిలీజైన మూడేళ్లకు సెకండ్ పార్ట్ వచ్చింది. ఇక్కడితో ఏమీ కథ ముగిసినట్లు చూపించలేదు. సినిమా చివర్లో పార్ట్-3కి లీడ్ ఇచ్చారు. 'పుష్ప: ది రాంపేజ్' అంటూ టైటిల్ కూడా పెట్టేశారు. పార్ట్-2 సక్సెస్ కూడా అయింది కాబట్టి పార్ట్-3 విషయంలో అభిమానుల్లో ఎగ్జైట్మెంట్ ఉంటుంది. కానీ నిజంగా పుష్ప-3 ఉంటుందా అంటే మాత్రం ఔనని చెప్పలేని పరిస్థితి. పుష్ప-2 పూర్తి చేసి రిలీజ్ చేసేసరికే ఇటు సుకుమార్, అటు బన్నీ బాగా డ్రైన్ అయిపోయారు. ఇద్దరూ ఇప్పుడు రిలాక్స్ మోడ్‌లో ఉన్నారు. ఐదేళ్ల పాటు 'పుష్ప'కే అంకితమైపోయిన ఈ జోడీ.. ఇప్పుడు వేరే కమిట్మెంట్ల మీద దృష్టిపెట్టాల్సిన స్థితిలో ఉంది. వచ్చే రెండు మూడేళ్ల వరకు అయితే పుష్ప-3 గురించి ఆలోచించే పరిస్థితి లేదు. విశ్వసనీయ సమాచారం ఏంటంటే.. పుష్ప-3కి లీడ్ అయితే ఇచ్చారు కానీ.. దానికి కథంటూ ఏమీ సిద్ధంగా లేదు. మళ్లీ సినిమా ఒకే అనుకుంటే స్క్రిప్టు మీద కూర్చుంటారు. అందుకోసం బన్నీ, సుక్కు మళ్లీ వీలు చేసుకోవాలి. ప్రాజెక్టు ఓకే కావాలి. అది ఎప్పటికి జరుగుతుంది అనే విషయంలో ఎవరికీ క్లారిటీ లేదు. మూణ్నాలుగేళ్ల తర్వాత పరిస్థితులను బట్టే పార్ట్-3 విషయంలో మేకర్స్ నిర్ణయం తీసుకునే అవకాశముంది.







లోకేష్ నేతృత్వంలో టీడీపీ వ్యవస్థాపకుడు
ఎన్టీఆర్ గారికి కోటి సభ్యత్వాలతో ఘననివాళి
సభ్యత్వ నమోదులో టీడీపీ సాధించిన రికార్డులు
మొత్తం సభ్యత్వాలు
1,00,00,000+
(10.05 మిలియన్లు)
11 నియోజకవర్గాల్లో
లక్ష మార్క్ ను దాటి
సభ్యత్వాలు నమోదయ్యాయి
105 నియోజకవర్గాల్లో
50 వేల మార్క్ నుదాటి
సభ్యత్వాలు నమోదయ్యాయి
కార్యకర్తల ప్రమాద బీమాను రూ.2 లక్షల
నుంచి 5 లక్షలకు పెంచిన నారా లోకేష్
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు... సినీ, రాజకీయ రంగాలలో అద్వితీయ చరిత్రను సొంతం చేసుకున్న చరితార్థుడు, సంక్షేమ యుగానికి ఆద్యుడు...
తెలుగుజాతికి ఆరాధ్యుడు కీ.శే. నందమూరి తారక రామారావు గారి వర్ధంతి సందర్భంగా... ఆ మహనీయుని స్మృతికి నివాళులు.


NTR TRUST
NTR FOUNDATION
EUPHORIA MUSICAL Night
15TH FEB 2025
VIJAYAWADA
EXCLUSIVE GIFT
FOR YOUR BELOVED
PARENTS AND FRIENDS
Each pass (Gold) is priced at $12
To Support
'Thalassemia'
Disorder
Patients
NTR Foundation USA
SG
PayPal
Scan & Pay
Sridhar Gottipati
Chairman, NTR Foundation, USA
Tickets can be collected
at the NRI Desk at the Venue




Printed & Published By **Sagar Doddapaneni**, For Advt send an email to: **ads@namasteandhra.com**, **# 510-409-1309**, Read e-paper @ **www.namasteandhra.com** Comments and Suggestions send an email to: **editor@namasteandhra.com**